
సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 356

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

ఇసుర్రాయిలో తెలంగాణ నలిగిపోయింది..

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజల స్వప్నాలను ఛిద్రం చేశాయి

నాగర్‌కర్నూల్ బీజేపీ సభలో ప్రధాని మోదీ ఫైర్



- ప్రజల పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్నట్టు తయారైంది
- వచ్చే ఐదేళ్లు కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం నాశనం కాకుండా ఉండాలంటే 17 సీట్లలో బీజేపీని గెలిపించండి
- కాంగ్రెస్ అవినీతి, దుష్ట పాలనను అడ్డుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం
- గత ఎన్నికల్లో బీజేపీ ఓటింగ్ శాతాన్ని డబుల్ చేశారు
- ఈసారి రెండంకెల సీట్లలో గెలిపించి ఆశీర్వదించండి
- అవినీతికి పాల్పడిన ఎవరినీ శిక్షించకుండా వదిలిపెట్టబోమని వ్యాఖ్య
- ఏఐ టెక్నాలజీతో 'ఎక్స్'లో తన ప్రసంగాలను తెలుగులో వినాలని ప్రధానమంత్రి మోదీ విజ్ఞప్తి

2లో

శనివారం నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సభలో ప్రసంగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



'నల్సా' పథకాలు ప్రజల్లోకి..

టీఎస్ఎల్ఎస్ఏ రూపొందించిన లఘు చిత్రాలతో న్యాయ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని హైకోర్టు సీజే జస్టిస్ అరాధే అన్నారు.

- వివరాలు 13లో



నామినేటెడ్ పదవుల పందేరం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులకు నామినేటెడ్ పదవుల పందేరం ఓ కొలిక్కి వచ్చింది.

- వివరాలు 3లో

సార్వత్రిక సమరం


2024 ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 దాకా ఏడు విడతల్లో పోలింగ్

జూన్ 4న కౌంటింగ్, ఫలితాల ప్రకటన

- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు, కంటోన్మెంట్ ఉపఎన్నిక మే 13న
- ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు కూడా అదే రోజున..
- ఓటు వేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు..
- అందులో కొత్త ఓటర్ల సంఖ్య 1.89 కోట్లు
- యూపీ, బిహార్, బెంగాల్ రాష్ట్రాల్లో 7 విడతల్లో పోలింగ్
- విలేకరుల సమావేశంలో సీఈసీ రాజీవ్‌కుమార్ వెల్లడి

6లో



ప్రజాస్వామ్యంలో అతిపెద్ద పండుగ వచ్చింది. ఈసీ ఎన్నికల తేదీలు ప్రకటించింది. ఈ ఎన్నికలకు మేం (బీజేపీ-ఎన్డీఏ) పూర్తి సిద్ధంగా ఉన్నాం. - 'ఎక్స్'లో ప్రధాని మోదీ

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నియంతృత్వం బారి నుంచి కాపాడేందుకు ఈ ఎన్నికలు బహుశా చివరి అవకాశం - 'ఎక్స్'లో ఖర్గే

తెలంగాణ లోక్‌సభ, ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్

ఎన్నికల నోటిఫికేషన్	నామినేషన్లకు చివరి తేదీ	నామినేషన్ల పరిశీలన
ఏప్రిల్ 18	ఏప్రిల్ 25	ఏప్రిల్ 26
నామినేషన్ల ఉపసంహరణ	**పోలింగ్**	**కౌంటింగ్**
ఏప్రిల్ 29	మే 13	జూన్ 4

(లోక్‌సభ ఎన్నికల దశలు-2024)

దశ	సీట్లు	రాష్ట్రాలు	పోలింగ్
తొలి దశ	102	21	19-04-2024
2వ దశ	89	13	26-04-2024
3వ దశ	94	12	07-05-2024
4వ దశ	96	10	13-05-2024
5వ దశ	49	08	20-05-2024
6వ దశ	57	07	25-05-2024
7వ దశ	57	08	01-06-2024

కవిత అరెస్టు ఎన్నికల స్టంట్

- కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయడానికి బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామా: సీఎం రేవంత్
- కవిత అరెస్టుపై ఆమె తండ్రి, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మౌనం ఎందుకు?
- ప్రధాని కూడా దీనిపై మాట్లాడరేంటి?
- అరెస్టు సానుభూతితో బీఆర్ఎస్.. అవినీతిని సహించబోమంటూ బీజేపీ ఓట్లు దండుకునే యత్నం
- తెలంగాణ సమాజం దీన్ని గమనించాలి..
- ప్రధానిగా మోదీ చౌకబారు విమర్శలు చేయడం మంచిది కాదు
- మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే.. తెల్లారేసరికి వారి పక్కన ఎవరూ ఉండరు

2లో



టార్గెట్.. బీఆర్ఎస్ ఖతం!

- 38 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో మూడో వంతు మందిని దారిలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళిక
- అండగా ఉంటామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే భరోసా ఇస్తున్నారన్న సీఎం రేవంత్

3లో

ఈడీ కస్టడీకి కవిత



- వారంపాటు కస్టడీకి అప్పగించిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- 23న హాజరు పర్చాలని ఆదేశం
- అంతకుముందు సుదీర్ఘంగా ఇరుపక్షాల వాదనలు
- సుప్రీంలో కేసు ఉండగా అరెస్టు చట్టవిరుద్ధం: కవిత లాయర్లు
- నిబంధనల మేరకే అదుపులోకి తీసుకున్నామన్న ఈడీ
- కుంభకోణంలో ఆమె పాత్రపై ఆధారాలు ఉన్నాయని వివరణ
- కవిత భర్త, ముగ్గురు వ్యక్తిగత సిబ్బందికి ఈడీ నోటీసులు!

- వివరాలు 10లో

సునీత ఔట్.. రంజిత్ ఇన్!

- బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్ గూటికి రంజిత్‌రెడ్డి!
- చేవెళ్ల లోక్‌సభకు పరిశీలనలో ఆయన పేరు..
- మల్కాజ్‌గిరి రేసులో సునీతా మహేందర్‌రెడ్డి -7లో

సగర్వంగా ఎగిరిన సామాజిక జెండా..

ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సరిగ్గా సగం సీట్లు..

- ఒకేసారి 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన వైఎస్సార్‌సీపీ
- దేశ చరిత్రలోనే సీఎం వైఎస్ జగన్ సరికొత్త రికార్డు
- అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అభ్యర్థుల ఎంపిక
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ చేస్తూ చట్టం
- ఇప్పుడు అదే రీతిలో శాసనసభ, లోక్‌సభ స్థానాల్లో మొత్తంగా సగం స్థానాలు ఆ వర్గాలకే
- గత ఎన్నికల్లో 89 స్థానాలు.. ఇప్పుడు 100 స్థానాలు కేటాయింపు
- ఈ స్థాయిలో సామాజిక న్యాయం చేసిన దాఖలాలు లేవంటోన్న రాజకీయ పరిశీలకులు

3లో



బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుకు బ్రేక్..

- ఒంటరి పోరుకు బీఎస్పీ నిర్ణయం.. పార్టీకి ఆర్ఎస్ ప్రవీణ్ రాజీనామా.. పొత్తుపై బీజేపీ కుట్ర చేస్తోందని ధ్వజం
- కేసీఆర్‌తో సుదీర్ఘ భేటీ.. ఒకట్రెండు రోజుల్లో పార్టీలో చేరిక..
- నాగర్‌కర్నూల్ నుంచి కారు గుర్తుపై పోటీకి నిర్ణయం - 10లో

క్లుప్తంగా...

19న కాంగ్రెస్ రెండో జాబితా!

18న సీఈసీ భేటీలో అభ్యర్థుల ఎంపికపై చర్చ

సాక్షి, హైదరాబాద్: ఈనెల 19వ తేదీన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల రెండో జాబితా వెలువడే అవకాశముందని తెలుస్తోంది. రాష్ట్రం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకోసం పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) ఈ నెల 18న ఢిల్లీలో భేటీ కానుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి పీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ భేటీలో తీసుకునే నిర్ణయాల ఆధారంగా కాంగ్రెస్ ఈ నెల 19న పార్టీ రెండో జాబితా ప్రకటించనుంది. అయితే, ఇప్పటికే ప్రకటించిన నాలుగు స్థానాలు పోను మిగిలిన 13 స్థానాలకు రెండో జాబితాలోనే అభ్యర్థులను ప్రకటిస్తారా లేదా.. అన్నది చర్చనీయాంశంగా మారింది. గాంధీభవన్ వర్గాల్లో జరుగుతున్న చర్చ ప్రకారం రెండో జాబితాలో మరో ఐదారుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారని, మిగిలిన సీట్లకు మరో మారు సీఈసీ భేటీ అనంతరం అభ్యర్థులను ఖరారు చేస్తారని తెలుస్తోంది. కాగా, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ యాత్రలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ముంబై వెళ్తారని, అక్కడి నుంచే సీఈసీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వెళ్తారని సమాచారం.

లోక్‌సభ బరిలో ఉంటాం..: కూనంనేని



ఖమ్మంమయూరి సెంటర్: పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి తమ పార్టీ పోటీలో ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రంలో ఐదు ఎంపీ స్థానాలను కాంగ్రెస్ ముందు ఉంచి, వాటిలో ఏదైనా ఒక సీటును తమకు కేటాయించాల్సిందిగా కోరామని చెప్పారు. ఖమ్మంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుని బీజేపీని ఓడించాల్సిన ప్రధాన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. పెద్దపల్లి, వరంగల్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం స్థానాలను ప్రతిపాదించగా.. ఈనెల 21, 22 తేదీలలో జరిగే పార్టీ రాష్ట్ర సమావేశాల్లో లోక్‌సభ ఎన్నికల్లో పోటీపై తుది నిర్ణయం తీసుకుంటామ న్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును తాము ఖండించబోమని.. కానీ ఆమెను అరెస్ట్ చేసిన పద్ధతిని ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనపై కూనంనేని మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారన్నారు.

ప్రజాభవన్‌లో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సంబురాలు

పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు నాటి సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి కావడంతో శనివారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ''పాదయాత్ర యాదిలో ఏడాది సంబురాలు''ఘనంగా జరిగాయి. నాటి పాదయాత్రికుడు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజాభవన్‌కు తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. భట్టి విక్రమార్కను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైర ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి రాయల నాగేశ్వరరావు, ఓయూ జేఏసీ చైర్మెన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.లోకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





నాగర్ కర్నూల్‌లో జరిగిన బహిరంగ సభలో పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను పరిచయం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో భరత్, సైదిరెడ్డి, డీకే అరుణ, కిషన్‌రెడ్డి ● సభకు హాజరైన బీజేపీ నాయకులు, కార్యకర్తలు

ఇసుర్రాయిలో తెలంగాణ నలిగిపోయింది

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలసి ప్రజల స్వప్నాలను ఛిద్రం చేశాయి

నాగర్‌కర్నూల్ బీజేపీ విజయ సంకల్పయాత్రలో ప్రధాని మోదీ ఫైర్

17 సీట్లలో కమలం వికసించాలి

తెలంగాణను మళ్లీ నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఐదేళ్లు చాలు. దేశవ్యాప్తంగా బీజేపీని 400 సీట్లలో గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ తమ ఇష్టానుసారం చేయడం సాధ్యం కాదు. అందువల్ల తెలంగాణలోని మొత్తం 17 ఎంపీ సీట్లలో కమలం పువ్వును వికసించేలా చేయండి. గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటింగ్ శాతాన్ని రెండింతలు చేశారు. ఈసారి రెండంకెల సీట్లలో గెలిపించండి. అలా చేస్తే తెలంగాణ ప్రజల నుంచి ఎంపీల ద్వారా నాకు నేరుగా సందేశం చేరుతుంది. మీకు మరింత సేవచేసే అవకాశం నాకు లభిస్తుంది. మీ కష్టాలు, సమస్యలు, ఆకాంక్షలు తెలుసుకుని.. వాటిని తీర్చేందుకు రాత్రీపగలూ శ్రమిస్తా..

- ప్రధాని మోదీ

నాగర్‌కర్నూల్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య తెలంగాణ ఇసుర్రాయిలో పడిన మాదిరిగా నలిగిపోయిందని.. ఆ రెండూ పార్టీలు కలసి తెలంగాణకు సంబంధించిన ప్రతీ స్వప్నాన్ని ఛిద్రం చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లూటీకి పాల్పడితే.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు భూములు, ఇతర ఆస్తుల కైంకర్యానికి దిగుతోందని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్నట్టు తయారైందన్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఓటింగ్ శాతాన్ని రెండింతలు చేశారని.. ఈ ఎన్నికల్లో బీజేపీని రెండంకెల సీట్లలో గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం నాగర్‌కర్నూల్‌లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. 'నా తెలంగాణ కుటుంబ సభ్యులకు నమస్కారాలు..'అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే..

''ఎన్నికల కమిషన్ లోక్‌సభ ఎన్నికల నగారా మోగిస్తోందని సాయంత్రమే టీవీల్లో చూశా. కానీ దేశ ప్రజలు ఇప్పటికే అబ్‌కీ బార్.. మోదీ సర్కార్.. 400 పార్ (మళ్లీ మోదీ సర్కార్.. ఈసారి 400 సీట్లపైనే..) అని నిర్ణయించుకున్నారు. ఇప్పుడు నాగర్‌కర్నూల్‌లో జన సునామీని.. నిన్న మల్కాజిగిరిలో రోడ్‌షోకు వచ్చిన అద్భుత స్పందనను చూస్తే.. మోదీనే మరోసారి ప్రధాని అని తెలంగాణ చెబుతున్నట్టు ఉంది.

ఏ ఒక్క అవినీతిపరుడు తప్పించుకోలేడు

అవినీతికి పాల్పడిన ఏ ఒక్కరూ శిక్ష పడకుండా తప్పించుకోలేరని తెలంగాణ ప్రజలకు వాగ్దానం చేస్తున్నాను. అవినీతిపరులకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరులో మాకు తెలంగాణ ప్రజలు, యువత, మహిళల ఆశీర్వాదం కావాలి.

కాంగ్రెస్ చేసేది మోసాలు, దోపిడీయే..

ఏడు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో మోసాలు, దోపిడీ తప్ప ఏమీ లేవు. గరీబీ హటావో అని నినాదమిచ్చి మోసానికి, లూటీకి దిగింది. పేదల జీవితాల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చాకే దేశంలో మార్పు ప్రారంభమైంది. గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటికి వచ్చారు. మార్పు అనేది మోదీ గ్యారంటీగా అమల్లోకి వచ్చింది. ఇప్పుడు మనందరం కలసి తెలంగాణలో కూడా మార్పు తీసుకురావాలి. మోదీ మీ ఓట్లతో గెలిచి కుటుంబ సభ్యులకో, పరివారానికో పదవులు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు ఏర్పాటు చేయడు. మొత్తం 140 కోట్ల మంది భారతీయులు మోదీ కుటుంబ సభ్యులే. 23 ఏళ్ల నుంచి సీఎంగా, ప్రధానిగా ప్రజలకు సేవచేసే అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాను. ఒక్కరోజు కూడా నా కోసం సెలవు తీసుకోలేదు. పేదలకు లబ్ధి చేకూర్చడం కోసం జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, బీమా, ముద్రా రుణాలు, ఆయుష్మాన్ భారత్ వంటివి తెచ్చాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ మొదలైంది. దీనిని పూర్తి చేయడం మోదీ గ్యారంటీ.

అట్టడుగు వర్గాలను కాంగ్రెస్ అవమానిస్తోంది

కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అత్యధికప్రయోజనం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు, మహిళలు, రైతులకే అందుతోంది. ఇది సామాజిక న్యాయం. ఈ పథకాలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి అవినీతి, కుటుంబ పార్టీలు వ్యతిరేకిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను అవమానిస్తోంది. గతంలో అంబేడ్కర్‌ను ఎన్నికల్లో ఓడించేందుకు ప్రయత్నించింది. ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి కాకుండా ఓడించాలని చూసింది. ఇప్పుడు తెలంగాణ డిప్యూటీ సీఎంను కింద కూర్చోబెట్టి అవమానించింది. కేసీఆర్ కూడా కొత్త రాజ్యాంగం కావాలంటూ అంబేడ్కర్‌ను అవమానించారు. దళితబంధు ఇస్తామని మోసం చేశారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి దగా చేశారు. కాంగ్రెస్ 2జీ స్కామ్‌కు పాల్పడితే.. బీఆర్ఎస్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అవినీతికి దిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూముల కుంభకోణాలకు దిగాయి..''అని ప్రధాని మోదీ ఆరోపించారు. బీజేపీ తరఫున బరిలో ఉన్న పి.భరత్‌ప్రసాద్ (నాగర్‌కర్నూల్), డీకే అరుణ (మహబూబ్‌నగర్), కిషన్‌రెడ్డి (సికింద్రాబాద్) శానంపూడి సైదిరెడ్డి (నల్గొండ)లను వేదికపై నుంచి సభికులకు మోదీ పరిచయం చేశారు. పార్టీ తరఫున ప్రజలకు సేవ బాధ్యతను వారికి అప్పగించానని, వారిని గెలిపించి మద్దతివ్వాలని కోరారు.

'ఎక్స్'లో నా ప్రసంగాలను తెలుగులో వినండి

''నా ప్రసంగాలను, ఆలోచనలను, నాకు–ప్రజలకు మధ్య సంభాషణలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లేందుకు, ప్రతి పౌరుడు వినేందుకు కృత్రిమ మేధ ద్వారా అందుబాటులో ఉంచాం. ఎక్స్ (ట్విటర్)లో 'నమో ఇన్ తెలుగు'హ్యాండిల్ ద్వారా చూడొచ్చు. ఏఐని ఉపయోగించి నాతో జతకలవొచ్చు. ప్రసంగాలను అంతా వినండి..''అని ప్రధాని మోదీ కోరారు. ఇక తన ప్రసంగాన్ని సీనియర్ జర్నలిస్ట్ రాకా సుధాకర్‌రావు తెలుగులోకి అనువదిస్తుంటాన్ని చూసి.. ''ఇంత బాగా ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు. పదిరోజులు మీరు నాతో ఉంటే నాకు తెలుగు వచ్చేస్తుంది..'' అని నవ్వుతూ పేర్కొన్నారు.

దొంగలు పోతే గజదొంగలు వచ్చారు: కిషన్‌రెడ్డి

రాష్ట్రంలో బీఆర్ఎస్ అవినీతి, దొంగల పాలన పోవాలనుకుంటే.. గజ దొంగలు అధికారంలోకి వచ్చారని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ''గతంలో కాంగ్రెస్ హయాంలో లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఇప్పుడు గ్యారంటీల పేరిట గారడీ చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తోంది. గ్యారంటీలు అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తోందే తప్ప క్షేత్రస్థాయిలో అవి పేదలకు ఏమాత్రం అందడం లేదు. గత పదేళ్లు రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంది. రాష్ట్రంలో సరిపోక ఢిల్లీలో కూడా లిక్కర్ వ్యాపారంలో అవినీతికి పాల్పడ్డారు. తాజా అరెస్టులు, ఇతర పరిణామాలకు బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బీఆర్ఎస్ నేతలకు సిగ్గుండాలి..'' అని పేర్కొన్నారు. తెలంగాణలో నిజమైన మార్పు రావాలంటే రాష్ట్రంలోని మొత్తం 17 సీట్లలో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు.

అంతర్గత శాంతితోనే ప్రపంచ శాంతి

- ధ్యానంతోనే ప్రశాంతత
- ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్
- కన్హాలో ఘనంగా ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనం

నందిగామ: ప్రపంచమంతా శాంతిగా ఉండాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ అంతర్గత శాంతి పాటించాలని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి వనంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ, హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆధ్యాత్మిక సమ్మేళనంలో శనివారం ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని మతాలకు చెందిన ఆధ్యాత్మికవేత్తలను ఒక చోటికి చేర్చడం గొప్ప విషయమన్నారు. ధ్యానంతోనే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉండగలుగుతారని, దీంతో ప్రపంచం ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. భారత దేశం ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా మారిందన్నారు. ఆధ్యాత్మికత అనేది ఏ ఒక్క మతానికి పరిమితం కాదని అది విశ్వవ్యాప్త మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీలైన సమయంలో ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని ధన్‌కడ్ సూచించారు. యోగా గురించి ప్రపంచ దేశాలకు అంతగా తెలియకపోయినా ప్రధాన మంత్రి మోదీ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని చెప్పారు. అంతకు ముందు ఉపరాష్ట్రపతి దంపతులు జగ్‌దీప్ ధన్‌కడ్, సుదేష్ ధన్‌కడ్ మొక్కలు నాటి, అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు.

ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం: గవర్నర్ తమిళిసై

ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడంతో మానసికంగా ప్రశాంతంగా ఉంటారని గవర్నర్ తమిళిసై అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానకేంద్రాన్ని కాన్హా శాంతి వనంలో ఏర్పాటు చేయడంతో పాటు ప్రపంచ శాంతికోసం హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ గురూజీ కమ్లేష్ పటేల్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. సర్వమతాల సందేశం ఒక్కటేనని ప్రపంచ శాంతినే అన్ని మతాలు కోరుకుంటాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ గురూజీ కమ్లేష్ పటేల్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆధ్యాత్మికవేత్తలు బాబా జైన్, మృత్యుంజయ, టోనీ నాడర్, మాస్టర్ జీ, ప్యాట్రీసియా స్కాట్‌లాండ్, అభ్యాసీలు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై

కాళేశ్వరం 'బ్యారేజీ'లపైనే విచారణ!

- కమిషన్ ఆఫ్ ఎంక్వైరీగా జస్టిస్ పినాకి చంద్రఘోష్ నియామక ఉత్తర్వులు, మార్గదర్శకాలు జారీ
- బ్యారేజీల నిర్మాణంలో అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, లోపాలపై విచారణ

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంపై న్యాయ విచారణకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కాళేశ్వరం ప్రాజెక్టులోనే భాగమైన పంపుహౌజ్‌లు, కాల్వలు వంటి ఇతర కాంపోనెంట్లు వేటినీ ఈ ఉత్తర్వులలో ప్రస్తావించలేదు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అవినీతి, అక్రమాలు, ప్రజాధనం దుర్వినియోగమైనట్టు వచ్చిన ఆరోపణలపై న్యాయ విచారణ కోసం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌ను 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ'గా నియమిస్తూ నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయ విచారణకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. అవి..

● మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణంలో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, అక్రమాలు, లోపాలపై విచారణ నిర్వహించాలి. ● బ్యారేజీల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించిన తీరు, వారితో చేసుకున్న ఒప్పందాలు, ఒప్పందాల అమలు తీరు, ఉల్లంఘనలతోపాటు ఒప్పందాల అమల్లో ఆర్థిక క్రమశిక్షణ కఠినంగా పాటించారా? లేదా? వంటి అంశాలపై విచారణ జరపాలి. ● క్వాలిటీ కంట్రోల్, పర్యవేక్షణ అంశాలు, నిర్మాణ సంస్థలు/కాంట్రాక్టర్లు, నీటిపారుదల శాఖల నిర్లక్ష్యం, ఇతర అవకతవకతలను తేల్చాలి. ● అసమంజస రీతిలో ఒప్పందాల గడువు పొడిగింపు, పనులు పూర్తయినట్టు తప్పుడు సర్టిఫికెట్ల జారీ, గడువు పూర్తిగాక ముందే బ్యాంకు గ్యారంటీల విడుదల తదితర చర్యలతో నిర్మాణ సంస్థలు/కాంట్రాక్టర్లకు లబ్ధి కలిగించిన వ్యవహారంపై విచారణ జరపాలి. సంబంధిత అధికారులు/సంస్థలను బాధ్యులుగా నిర్ధారించాలి. ● విచారణలో తేల్చేలోపాలకు బాధ్యులను గుర్తించడం, జరిగిన నిధుల దుర్వినియోగాన్ని నిర్ధారించాలి. ● ప్రభుత్వం ఏదైనా ఇతర అంశాలను సూచిస్తే వాటిపైనా విచారణ జరపాలి. ● కమిషన్ హైదరాబాద్‌లో సిట్టింగ్స్ నిర్వహించి జూన్ 30లోగా విచారణ పూర్తిచేసి నివేదికివ్వాలి. ● సంబంధిత అధికారులందరూ అన్ని డాక్యుమెంట్లు, మెటీరియల్ ఎవిడెన్స్‌ను కమిషన్‌కు తక్షణమే అందజేయాలి.

దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ రాజీనామా

సాక్షి, హైదరాబాద్: దేవాదాయ శాఖ కమిషనర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ రాజీనామా చేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఆయన్ను గత ప్రభుత్వం అదే పోస్టులో కొనసాగించింది. దేవాదాయ శాఖ కమిషనర్ పోస్టుతో పాటు పౌర సరఫరాల శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు కూడా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనిల్‌ను దేవాదాయ శాఖ కమిషనర్ పోస్టుకే పరిమితం చేసింది. అయితే అనారోగ్య కారణాలు చూపుతూ తాజాగా ఆయన ఆ పోస్టుకు కూడా రాజీనామా చేశారు. దీన్ని ఆమోదించిన ప్రభుత్వం ఆయన స్థానంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హనుమంతరావుకు అదనపు బాధ్యతలు అప్పగించింది. శనివారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

రేవంత్ సీఎం అవుతారని పదేళ్ల క్రితమే చెప్పా..


- నాటి విషయాలు గుర్తుచేసుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి



కంటోన్మెంట్: రేవంత్‌రెడ్డి సీఎం అవుతాడని తాను పదేళ్ల క్రితమే జోస్యం చెప్పానని మాజీ మంత్రి మల్లారెడ్డి గుర్తు చేసుకున్నారు. 2014 సెప్టెంబర్‌లో మల్లారెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో కంటోన్మెంట్ పరిధిలో జరిగిన ఓ ప్రైవేటు ఫంక్షన్‌లో రేవంత్‌రెడ్డి, సర్వే సత్యనారాయణ, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరదా సంభాషణల్లో భాగంగా మల్లారెడ్డి, రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ... 'అన్నా నువ్వు సీఎం అవుతావు అన్నా.. ఆ చాన్స్ నీ ఒక్కడికే ఉంది రెడ్డిలల్ల..'అన్నారు. అప్పట్లో తీన్మార్ వార్తల్లో ప్రసారం అయిన ఈ వీడియో తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. శనివారం మల్లారెడ్డి బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో స్థానిక విలేకరులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ వీడియోను చూపుతూ రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో తనకు రేవంత్‌రెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో తామిద్దరం కలిసి ప్రచారం చేసిన ఫొటోలను సైతం చూపించారు. తన కుమారుడు భద్రారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ టికెట్ కోసం బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి ప్రయత్నాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. తాను మాత్రం బీఆర్ఎస్‌ను వీడేది లేదంటూ స్పష్టం చేశారు. తాను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని, మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారిస్తున్నానని తెలిపారు.

కవిత అరెస్టు ఎన్నికల స్టంట్

కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయడానికి బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామా: సీఎం రేవంత్‌రెడ్డి



తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో అనిల్‌కుమార్‌యాదవ్, షబ్బీర్‌అలీ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ

మోదీ, ఈడీ కలసి వచ్చారు

ఎన్నికల సమయంలో సాధారణంగా ఈడీ, సీబీఐ ముందు వస్తే తర్వాత మోదీ వచ్చేవారు. కానీ కవిత కేసులో ఇద్దరూ ఒకేసారి వచ్చారు. మోదీ ఈ అంశాన్ని ప్రస్తావించకుండా మౌనం దాల్చడం రాజకీయ లబ్ధి తప్ప మరొకటి కాదు. బీఆర్ఎస్, బీజేపీల నాటకాన్ని తెలంగాణ సమాజం గమనించాలి. వచ్చే ఐదేళ్లూ కాంగ్రెస్ దోచుకుంటుందంటూ మా ప్రభుత్వంపై చౌకబారు ఆరోపణలు చేయడం ప్రధాని మోదీ స్థాయికి తగదు. దళిత ఉప ముఖ్యమంత్రి భట్టిని తక్కువ ఎత్తు పీటపై కూర్చోబెట్టడం అవమానించడమేనంటూ, గతంలో అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందంటూ ప్రధాని మోదీ మాట్లాడటం దారుణం. అసలు దళితులను రాష్ట్రపతిని, సీఎంలను చేసినదే కాంగ్రెస్. ప్రస్తుతం కాంగ్రెస్ అధ్యక్షుడు దళితుడే. ఈ విషయాన్ని మోదీ గుర్తించుకోవాలి.

సాక్షి ప్రత్యేక ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఓ ఎన్నికల స్టంట్ అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లు టీవీ సీరియల్‌లా సాగదీసి, లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రావడానికి ముందు అరెస్టు చేయడం కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీసే డ్రామాయేనని ఆరోపించారు. అరెస్టు సానుభూతితో బీఆర్ఎస్, అవినీతి వ్యతిరేకులమని చెప్పుకొంటూ బీజేపీ ఓట్లు దండుకునేందుకు చేస్తున్న ప్రయత్నమిదని విమర్శించారు. కవిత తండ్రిగా, పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ ఏమీ స్పందించక పోవడం, ప్రధాని మోదీ కూడా మౌనం పాటించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. రాష్ట్రంలో వందరోజుల పాలన పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ తన నివాసంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్, డాక్టర్ రోహిణ్‌రెడ్డి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. వివరాలు రేవంత్ మాటల్లోనే..

''తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానిస్తూ చట్టసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీకి తెలంగాణ పేరు పలికే అర్హత లేదు. గత పదేళ్లలో విభజన హామీలు ఒక్కటీ అమలు చేయలేదు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై ఎందుకు విచారణ చేయలేదో బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలి. మేం కాళేశ్వరం, విద్యుత్ ప్రాజెక్టులపై న్యాయ విచారణకు ఆదేశించాం. మా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదు. కానీ అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే సమస్యే లేదు. భాష గురించి మాజీ సీఎం మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా జ్ఞానోదయమైంది. కేసీఆర్ అసెంబ్లీలో ఉత్తమ్‌ను ఉద్దేశించి ఏం మాట్లాడారో, మొన్న నల్లగొండ సభలో ఎన్ని మాటలు మాట్లాడారో సోషల్ మీడియాలో వస్తోంది చూడమనండి.

మా ప్రభుత్వాన్ని పడగొడతారా?


ప్రజాప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారు. నిజంగా ఆ ఆలోచన చేస్తే.. వారు నిద్రలేచేసరికి వారి పక్కన ఎవరూ ఉండరు. ఆఖరికి బట్టలు కూడా ఉండవు. మీరు పడగొట్టాలని అనుకుంటే.. నిలబెట్టేందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు నన్ను కలుస్తున్నారు. ప్రజాప్రభుత్వాన్ని పడగొడతామని కొందరంటున్నారు, మరికొందరు మాకు అండగా నిలబడతామని చెప్తున్నారు. మేం ఫిరాయింపులను ప్రోత్సహించం. ప్రతిపక్ష పాత్ర కాకుండా ప్రభుత్వాన్నిపడగొడతామంటే.. మా తడాఖా చూపిస్తాం. ఇది అభద్రతా భావంతో చెప్తున్నది కాదు.

మా పాలనకు రెఫరెండం..

బీఆర్ఎస్, బీజేపీల పదేళ్ల పాలనకు, వందరోజుల మా పాలనకు లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం. మేం చేస్తున్న పనులు, అభివృద్ధి కార్యక్రమాలను చూపి ఓట్లు అడుగుతాం..''అని రేవంత్‌రెడ్డి చెప్పారు. టానిక్ మద్యం వ్యాపారంలో తీగలాగుతున్నామని.. దొరలు, పెద్దలంతా బయటకు వస్తారని, వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

వంద రోజుల పాలన పూర్తి సంతృప్తినిచ్చింది

రాష్ట్రంలో వందరోజుల పాలన పూర్తి సంతృప్తినిచ్చింది. 'మార్పు కావాలి–కాంగ్రెస్ రావాలి'నినాదం, 6 గ్యారంటీలను చూసి ప్రజలు మమ్మల్ని గెలిపించారు. ఆ మార్పు మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం వందేళ్లకు సరిపడా విధ్వంసం చేస్తే.. దానిని చక్కదిద్దేందుకు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలాంటి హంగూ ఆర్భాటాలకు వెళ్లకుండా ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరిస్తున్నారు. సీఎం దర్శన భాగ్యమే కలగని రోజుల నుంచి సీఎం, మంత్రులంతా ప్రజల్లోనే ఉండే మార్పు వచ్చింది. విజ్ఞులు, మేధావులు, కళాకారులతో కలసి, వారి ఆలోచనలను తెలుసుకుంటూ పాలన సాగిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇప్పటి వరకు 26 కోట్ల ప్రయాణాలు జరిగాయి. ఆరోగ్యశ్రీ పరిమితి పెంచాం. రూ.500 సిలిండర్‌ను 8 లక్షల మంది వినియోగించుకున్నారు. 37 లక్షల ఇళ్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. పారదర్శక పాలన అందిస్తున్నాం. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం. కేంద్రంతో సత్సంబంధాలు నెరుపుతూ పెండింగ్ పథకాలకు అనుమతులు తెచ్చుకుంటున్నాం. పొరుగు రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోదలుచుకోలేదు. హైదరాబాద్ నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం.



మంచిపని చేశారు! ఒకవేళ ఓడిపోతే ఈవీఎంల వల్లే అని చెప్పుకోవచ్చు!

సగర్వంగా ఎగిరిన సామాజిక జెండా

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సరిగ్గా సగం సీట్లు • ఒకేసారి 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన వైఎస్సార్‌సీపీ

- దేశ చరిత్రలోనే సీఎం వైఎస్ జగన్ సరికొత్త రికార్డు
- అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ అభ్యర్థుల ఎంపిక
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో 50% రిజర్వేషన్ చేస్తూ చట్టం
- ఇప్పుడు అదే రీతిలో శాసనసభ, లోక్‌సభ స్థానాల్లో మొత్తంగా సగం స్థానాలు ఆ వర్గాలకే.. గత ఎన్నికల్లో 89 స్థానాలు.. ఇప్పుడు 100 స్థానాలు కేటాయింపు
- ఈ స్థాయిలో సామాజిక న్యాయం చేసిన దాఖలాలు లేవంటోన్న రాజకీయ పరిశీలకులు
- ఎన్నికల్లో సామాజిక విప్లవానికి నాంది.. ఇప్పుడు సామాజిక మహా విప్లవం ఆవిష్కరణ
- శాసనసభ నియోజకవర్గాల్లో ఎస్సీలకు 29, ఎస్టీలకు 7, బీసీలకు 48 కేటాయింపు
- ఇందులో మైనార్టీలకు 7 స్థానాలు.. మొత్తంగా మహిళలకు 19 స్థానాలు కేటాయింపు
- టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి 135 స్థానాల్లో బీసీలకు కేవలం 25 సీట్లే
- మరోసారి బీసీ వర్గాలకు ద్రోహం చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- గత ఎన్నికల్లో ఎస్సీలకు 29, ఎస్టీలకు 7, మైనార్టీలకు 5, బీసీలకు 41 శాసనసభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అవకాశం
- ఈ ఎన్నికల్లో మహిళలకు నాలుగు, మైనార్టీలకు రెండు స్థానాలు అదనంగా కేటాయింపు
- గత ఎన్నికల్లో ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, బీసీలకు 7 లోక్‌సభ స్థానాల్లో అవకాశం
- ఈ దఫా ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, బీసీలకు 11 స్థానాల్లో అవకాశం
- గత ఎన్నికల్లో మహిళలకు నాలుగు చోట్ల అవకాశం.. ఇప్పుడు ఐదు సీట్లు



వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితా ప్రకటన సందర్భంగా మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్. చిత్రంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ నందిగం సురేశ్

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల్లో 175 శాసనసభ, 25 లోక్‌సభ మొత్తం 200 స్థానాలకుగాను సరిగ్గా సగం అంటే 100 స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యర్థులను బరిలోకి దించుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయ పతాకాన్ని ఎగరేశారు. దేశ చరిత్రలో ఇదో రికార్డు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడంతోనే సామాజిక విప్లవానికి శ్రీకారం చుడుతూ గత 58 నెలలుగా ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్.. సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలోనే సామాజిక మహా విప్లవాన్ని ఆవిష్కరిస్తూ తన భవిష్యత్ ప్రణాళికను సుస్పష్టం చేశారని రాజకీయ పరిశీలకులు, సామాజిక వేత్తలు ప్రశంసిస్తున్నారు. జగన్ ఎగరేసిన సామాజిక న్యాయ పతాకం రెపరెపలాడటం ఖాయమని.. వైఎస్సార్‌సీపీ మరోసారి చారిత్రక విజయం సాధించడం తథ్యమని స్పష్టం చేస్తున్నారు. గత ఎన్నికల తరహాలోనే శనివారం వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించిన సీఎం వైఎస్ జగన్.. మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ నందిగం సురేశ్‌లతో అభ్యర్థుల జాబితాను ప్రకటింపజేశారు. ఒకేసారి 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు.

సామాజిక మహా విప్లవం

- నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ ఆ వర్గాలను అక్కున చేర్చుకుంటూ వారి సాధికారతకు బాటలు వేసిన సీఎం జగన్.. సార్వత్రిక ఎన్నికల్లో 175 శాసనసభ స్థానాలకుగాను 29 స్థానాల్లో ఎస్సీ, ఏడు స్థానాల్లో ఎస్టీ, ఇంకో ఏడు స్థానాల్లో మైనార్టీ, 41 స్థానాల్లో బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులను బరిలోకి దించారు. అంటే మొత్తం 84 శాసనసభ స్థానాలను ఆ వర్గాలకు కేటాయించారు. ఇందులో 19 మంది మహిళలకు అవకాశం కల్పించారు. గత ఎన్నికల్లో ఎస్సీలకు 29, ఎస్టీలకు 7, బీసీలకు 41 స్థానాలు వెరసి ఆ వర్గాలకు 77 స్థానాలను కేటాయించారు. వీటిని పరిశీలిస్తే గత ఎన్నికల కంటే ఇప్పుడు ఏడు స్థానాలు అధికంగా ఆ వర్గాలకు కేటాయించినట్లు స్పష్టమవుతోంది. గత ఎన్నికల కంటే ఇప్పుడు మహిళలకు అదనంగా నాలుగు స్థానాలు, మైనార్టీలకు అదనంగా రెండు స్థానాలు కేటాయించారు.
- 25 లోక్‌సభ స్థానాలకుగాను నాలుగు స్థానాల్లో ఎస్సీ, ఒక స్థానంలో ఎస్టీ, 11 స్థానాల్లో బీసీ వర్గాలకు చెందిన వారిని అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అంటే.. మొత్తం 16 లోక్‌సభ స్థానాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించినట్లు స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, బీసీలకు ఏడు వెరసి 12 స్థానాలను ఆ వర్గాలకు కేటాయించారు. వీటిని పరిశీలిస్తే గత ఎన్నికల కంటే ఇప్పుడు ఆ వర్గాలకు అదనంగా నాలుగు స్థానాలు కేటాయించినట్లు స్పష్టమవుతోంది. గత ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థినులుగా నాలుగు చోట్ల మహిళలకు అవకాశం కల్పిస్తే.. ఇప్పుడు ఐదు స్థానాలను కేటాయించారు.

చంద్రబాబు, పవన్ సామాజిక ద్రోహం

సీఎం జగన్‌ను, వైఎస్సార్‌సీపీని ఒంటరిగా ఎదుర్కోవడానికి భయపడిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు.. ఉనికి చాటుకోవడం కోసం జనసేనతో జట్టుకట్టారు. అయినా సరే ఘోర పరాజయం తప్పదని గ్రహించి.. అవినీతి కేసులనుంచి బయట పడొచ్చనే వ్యూహంతో ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దల కాళ్లావేళ్లా పడి ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. పొత్తులో భాగంగా జనసేనకు 21, బీజేపీకి పది శాసనసభ స్థానాలు కేటాయించారు. మిగతా 144 స్థానాల్లో టీడీపీ పోటీ చేసేలా లెక్క తేల్చారు. టీడీపీ– జనసేన–బీజేపీ కూటమి ఇప్పటిదాకా 135 స్థానాల(టీడీపీ 128, జనసేన 7)కు అభ్యర్థులను ఖరారు చేస్తే అందులో బీసీలు కేవలం 25 (టీడీపీ 24, జనసేన 1) మంది, మైనార్టీలు కేవలం ముగ్గురే ఉండటం గమనార్హం. ఆ మూడు పార్టీలు ఖరారు చేయాల్సిన స్థానాలు ఇంకా 40 మాత్రమే మిగిలాయి. వాటిలో ఒకట్రెండు స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించే అవకాశం ఉంది. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు, పవన్ మరోసారి బీసీలకు వెన్నుపోటు పొడిచి, ఆ వర్గాలకు ద్రోహం చేసినట్లు స్పష్టమవుతోంది.

చట్టం చేసి మరీ నామినేటెడ్ పదవులు ఇచ్చిన తరహాలోనే..

మంత్రివర్గం కూర్పుతోనే సామాజిక న్యాయానికి నాంది పలికిన సీఎం జగన్.. కేబినెట్ నుంచి స్థానిక సంస్థల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు పెద్దపీట వేసి, పరిపాలనలో భాగస్వామ్యం కల్పిస్తూ సామాజిక విప్లవాన్ని ఆవిష్కరించారు. ఆ క్రమంలోనే నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో 50 శాతం రిజర్వేషన్ చేస్తూ ఏకంగా చట్టం చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం. నా నా అంటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు.. మహిళలకు పదవులు, పనులు ఇచ్చారు. ఇప్పుడు 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలు కలిపి మొత్తం 200 స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారికి 50 శాతం కేటాయించడం ద్వారా సామాజిక న్యాయాన్ని మరోసారి చేతల్లో చూపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో సీఎం జగన్ సామాజిక న్యాయం చేశారని రాజకీయ పరిశీలకులు ప్రశంసిస్తున్నారు.

అన్ని వర్గాలకు ఊతం.. అందుకే గెలుపు ఖాయం

గత 58 నెలలుగా అర్హతే ప్రామాణికంగా.. వివక్ష, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ (ప్రత్యక్ష నగదు బదిలీ) రూపంలో అన్ని వర్గాల పేదల ఖాతాల్లో రూ.2.70 లక్షల కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జమ చేశారు. నాన్ డీబీటీ రూపంలో మరో రూ.1.79 లక్షల కోట్లు.. వెరసి రూ.4.49 లక్షల కోట్ల ప్రయోజనం చేకూర్చడం ద్వారా అన్ని వర్గాల పేదల అభివృద్ధికి ఊతమిచ్చారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక మార్పులతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే.. అందులో 2.13 లక్షల ఉద్యోగులను గత 58 నెలల్లోనే నియమించారు. గత 58 నెలల పాలనలో ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో, ప్రతి నియోజకవర్గంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. మీ బిడ్డ పాలనలో మీ ఇంట్లో మీకు మంచి జరిగి ఉంటే మీ బిడ్డను ఆశీర్వదించండి అంటూ వినమ్రంగా కోరుతూ సార్వత్రిక ఎన్నికల్లో 175కు 175 శాసనసభ, 25కు 25 లోక్‌సభ స్థానాల్లో విజయమే లక్ష్యంగా సీఎం జగన్ సమర భేరి మోగించారు. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి భీమిలి, దెందులూరు, రాప్తాడు, మేదరమెట్లలో నిర్వహించిన సిద్ధం సభలు ఒకదానికి మించి మరొకటి గ్రాండ్ సక్సెస్ అయిన విషయం తెలిసిందే. అదే సమయంలో టీడీపీ–జనసేన తొలిసారిగా తాడేపల్లిగూడంలో ఉమ్మడిగా నిర్వహించిన జెండా సభ జనం లేక అట్టర్ ఫ్లాప్ కావడం గమనార్హం. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించడం తథ్యమని టైమ్స్‌నౌ–ఈటీజీ, జీన్యూస్–మార్టిజ్ వంటి దజనుకు పైగా ప్రముఖ జాతీయ మీడియా సంస్థల సర్వేలు తేల్చి చెబుతున్న నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో జగన్ ఎగరేసిన సామాజిక న్యాయ పతాకం రెపరెపలాడటం ఖాయమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

అభ్యర్థుల జాబితా ..5లో

ఇదీ సామాజిక న్యాయం

చేతల్లో చూపిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- అభ్యర్థుల ప్రకటన సందర్భంగా సీఎం వైఎస్ జగన్
- ఐదేళ్ల పాలనలో విప్లవాత్మక మార్పులు
- మహిళా సాధికారతకు బాసట
- నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో రూ.2.70 లక్షల కోట్లు
- 50 శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే
- బీసీలకు 48 ఎమ్మెల్యే, 11 ఎంపీ స్థానాలు
- 7 సీట్లు ముస్లిం మైనార్టీలకు కేటాయింపు
- 12 శాతం సీట్లు మహిళలకు కేటాయింపు
- 77 శాతం అభ్యర్థులు గ్రాడ్యుయేట్లు
- ఈ మార్పులన్నింటి వల్ల 2–3 నెలల్లో మళ్లీ సీఎంగా ప్రమాణ స్వీకారం



వైఎస్సార్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

సాక్షి ప్రతినిధి, కడప: సామాజిక న్యాయం అనేది మాటలకే పరిమితం కాదని, మొట్టమొదటిసారిగా సాధ్యమే అని ఆచరించి చూపిన చరిత్ర వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదే అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ఐదేళ్ల పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని తెలిపారు. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో శనివారం దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులు అర్పించిన అనంతరం ఆయన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యుడు నందిగం సురేష్ ఎంపీ అభ్యర్థులను, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ మాట్లాడారు. ఒక్క అనకాపల్లి పార్లమెంట్ స్థానం మినహా 25 ఎంపీ, 175 అసెంబ్లీ సీట్లు కేటాయించామని చెప్పారు. 50 శాతం సీట్లను కచ్చితంగా నా.. నా.. నా.. అని సంబోధిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కచ్చితంగా అమలయ్యేలా ఏకంగా చట్టం చేసిన ప్రభుత్వం మనదన్నారు. ఇది నామినేటెడ్ పదవుల్లోనూ, నామినేషన్‌పై ఇచ్చే కాంట్రాక్టుల్లోనూ అమలు చేశామని చెప్పారు. దాన్ని మనస్ఫూర్తిగా... స్ఫూర్తిగా తీసుకుంటూ ఈ రోజు 50 శాతం అంటే 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు.. మొత్తం 200 స్థానాలకు గాను 100 స్థానాల్లో ఈ వర్గాల వారికే సీట్లు ఇవ్వగలగడం చరిత్రలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టం అని తెలిపారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

59 స్థానాలు బీసీ అభ్యర్థులకే..

మొత్తం 200 స్థానాల్లో ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయించాం. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు 11 స్థానాలు వీరికి కేటాయించాం. మహిళలకు ఇంతకు ముందుకన్నా బెటర్‌గా చేశాం. ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 200 స్థానాలకు 24 స్థానాలు అంటే 12 శాతం అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. ఇది పూర్తిగా సంతృప్తి కలిగించే అంశం కాకపోయినప్పటికీ లాస్ట్ టైమ్ కన్నా బెటర్‌గా చేశాం. బహుశా ఏ ఇతర పార్టీ కన్నా బెటర్‌గానే ఉంటుందనుకుంటున్నాం. గతంలో 19 సీట్లు ఇస్తే ఈసారి 24దాకా తీసుకుపోగలిగాం. ఇది కూడా ఒక విశేషం అనే చెప్పాలి. వచ్చే ఎన్నికల నాటికి ఇంకా పెద్ద సంఖ్యలో ఇచ్చేలా అడుగులు ముందుకు వేస్తాం. ఇవాళ విడుదల చేసిన జాబితా 200 మందిలో ఏకంగా 77 శాతం మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు.. గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారు. ఎమ్మెల్యేలకు సంబంధించి 175 మందిలో 75 శాతం గ్రాడ్యుయేట్లు, ఆపై చదువులు చదివిన వారిని మనం ఎంపిక చేయగలిగాం. మైనార్టీలకు ఇంతకు ముందు 5 స్థానాలిస్తే ఇవాళ 7 స్థానాలకు పెంచగలిగాం. మొత్తం మీద 50 శాతం నా.. నా.. నా.. అని పిలుచుకుంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇవ్వడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం.

వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఆ ధైర్యం

ఈ ఎన్నికల్లో దాదాపు 81 స్థానాల్లో ఎమ్మెల్యేల మార్పు, 18 ఎంపీ స్థానాల్లో మార్పులు చేశాం. దాదాపు 99 స్థానాలు అంటే 50 శాతం స్థానాల్లో మార్పులు చేశాం. ఇది కూడా చరిత్రలో నిలిచిపోయే ఘట్టమే. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చేమో. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఈ ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోషిస్తున్నాం. రాబోయే రోజుల్లో దేవుడి దయతో, ప్రజలందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టికెట్ రాని వాళ్లందరికీ సముచిత స్థానం ఇస్తూ ఏదో ఒక రూపంలో దగ్గరకు తీసుకునే కార్యక్రమం కచ్చితంగా జరుగుతుందని భరోసా ఇస్తున్నా.

విప్లవాత్మక మార్పులు..

కనీవినీ ఎరుగని విప్లవాత్మక మార్పులతో ఐదేళ్ల పాలన సాగింది. రూ.2.70 లక్షల కోట్లు నేరుగా బటన్ నొక్కడం ద్వారా ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్లింది. ఇలా రాష్ట్ర చరిత్రలో ఇదివరకెన్నడూ చూడలేదు. ఎప్పుడూ జరగని ఘట్టం. లంచాలు లేకుండా ఇవ్వడం సాధ్యమేనా? వివక్ష లేకుండా ఇవ్వగలుగుతారా? అనే పరిస్థితి నుంచి.. ఇది సాధ్యమే అని ఐదేళ్ల పరిపాలనలో చూపించాం. గ్రామ స్థాయిలో గ్రామ సచివాలయాలు, 50–60 ఇళ్లకు ఒక వలంటీర్ వ్యవస్థ తీసుకుని రావడం, వీటన్నిటి ద్వారా పారదర్శకత, లంచాలు లేని వ్యవస్థ, వివక్షకు చోటు లేని వ్యవస్థ ద్వారా రూ.2.70 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి వెయ్యడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయంగా గుర్తుండి పోతుంది. గ్రామాలు మారాయి, గ్రామాల్లో పరిస్థితులు మారాయి, స్కూళ్లు, ఆస్పత్రులు బాగుపడ్డాయి.. ఎప్పుడూ లేని విధంగా వ్యవసాయం బాగు పడింది. మహిళా సాధికారత సాధ్యమైంది. సామాజిక న్యాయం అన్నది మాటలకు కాదు.. మొట్టమొదటిసారిగా సాధ్యమే అని చేసి చూపించిన ప్రభుత్వంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడగలిగిందని చెప్పడానికి గర్వపడుతున్నా. వీటన్నింటి వల్ల ప్రస్ఫుటమైన మార్పులు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయి. ఈ మార్పులన్నింటి వల్ల దేవుడి ఆశీస్సులతో మళ్లీ 2–3 నెలల్లో కచ్చితంగా ప్రమాణ స్వీకారం చేస్తాం. ఈ సందర్భంగా సామాజిక న్యాయం అన్నది ఇంకా గొప్ప స్థాయిలోకి తీసుకుపోయేలా అడుగులు వేస్తాం.

ప్రస్తుత టీడీపీ లోఫర్‌గాళ్లతో నిండిపోయింది

- రాష్ట్రంలో మళ్లీ జగన్ ప్రభంజనమే
- విజయవాడ ఎంపీ కేశినేని నాని



విజయవాడ స్పోర్ట్స్: చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రస్తుతం లోఫర్‌గాళ్లతో నిండిపోయిందని విజయవాడ ఎంపీ కేశినేని నాని ధ్వజమెత్తారు. ఎవరెన్ని కూటములు కట్టినా, కుట్రలు, కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో మరోసారి సీఎం వైఎస్ జగన్ ప్రభంజనం రానుందని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడలోని కేశినేని భవన్‌లో శనివారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన తిరువూరు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలకు చెందిన పలువురికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కేశినేని నాని విలేకరులతో మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల ఆర్థిక, సామాజిక అభివృద్ధి పట్ల సీఎం జగన్ చూపుతున్న ప్రత్యేక చొరవ ఫలితంగా రాష్ట్రం పేదరిక నిర్మూలన వైపు పయనిస్తుందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ముగ్ధుడనై తాను వైఎస్సార్‌సీపీలో చేరానని స్పష్టం చేశారు. ఎంతో ఉన్నతమైన ఆశయాలతో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, ఇప్పుడు ఎన్టీఆర్ ఐడియాలజీ టీడీపీలో లేదన్నారు. మోసగాళ్లు, దగాకోరులు, భూ కబ్జాదారులు, లోఫర్‌గాళ్లతో ప్రస్తుతం టీడీపీ నిండిపోయిందన్నారు. ఎన్నికల ముందే అభ్యర్థులను జాబితాను సీఎం జగన్ విడుదల చేసి ధైర్యంగా ఎన్నికలకు వెళ్తుంటే.. టీడీపీకి అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. జిల్లాలో టీడీపీ ఖాళీ అయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. తనకు పార్లమెంట్ స్థానం కేటాయించిన సీఎం జగన్‌కు ఈ సందర్భంగా కేశినేని నాని కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రీయం

టార్గెట్.. బీఆర్‌ఎస్ ఖతం

- కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

సాక్షి, హైదరాబాద్: 'నన్ను నా పని చేయనిస్తే ప్రతిపక్షాలుగా మీ పని మీరు చేసుకోవచ్చు. నాకేదో కాళ్లలో కట్టె పెట్టాలి, ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకుంటే... మిమ్మల్ని దించుతామని చెప్పి దించి చూపెట్టాం. ఇప్పుడు కూడా స్పష్టంగా చెబుతున్నా. పడగొట్టాలన్న ఆలోచన మీరు చేస్తే మీరు నిద్ర లేచే లోపు మీ పక్కన ఎవరూ ఉండరు. అలా వాళ్లు కోరుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు. మీరు తారీఖు చెప్పండి. పడగొట్టేది ఏంటో చెప్పండి. దాని పరిణామాలేంటో నేను చెప్తా..' అని శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆన్‌రికార్డ్ మాట్లాడిన మాటలు ఇవి. ఇప్పుడు ఈ వ్యాఖ్యలే రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. రేవంత్ భరోసా వెనుక ఉన్న ఆంతర్యమేంటన్న దానిపై పలు రకాల ఊహాగానాలు మొదలయ్యాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం బీఆర్‌ఎస్ పక్షాన ఉన్న 38 మంది ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌తో టచ్‌లోకి వచ్చారని తెలుస్తోంది. ఏ క్షణమైనా, పరిస్థితి ఎలా ఉన్నా ఎదుర్కొనే ప్రణాళికలో భాగంగానే అన్ని రకాల మంతనాలు పూర్తయ్యాయని, భవిష్యత్తులో ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసుకున్నామని రేవంత్ సన్నిహితులు బహిరంగంగానే చెబుతుండటం గమనార్హం. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ సభ్యులతోపాటు కొత్తగా ఎన్నికైన ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లాకు ఒకరు చొప్పున బీఆర్‌ఎస్‌తో బంధం తెంచుకోలేని పరిస్థితుల్లో ఉన్న ఎమ్మెల్యేలు మినహా అందరూ టచ్‌లోకి వచ్చినట్లు వారు చెబుతుండటం చర్చనీయాంశమవుతోంది.

కర్ణాటక తర్వాత ఇక్కడేనా?

పార్లమెంటు ఎన్నికల తర్వాత వచ్చే ఫలితాల ఆధారంగా, కర్ణాటక రాజకీయాల్లో మార్పులను బట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా లేదా అన్నది తేలుతుందని ఇప్పటికే బీజేపీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. కేంద్రంలో మంచి మెజార్టీతో మోదీ మళ్లీ అధికారంలోకి వచ్చి, కర్ణాటకలో సిద్ధరామయ్య సర్కారును పడగొట్టగలిగితే తెలంగాణలోనూ కచ్చితంగా ఆపరేషన్ ఉంటుందని కమలనాథులు కూడా బహిరంగంగానే చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక టీమ్ ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేసుకుంటోందని తెలుస్తోంది. అనివార్య పరిస్థితులు వస్తే ఏకంగా బీఆర్‌ఎస్ శాసనసభాపక్షాన్ని (బీఆర్‌ఎస్‌ఎల్పీ) కాంగ్రెస్‌లో విలీనం చేసే లక్ష్యంగానే ఇది సాగుతోందని సమాచారం. ఈ భరోసాతోనే మీడియా సమావేశంలో రేవంత్ భరోసాతో కూడిన వ్యాఖ్యలు చేశారనే చర్చ జరుగుతోంది. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల నిమిత్తం తనను కలిసిన ఎమ్మెల్యేలు కూడా అండగా నిలుస్తామని, నిజంగా అలాంటి పరిస్థితులు వస్తే తాము నిలబడతామని చెబుతున్నారని రేవంత్ వెల్లడించడం గమనార్హం.

నామినేటెడ్ పందేరం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని 37 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. నామినేటెడ్ పదవుల కసరత్తు పూర్తయిందని, ఏ క్షణమైనా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడవచ్చని మూడు రోజులుగా గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కానీ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన రోజున శనివారం రాత్రి అనధికారిక సమాచారం మీడియాకు అందింది. అయితే, ఈనెల 14వ తేదీనే ఉత్తర్వులు వెలువడినట్టు ఇందులో పేర్కొన్నారు.

పదవుల పంపిణీ ఇలా...

1) పటేల్ రమేశ్‌రెడ్డి – టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్; 2) కె.శివసేనారెడ్డి – స్పోర్ట్స్ అథారిటీ; 3) ఎన్.ప్రీతమ్ – ఎస్సీ కార్పొరేషన్; 4) నూతి శ్రీకాంత్–బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్; 5) ఎస్.అన్వేశ్ రెడ్డి–విత్తనాభివృద్ధి కార్పొరేషన్; 6) ఈరవత్రి అనిల్–మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్; 7) ఎం.విజయబాబు – సహకార, గృహనిర్మాణ సమాఖ్య; 8) రాయల నాగేశ్వరరావు – వేర్ హౌసింగ్ కార్పొరేషన్; 9) కాసుల బాలరాజు– ఆగ్రో ఇండస్ట్రీస్; 10 నేరెల్ల శారద – మహిళా కమిషన్; 11) బంద్రు శోభారాణి – మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్; 12) సీహెచ్ జగదీశ్వర్‌రావు – నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్; 13) జంగా రాఘవరెడ్డి – నూనె గింజల పెంపకందారుల సమాఖ్య; 14) మానాల మోహన్‌రెడ్డి – కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్; 15) బెల్లయ్యనాయక్– గిరిజన, సహకార, ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్; 16) ఆర్.గురునాథ్‌రెడ్డి– పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్; 17) జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ – డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్; 18) చల్లా నర్సింహారెడ్డి యూఎఫ్‌ఐడీసీ; 19) మెట్టు సాయికుమార్ – మత్స్యసహకార సొసైటీల సమాఖ్య; 20) కొత్తాకు నాగు – ఎస్టీ సహకార ఆర్థికాభివృద్ధి సంస్థ; 21) జనక్ ప్రసాద్ – కనీస వేతన సలహా మండలి; 22) ఎండీ రియాజ్ – గ్రంథాలయ పరిషత్; 23) ఎం.వీరయ్యవర్మ – వికలాంగుల కార్పొరేషన్; 24) నాయుడు సత్యనారాయణ – చేనేత; 25) ఎంఏ జబ్బార్ – వైస్ చైర్మన్, మైనార్టీస్ ఫైనాన్స్; 26) నిర్మలా జగ్గారెడ్డి – పారిశ్రామిక మౌలికసదుపాయాల కార్పొరేషన్ (టీజీఐఐసీ); 27) మల్‌రెడ్డి రాంరెడ్డి – రహదారుల అభివృద్ధి; 28) కల్వ సుజాత – వైశ్య కార్పొరేషన్; 29) పొడెం వీరయ్య – అటవీ అభివృద్ధి; 30) ప్రకాశ్‌రెడ్డి – ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్; 31) కె.నరేందర్‌రెడ్డి – సుడా(శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్); 32) పుంజాల అలేఖ్య – సంగీత నాటక అకాడమీ; 33) గిరిధర్‌రెడ్డి – చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌టీసీ); 34) మన్నె సతీష్‌కుమార్ – టీఎస్‌టీఎస్; 35) జెరిపేటి జైపాల్ – అత్యంత వెనకబడిన తరగతుల అభివృద్ధి కార్పొరేషన్ (ఎంబీసీ); 36) వెంకట్‌రాంరెడ్డి – కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా), 37) ఎంఏ ఫయీం – తెలంగాణ ఫుడ్స్

(నోట్: ఈ జాబితా అనధికారిక సమాచారం మేరకు మాత్రమే. ఇందుకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఈ నెల 14నే ఇచ్చినా ప్రభుత్వ వర్గాలు ఇంకా అధికారికంగా వెలువడించాల్సి ఉంది.)

> గాలి తన కిష్టమైన చోటను విసరును; నీవు దాని శబ్దము విందువేగాని అది యెక్కడనుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మమూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడు.
>
> – క్రైస్తవ ధర్మం

ఫోకస్

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు. ఫాల్గుణ మాసం. **తిథి:** శు.అష్టమి రా.2.24 వరకు, తదుపరి నవమి.
నక్షత్రం: మృగశిర రా.9.15 వరకు, తదుపరి ఆరుద్ర. **వర్జ్యం:** తె.5.51 నుండి 7.31 వరకు (తెల్లవారితే సోమవారం). **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.17 వరకు.
అమృతఘడియలు: ప.12.22 నుండి 2.01 వరకు

సూర్యోదయం : 6.12
సూర్యాస్తమయం : 6.06
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

విలన్ డెన్‌లో విదూషకుడు!

జనతంత్రం



వర్ధెల్లి మురళి



శంఖం మోగింది. యుద్ధం మొదలైంది. ఎన్నికల ప్రకటనకు కొన్ని గంటల ముందుగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను పూర్తిగా ప్రకటించింది. జాతీయ స్థాయిలోనే ఈ ఘనత సాధించిన మొదటి పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఒక్క అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిని మాత్రమే పెండింగ్‌లో పెట్టింది. ఈ దూకుడు వల్ల పోల్ పొజిషన్‌లో దానికి అడ్వాంటేజ్ దక్కినట్టే. విప్లవాత్మక ఆలోచనలతో మరో ఘనతను కూడా అది సొంతం చేసుకున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలున్నాయి. ఈ రెండొందల స్థానాల్లో వంద స్థానాలను బలహీనవర్గాలకు కేటాయించి రాజకీయ ప్రపంచాన్ని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆశ్చర్యంలో ముంచెత్తారు. సామాజిక న్యాయం తమ నినాదం మాత్రమే కాదు, విధానం కూడానని ఆయన చేతల ద్వారా మరోసారి నిరూపించుకున్నారు.

బీసీ వర్గాలకు 48 శాసనసభ స్థానాలు, 11 లోక్‌సభ స్థానాలను వైసీపీ కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 అసెంబ్లీ సీట్లు, 42 లోక్‌సభ సీట్లు ఉన్నప్పుడు కూడా బీసీలకు ఈ సంఖ్యలో సీట్ల కేటాయింపు ఎప్పుడూ జరగలేదు. బీసీ అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసని తరుచూ జగన్ మోహన్ రెడ్డి చెప్పే మాట. ఆ మాటను చేతల్లో చూపించారు. తెలుగుదేశం పార్టీ పొత్తులో భాగంగా తన కోటాలో ఉన్న 144 సీట్లలో 128 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అందులో 24 స్థానాలు మాత్రమే బీసీలకు దక్కాయి. ఆ పార్టీ కోటాలో ఇంకో 16 స్థానాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. జనసేన పోటీ చేసే 21 స్థానాల్లో ఏడుగురు అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించారు. ఇందులో ఒక్క బీసీకే చోటు దక్కింది. మిగిలిన పద్నాలుగులో ఇదే నిష్పత్తి కొనసాగుతుందో, పెరుగుతుందో వేచిచూడాలి. బీజేపీకి కేటాయించిన 10 సీట్ల అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు.

కూటమి తరఫున ఇంకో నలభై సీట్లకు అభ్యర్థులను ఎంపిక చేయవలసి ఉన్నది. ఇందులో 23 స్థానాలను బీసీలకు కేటాయించగలిగితేనే వైసీపీ బీసీ స్కోర్‌ను అది చేరుకోగలుగుతుంది. బ్రహ్మాండం బద్దలైతే తప్ప అది సాధ్యమయ్యే పనికాదు. ముస్లిం మైనారిటీలకు వైసీపీ 7 అసెంబ్లీ సీట్లను కేటాయించింది. కూటమి తరఫున ఇప్పటికి ముగ్గురే ఎంపికయ్యారు. మిగిలిన 40లో నాలుగు స్థానాలు దక్కే అవకాశాలు మృగ్యం. ఏకంగా 11 లోక్‌సభ స్థానాలకు బీసీ అభ్యర్థులనే వైసీపీ ఎంపిక చేసింది. ఈ రికార్డును అందుకోవడం కూడా సాధ్యమయ్యే పని కాదు.

కూటమి కట్టిన తర్వాత ప్రచారాన్ని పరుగెత్తించగల ఒక శుభ శకునం కోసం బాబు ఎదురుచూస్తున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తాడేపల్లిగూడెం సభ అట్టర్‌ఫ్లాప్ కావడంతో తెలుగుదేశం శిబిరం డీలా పడిపోయింది. ఇప్పుడు ప్రధానమంత్రి పేరుతోనైనా చిలకలూరిపేట సభ సక్సెస్ చేయాలని ఆ పార్టీ శ్రేణులు చెమటోడ్చుతున్నాయి. మొత్తం 175 నియోజక వర్గాల నుంచి జనసమీకరణ చేస్తున్నారు. 'సిద్ధం' పేరిట వైసీపీ నిర్వహించిన నాలుగు ప్రాంతీయ సభలు చరిత్ర సృష్టించడం టీడీపీ కూటమికి పెనుసవాల్‌గా మారింది. ఒక్కో సభకు యాభై కంటే తక్కువ నియోజకవర్గాల నుంచే అభిమానుల సమీకరణ జరిగింది. మొదటి రెండు సభలు ఐదు లక్షల మార్కును దాటితే, చివరి రెండు సభలు పది లక్షల మార్కును దాటాయి. జాతీయ స్థాయిలోనే ఇదొక రికార్డు. రాష్ట్రవ్యాప్త సమీకరణ చేస్తే తప్ప గతంలో ఎన్నడూ కూడా ఐదు లక్షల పైచిలుకు జనసమీకరణ జరగలేదు.

ఇప్పుడు ప్రధాని సభ టీడీపీ కూటమికి జీవన్మరణ సమస్యగా మారింది. అందుకే రాష్ట్రవ్యాప్త సమీకరణకు టార్గెట్లు పెట్టారు. రెండు మూడు లక్షలమంది హాజరైనా సరే యెల్లో మీడియా సహకారంతో సభ విజయవంతమైనట్టు ప్రకటించుకోవచ్చని ప్రయాసపడుతున్నారు. నరేంద్రమోదీ రూపంలో ఓ శుభశకునం కోసం ఎదురుచూస్తున్న కూటమికి అమిత్ షా రూపంలో అపశకునం ఎదురైంది. అది కూడా సరిగ్గా ఎన్నికల ప్రకటనకు ఒకరోజు ముందు! శుక్రవారం నాడు ఢిల్లీలో జరిగిన 'ఇండియా టుడే' కాన్‌క్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. 'ప్రధానిని టెర్రరిస్టని విమర్శించిన చంద్రబాబుతో మీరెలా పొత్తుపెట్టుకున్నార'న్న ప్రశ్నకు అమిత్ షా బదులిచ్చారు. 'అలా అని ఆయనే ఎన్డీయే నుంచి వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు బుద్ధొచ్చింది. మళ్లీ మా దగ్గరకు వచ్చాడు' అనగానే అక్కడున్న అతిథులందరూ పడిపడి నవ్వడం కనిపించింది. ఢిల్లీ కేంద్రంగా చంద్రబాబు పరువుపై పంచనామా జరిగింది.

ఇదే కాన్‌క్లేవ్‌లో జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తావన వచ్చినప్పుడు అమిత్ షా హుందాగా మాట్లాడారు. ఒక వ్యక్తి ఇతరుల నుంచి గౌరవాన్ని పొందాలంటే ఆ వ్యక్తికి నిబద్ధత, క్యారెక్టర్ ఎంత ముఖ్యమో ఈ ఘటన ఎత్తిచూపింది. 'పార్లమెంట్‌లో కొన్ని బిల్లులకు వైసీపీ మద్దతు ఇచ్చింది కదా... మరి ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకోలేద'ని అమిత్ షాను యాంకర్ ప్రశ్నించారు. ''మేం పెట్టిన ప్రతి బిల్లుకూ ఆ పార్టీ మద్దతు ఇవ్వలేదు. కొన్నిటికి మాత్రమే ఇచ్చింది. అది కూడా ఆ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటేనే ఇచ్చింది తప్ప బీజేపీ కోసం కాద''ని అమిత్ షా చెప్పారు. అమిత్ షా మాటల సారాంశాన్ని విడమర్చి చెప్పుకుంటే చంద్రబాబు, జగన్‌మోహన్ రెడ్డిల వ్యక్తిత్వం మధ్యన ఉన్న తేడా స్పష్టంగా అర్థమవుతుంది.

చంద్రబాబుకు సిద్ధాంతాలతో, రాద్ధాంతాలతో సంబంధం లేదు. అవకాశవాది! అవసరం ఉంటే వస్తాడు. లేకపోతే వెళ్లిపోతాడని అమిత్ షా భావన. జగన్‌మోహన్ రెడ్డికి సైద్ధాంతిక నిబద్ధత ఉన్నది. ఆ పార్టీ విధానాలకు అనుగుణమైతే మద్దతు ఇస్తారు. లేకపోతే లేదు. సిద్ధాంతపరంగా ఆయన పార్టీకీ, మాకూ పొత్తు పొసగదని కూడా ఆయన పరోక్షంగా చెప్పినట్టు! మనం సినిమాల్లో చూస్తూ వుంటాం, విలన్ డెన్‌లో ఉండే విదూషక క్యారెక్టర్‌కు ఆ డెన్‌లోనే ఏపాటి గౌరవం ఉంటుందో! చంద్రబాబు పరిస్థితి కూడా అంతే! ఎన్డీఏ కూటమిలో చేరినా, కూటమి సభ్యుల దృష్టిలో ఆయనో విదూషకుడు, అసందర్భ ప్రేలాపి, అవకాశవాది.

> ఇప్పుడు ప్రధాని సభ టీడీపీ కూటమికి జీవన్మరణ సమస్యగా మారింది. అందుకే రాష్ట్రవ్యాప్త సమీకరణకు టార్గెట్లు పెట్టారు. రెండు మూడు లక్షల మంది హాజరైనా సరే యెల్లో మీడియా సహకారంతో సభ విజయవంతమైనట్టు ప్రకటించుకోవచ్చని ప్రయాసపడుతున్నారు. నరేంద్రమోదీ రూపంలో ఓ శుభశకునం కోసం ఎదురుచూస్తున్న కూటమికి అమిత్ షా రూపంలో అపశకునం ఎదురైంది. అది కూడా సరిగ్గా ఎన్నికల ప్రకటనకు ఒకరోజు ముందు! శుక్రవారం నాడు ఢిల్లీలో జరిగిన 'ఇండియా టుడే' కాన్‌క్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. 'ప్రధానిని టెర్రరిస్టని విమర్శించిన చంద్రబాబుతో మీరెలా పొత్తుపెట్టుకున్నార'న్న ప్రశ్నకు అమిత్ షా బదులిచ్చారు. 'అలా అని ఆయనే ఎన్డీయే నుంచి వెళ్లిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు బుద్ధొచ్చింది. మళ్లీ మా దగ్గరకు వచ్చాడు' అనగానే అక్కడున్న అతిథులందరూ పడిపడి నవ్వడం కనిపించింది. ఢిల్లీ కేంద్రంగా చంద్రబాబు పరువుపై పంచనామా జరిగింది. ఇదే కాన్‌క్లేవ్‌లో జగన్‌మోహన్ రెడ్డి ప్రస్తావన వచ్చినప్పుడు అమిత్ షా హుందాగా మాట్లాడారు. ఒక వ్యక్తి ఇతరుల నుంచి గౌరవాన్ని పొందాలంటే ఆ వ్యక్తికి నిబద్ధత, క్యారెక్టర్ ఎంత ముఖ్యమో ఈ ఘటన ఎత్తిచూపింది.

అవకాశవాదంతో అటూ ఇటూ తిరిగినా, బీజేపీ ప్రవచించే పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనాతో చంద్రబాబుకు కెమిస్ట్రీ బాగానే కుదురుతుంది. ఈ నమూనా వ్యవస్థలో అధికారంలో ఉన్నవాడు పెత్తందారీ శక్తుల భజంత్రీగా మారితే భారీగా వెనకేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ వెసులుబాటును పద్నాలుగేళ్లపాటు బాబు బాగానే ఒడిసిపట్టుకున్నాడు. కొద్దిమంది పెట్టుబడిదారుల అభివృద్ధే దేశాభివృద్ధిగా, వారి పెరుగుదలే దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలగా పరిగణించే బీజేపీ శిబిరమే చంద్రబాబుకు సహజ ఆవాసం.

అందుకే మూడుసార్లు విడాకులు తీసుకున్నా మళ్లీ నాలుగోసారి అదే పార్టీని మనువాడేందుకు ఆయన ఏమాత్రం సిగ్గుపడలేదు. పైగా వాజ్‌పేయి కార్గిల్ ఊపుమీద ఉన్నప్పుడు, మోదీ గుజరాత్ మోడల్ ఊపుమీద ఉన్నప్పుడు వారి గాలితో గెలిచిన అనుభవం బాబుది. ప్రత్యామ్నాయ రాజకీయ కూటమి బలహీనంగా కన్పిస్తున్నందువల్ల మళ్లీ మోదీ గాలివాటు బాబుకు అవసరమైంది. అన్నిటినీ మించి తరుముకొస్తున్న అవినీతి కేసుల నుంచి రాబోయే కేంద్ర ప్రభుత్వం ఆయన్ను కాపాడాలి. ఆ రాబోయే ప్రభుత్వం మోదీ సర్కారేనని బాబు నమ్ముతున్నారు.

దేశంలో చాలామందికి బాబుకున్న అభిప్రాయమే ఉండవచ్చు. ప్రతిపక్ష శిబిరం బాగా బలహీనంగా కనిపించడం అందుకు ఒక కారణం కావచ్చు. స్వతంత్ర మీడియా సంపూర్ణంగా అంతర్ధానం కావడం మరో కారణం కావచ్చు. ఈ కారణాల వల్ల, దేశానికి అన్నంపెట్టే రైతు తన పంటకు చట్టబద్ధమైన మద్దతు ధర కావాలని ఎలుగెత్తడం మనకు న్యాయమైన కోర్కెగా కనిపించడం లేదు. రోజురోజుకూ వేలాదిమంది యువకులు నిరుద్యోగ సైన్యంలో చేరిపోతున్నా మన కళ్లకు వికసిత భారత విశ్వరూపమే కనిపిస్తున్నది. తరతరాలుగా ఈ నేలపైనే పుట్టి ఈ నేలపైనే శ్వాసిస్తున్న కోట్లాదిమంది 'మైనారిటీ' ముద్రకు భయపడి వణికిపోతుంటే విజయోద్వేగంతో మన హృదయాలు ఉప్పొంగుతున్నవి.

కనుక చాలామంది మళ్లీ మోదీయే గెలుస్తాడని అనుకుంటే అనుకోవచ్చు. వారికా స్వేచ్ఛ ఉన్నది. మన బాబు కూడా ఆ గుంపులోని గోవిందుడే! ఉత్తరాది మోదీ గాలి అంతో ఇంతో దండకారణ్యాన్ని దాటుకుని రాకపోతుందా, తనను కరుణించకపోతుందా అనే ఆశ ఆయనలో మిణుకుమిణుకుమంటూ ఉండవచ్చు. కానీ తూరుపు కనుమలది తలలు వంచే నైజం కాదు. ఉత్తరాదిలో లేనిదీ... ఏపీలో ఉన్నదీ ఒక ప్రత్యామ్నాయ కార్యక్రమం. పేదల సాధికారతే తారకమంత్రంగా సాగుతున్న ప్రభుత్వ ప్రాయోజిత విప్లవోద్యమం. భారత రాజ్యాంగ స్ఫూర్తిని తు.చ. తప్పకుండా అమలుచేస్తూ, ఆ రాజ్యాంగ కర్తను నగరం నడిబొడ్డున విశ్వరూపంతో నిలబెట్టిన రాష్ట్రమిది. ఆ భారత రాజ్యాంగాన్ని మార్చాలంటే కేంద్రానికి పెద్ద ఎత్తున సీట్లు కావాలి. అందుకు కూటములు కావాలి. రాజ్యాంగ రక్షణ కవచంతో సాధికారత సంతరించుకుంటున్న ప్రజలు ఈ ప్రయత్నాలను ఓడిస్తారు. ఆ కూటములనూ ఓడిస్తారు.

> మూడుసార్లు విడాకులు తీసుకున్నా మళ్లీ నాలుగోసారి అదే పార్టీని మనువాడేందుకు చంద్రబాబు ఏమాత్రం సిగ్గుపడలేదు. పైగా వాజ్‌పేయి కార్గిల్ ఊపుమీద ఉన్నప్పుడు, మోదీ గుజరాత్ మోడల్ ఊపుమీద ఉన్నప్పుడు వారి గాలితో గెలిచిన అనుభవం బాబుది. ప్రత్యామ్నాయ రాజకీయ కూటమి బలహీనంగా కన్పిస్తున్నందువల్ల మళ్లీ మోదీ గాలివాటు బాబుకు అవసరమైంది. అన్నిటినీ మించి తరుముకొస్తున్న అవినీతి కేసుల నుంచి రాబోయే కేంద్ర ప్రభుత్వం ఆయన్ను కాపాడాలి. ఆ రాబోయే ప్రభుత్వం మోదీ సర్కారేనని బాబు నమ్ముతున్నారు.
>
> దేశంలో చాలామందికి బాబుకున్న అభిప్రాయమే ఉండవచ్చు. ప్రతిపక్ష శిబిరం బాగా బలహీనంగా కనిపించడం అందుకు ఒక కారణం కావచ్చు. స్వతంత్ర మీడియా సంపూర్ణంగా అంతర్ధానం కావడం మరో కారణం కావచ్చు. ఈ కారణాల వల్ల, దేశానికి అన్నంపెట్టే రైతు తన పంటకు చట్టబద్ధమైన మద్దతు ధర కావాలని ఎలుగెత్తడం మనకు న్యాయమైన కోర్కెగా కనిపించడం లేదు. రోజురోజుకూ వేలాదిమంది యువకులు నిరుద్యోగ సైన్యంలో చేరిపోతున్నా మన కళ్లకు వికసిత భారత విశ్వరూపమే కనిపిస్తున్నది. తరతరాలుగా ఈ నేలపైనే పుట్టి ఈ నేలపైనే శ్వాసిస్తున్న కోట్లాదిమంది 'మైనారిటీ' ముద్రకు భయపడి వణికిపోతుంటే విజయోద్వేగంతో మన హృదయాలు ఉప్పొంగుతున్నవి.

భారతదేశ ఉజ్వల భవిష్యత్తును గానం చేసిన విశ్వకవి రవీంద్రుని కవిత అందరికీ తెలిసిందే. ''ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మనుషులు తలెత్తుకుని తిరుగుతారో, ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా ఉంటుందో, ఎక్కడ సంకుచిత భావాలతో సమాజం ముక్కలుగా విడిపోదో... ఓ తండ్రీ! అటువంటి స్వర్గసీమకు నా దేశాన్ని తీసుకుని వెళ్లు''. కవీంద్రుని కలను నిజం చేసే శక్తి మన రాజ్యాంగానికి ఉన్నది. అటువంటి రాజ్యాంగాన్ని మార్చి అసమానతలకు, భయం బతుకులకు బాటలు వేసే ప్రయత్నాలను ఇక్కడి ప్రజలు సహించే పరిస్థితి ఉండదు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలుకు మార్గదర్శకాలను విడుదల చేసిన నేపథ్యంలో రాజ్యాంగ మార్పుల చర్చ మళ్లీ ముందుకొచ్చింది. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్నే మార్చే సవరణలు చెల్లబోవని గతంలోనే సుప్రీంకోర్టు చాటి చెప్పింది. ప్రస్తుత చట్టం (సీఏఏ) పౌరసత్వానికి మత ప్రాతిపదికను రుద్దుతున్నదని విమర్శకులు గట్టిగా భావిస్తున్నారు. ఇది రాజ్యాంగ లౌకిక స్వభావానికి విరుద్ధం కనుక చెల్లదని వారి వాదన. ఈ వ్యాజ్యం సుప్రీంకోర్టు విచారణకు రాబోతున్నది.

ఒకవేళ న్యాయస్థానం కొట్టివేస్తే భారీ మెజారిటీతో వచ్చే ప్రభుత్వం కొత్త రాజ్యాంగాన్ని ముందుకు తేబోతున్నదని విమర్శకులు అనుమానిస్తున్నారు. మన దేశంలోనే కాదు, ప్రపంచమంతటా దీనిపై విస్తృతమైన చర్చ జరుగుతున్నది. ఇంత గంభీరమైన అంశంపై నాలుగోసారి బీజేపీతో జతకట్టిన చంద్రబాబు ఎంత సింపుల్‌గా సమాధానం చెబుతున్నారో చూడండి. ''ఏ దేశానికి వెళ్లినా సిటిజన్‌షిప్ అనేది పారదర్శకంగా ఉంటుంది. అక్కడి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాల''ని తేల్చేశారు. కానీ, మత ప్రాతిపదిక అవసరమా అనే కీలక విషయం జోలికి వెళ్లలేదు. పోనీ, ఈ ప్రాతిపదిక చట్టంలో చెప్పినట్టు మూడు దేశాలకూ, నిర్ణీత కాలానికే పరిమితం కావాలి. అంతకు మించి అనుమతించేది లేదని చెప్పినా అదొక లెక్క. కానీ మన నాయకుడు బ్లాంక్ చెక్ ఇచ్చేశాడు. అంతే మరి! విలన్ డెన్‌లో చేరిన విదూషకుల పరిస్థితి ఇలాగే ఉంటుంది.

vardhelli1959@gmail.com

ఎం.కె. స్టాలిన్ (తమిళనాడు సీఎం) రాయని డైరీ

మాధవ్ శింగరాజు

దేశం మోయలేని సమస్య.. 'దేశభక్తి'!

జనాభా పెరిగితే తగ్గించుకోవచ్చు, ఆహారం తగ్గితే పండించుకోవచ్చు, శత్రువు పేట్రేగితే శతఘ్నులతో గర్జించవచ్చు. ధరలు మిన్నంటితే కడుపులోకి కాళ్లు ముడుచుకోవచ్చు, నిరుద్యోగం కన్నురిమితే తల తాకట్టు పెట్టొచ్చు, ఎలాగైనా బతికేయొచ్చు.

కానీ దేశభక్తి పెచ్చరిల్లితే ఏమీ చేయలేం. చేసే ప్రయత్నం చేసినా అది దేశద్రోహం అవుతుంది. అప్పుడు శ్రీ నరేంద్ర మోదీ నర నారాయణుల అంశతో సహస్ర దేశద్రోహ కవచాలను ఛేదించటానికి ఢిల్లీ నుంచి సుడిగాలి పర్యటనలకు బయలుదేరి వస్తారు. కోయంబత్తూరులో, కన్యాకుమారిలో రోడ్డు షోలు నిర్వహిస్తారు.

"దేశద్రోహి అయిన మీ ముఖ్యమంత్రితో జాగ్రత్త" అని ప్రజల్ని హెచ్చరించి వెళతారు. ఆ వచ్చి వెళ్లటం ఎన్నికల ప్రచారంలా ఉండదు. తనవి కాని రాష్ట్రాలకు గొప్ప ఔదార్యంతో తన



దేదో దోచి పెట్టటానికే వచ్చినట్లుంటుంది!

దేశాన్ని మనం శ్రీ నరేంద్రమోదీ చూపించిన దిక్కునే చూడాలి. నక్షత్రం కనిపించిందా మనం దేశభక్తులం. "అబ్బే... కనిపించడం లేదు." అన్నామా మనం దేశద్రోహులం. విభజించి చూడటం ఆయన దేశభక్తి. విభజన తగదనటం మన దేశద్రోహం!

దేశభక్త ప్రధానికి కశ్మీర్, కన్యాకుమారి ఒకేలా కనిపిస్తాయి. కశ్మీర్‌ని, కన్యాకుమారిని ఒకేలా వారు అభివృద్ధి చేయాలనుకుంటారు.

"కన్యాకుమారిలో అంతా బాగుంది కదా! బాగున్న దానిని మళ్లీ బాగు చేసే శ్రమ మీకెందుకు?" అంటే ఊరుకోరు.

"నాకు కాక వేరెవరికి?" అంటారు! "నేను కాక మరెవరు?" అంటారు!

"అలాగైతే మాకు రావలసింది మాకు ఇచ్చేస్తే సరిపోతుంది కదా.." అంటే...

"మాకు, మేము ఏంటి?! దేశాన్ని కశ్మీర్‌గా, కన్యాకుమారిగా విడగొడతారా? దేశద్రోహులు మీరు!" అంటారు.

1991లో కన్యాకుమారి నుంచి కశ్మీర్‌కు 'ఏక్తా యాత్ర' చేశానని, ఇప్పుడు కశ్మీర్ నుంచే డైరెక్టుగా కన్యాకుమారి వచ్చానని చెప్పుకుంటున్న మోదీకి... కశ్మీర్ ఎటువైపో, కన్యాకుమారి ఏవైపో తెలియదా?

డీఎంకే నాయకులు దేశభక్తులు కారంటున్నారు మోదీ! కేంద్రానికి తమిళనాడు నుంచే ఎక్కువ వసూళ్లు వెళుతున్నాయి. అదేమిటి మరి? దేశభక్తి కాదా?

కేంద్రం నుంచి తమిళనాడుకు తిరిగి ఏమీ రాకపోయినా... మోదీని కన్యాకుమారి వరకు రానిస్తున్నాం. అది దేశభక్తి కాదా?

ఇండో–పాక్ యుద్ధానికి రాష్ట్రాలన్నీ కలిసి 25 కోట్ల విరాళం ఇస్తే ఒక్క తమిళనాడే ఆరు కోట్లు ఇచ్చింది. అది దేశభక్తి కాదా?!

కార్గిల్ యుద్ధానికి తమిళనాడు 50 కోట్ల రూపాయలను దేశ ప్రధాని వాజ్ పేయికి విరాళంగా ఇచ్చింది. అది దేశభక్తి కాదా?!

ఆ రెండు యుద్ధాలలో తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎం. కరుణానిధి డీఎంకే నాయకుడు కారా?

గుజరాత్‌లో వరదలు వస్తే ఒక్క గెంతులో వెళ్లి ఒక్కరోజులో నిధుల గేట్లు తెరిచిన మోదీ... తమిళనాడుకు వరదలొస్తే కనీసం రానన్నా వచ్చారా? చూశారా? ఇప్పుడొచ్చి "స్టాలిన్‌కి దేశభక్తి లేదు", "డీఎంకే నాయకులంతా విభజన శక్తులు" అని అంటున్నారు!!

దేశభక్తి ఉండటం లేకపోవటం కాదు దేశానికి సమస్య. దేశభక్తులు కాని వాళ్లను నిందిస్తున్నవారే సమస్య.

మోదీ అనే మహా దేశభక్తుడితో సమస్యేమిటంటే... ఆయన తనను తను భక్తుడు అనుకోరు! తనకై తానొక సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశం అనుకుంటారు!! తన పట్ల దేశమే భక్తితో ఉండాలనుకుంటారు. లేకుంటే – "మమ్మల్ని గెలిపించండి" అని చేతులు జోడించి అడుగుతారు కానీ, "దేశాన్ని గెలిపించండి" అని విజ్ఞాపనగా ఆజ్ఞాపిస్తారా?!

అంత ఎత్తు ఎలా అయ్యాయి?

విశ్లేషణ



కె.బి. గోపాలం

హిమాలయాలు ప్రపంచంలోనే ఎత్తైన కొండలని అందరికీ తెలుసు. అందులోని ఎవరెస్టు శిఖరం ప్రపంచంలోనే ఎత్తైనదని అందరూ అనుకుంటారు. అది నిజమా, కాదా అన్న చర్చ ఇప్పుడు మనకు అప్రస్తుతం. ఇంతకు హిమాలయాలు అంత ఎత్తుకు ఏ రకంగా ఎదిగాయి అన్న ప్రశ్నకు కూడా చాలా రోజులుగా ఒక జవాబు ఉంది. అదీ నిజమా, కాదా అన్న సంగతి మామూలు మనుషులకే కాదు పరిశోధకులకు కూడా తెలియదు. అయినా మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. సంగతి ఏమిటంటే ఇప్పటివరకు హిమాలయాలు అంత ఎత్తుకు చేరడానికి గల కారణం గురించి తెలిసిన సంగతులు అంతగా నిజం కాదని!

భూమి ఉపరితలం టెక్టానిక్ ప్లేట్స్ అనే విడిభాగాల రూపంలో ఉంది. ఆ భాగాలు కదులుతూ ఉంటాయి. అలా కదిలే ఒక భాగం వచ్చి తగిలినందుకు హిమాలయాలు అంత ఎత్తుకు ఎగిశాయని అందరూ అనుకుంటున్నారు. హిమాలయాలలో అన్నిటికంటే ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ ప్రస్తుతం 8,849 మీటర్ల ఎత్తు ఉన్నది.

కొత్తగా జరిగిన పరిశోధనల ప్రకారం, హిమాలయాలు కానీ, అందులోని ఎవరెస్టు కానీ అంత ఎత్తుకు చేరడానికి టెక్టానిక్ ప్లేట్లు ఒకదాన్ని ఒకటి గుద్దుకోవడం కారణం కానే కాదనీ, అంతకుముందే అవి దాదాపు అంత ఎత్తుగా ఉన్నాయనీ తెలిసింది. ప్లేట్‌లు గుద్దుకున్నందుకు హిమాలయాల ఎత్తు పెరగడం నిజమే, కానీ అప్పటికే అవి ఎంతో ఎత్తుగా ఉన్నాయి, అందుకు కారణం ఏమిటి అన్నది ఎవరికీ తెలియదంటున్నారు పరిశోధకులు. ఒక ఖండం ముక్క వచ్చి ఇంకొక ఖండం ముక్కకు తగిలితేనే ఇటువంటి మార్పులు కలుగుతాయని చాలాకాలం వరకు పరిశోధకులు అనుకున్నారు. అప్పుడు మాత్రమే రెండు ముక్కలు తగిలిన ప్రాంతం మరీ ఎత్తుకు చేరుకుంటుందని కూడా అనుకున్నారు.

యూఎస్‌లోని 'బ్రౌన్ విశ్వవిద్యాలయం'లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న డేనియల్ ఇబారా బృందం వారు ఈ మధ్యన ఈ అంశాన్ని గురించి ఒక వైజ్ఞానిక పత్రాన్ని వెలువరించారు. 'నేచర్ జియోసైన్సెస్' అనే ప్రఖ్యాత వైజ్ఞానిక పత్రికలో ఆ పత్రం ప్రచురించబడింది. ఈ పత్రం కారణంగా ఆ



రంగంలోనే కొత్త మలుపులు వచ్చాయనీ, పరిశోధన మరొక మార్గంలో సాగుతుందనీ ప్రపంచమంతటా నిపుణులు అంటున్నారు. అమెరికా విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకుల బృందానికి చైనాలోని 'యూనివర్సిటీ ఆఫ్ జియో సైన్సెస్' వారు కూడా ఈ పరిశోధనలో సహకరించారు. 'సెడిమెంటరీ శిలల' నిర్మాణాల ఎత్తు గతంలో ఉండిన తీరు గురించి పరీక్షించడానికి వీరంతా కలిసి ఒక కొత్త పద్ధతిని రూపొందించారు. అంగారక శిలలను పరిశీలించడంలో వాడుతున్న ఒక పద్ధతిని ఈ పరిశోధకులు ఇక్కడ కొత్తగా ప్రవేశపెట్టారు. హిమాలయాలలోని శిలల్లో ఉన్న ఐసోటోపుల కొలతలు తీసి వాటి ప్రకారం శిలల కాలం ఎప్పటిది అని వారు నిర్ణయించారు. ఐసోటోపులు అంటే ఒకే రసాయనం తాలూకు వేరు వేరు రకాలు.

ఈ పద్ధతి గురించి మరింత చెబితే అది చాలా సాంకేతికంగా ఉండవచ్చు. కొండకు వెచ్చని గాలి తగిలి అది పైకి లేచి కొండకు ఆవలి భాగంలోకి ప్రవేశించి చల్లబడుతుంది. అప్పుడది వర్షం గానూ, మంచు గానూ కిందకు రాలుతుంది. గాలి పైకి వెళ్ళిన కొద్దీ అందులోని రసాయనాల తీరు మారుతుంది. ఎక్కువ న్యూట్రాన్లు గల ఆక్సిజన్ వంటి రసాయనాలు, అంటే ఐసోటోపులు బరువుగా ఉండి, మేఘాల నుంచి ముందే కిందకు జారుతాయి. ఇక తేలిక ఐసోటోపులు కొండపై కొమ్ము మీద ఆ తరువాత వచ్చి రాలుతాయి. మూడు సంవత్సరాల పాటు ఈ ఐసోటోపులను పరిశీలించిన తరువాత టెక్టానిక్ ప్లేట్ అంచులో ఉన్న హిమాలయ పర్వతాలు అప్పటికే 3,500 మీటర్ల కన్నా ఎత్తు లేదా ఇంచుమించు అంత ఎత్తులో ఉన్నాయని గమనించారు. అంటే ప్రస్తుతం ఉన్న ఎత్తులో ఇది 60 శాతం కన్నా ఎక్కువన్నమాట.

ఈ రకంగా చూస్తే హిమాలయాల చుట్టుపక్కల గల పాతకాలపు వాతావరణ వివరాలు మరొకసారి పరిశీలించవలసిన అవసరం ఉన్నట్టు పరిశోధకులు భావిస్తున్నారు. దక్షిణ టిబెట్‌లోని ప్రాచీన కాలపు శీతోష్ణస్థితి గురించి కొత్త సిద్ధాంతాలు ఈ రకంగా అందుబాటులోకి రానున్నాయి.

ఇదే పద్ధతిలో ఆండీస్, సియెరా నెవాడా పర్వతశ్రేణులనూ, అక్కడి ప్రాచీన వాతావరణ పరిస్థితులనూ మరొకసారి విశ్లేషించే అవకాశం కూడా ఉంది. గతంలోని శీతోష్ణస్థితులను గురించి ఉన్న సిద్ధాంతాల తీరు మారనుందనీ, ఆ యా ప్రాంతాలలోని గత కాలపు శీతోష్ణస్థితులను గురించిన సిద్ధాంతాలూ, ఆలోచనలూ కొత్తదారి పట్టే పద్ధతి కనబడుతున్నదనీ, అక్కడి జీవవైవిధ్యం గురించి కూడా అవగాహనలు మారుతాయనీ అంటారు ఇబారా.

కొన్ని విషయాలు తెలుసుకున్నందుకు తక్షణం ఏ ప్రయోజనం ఉండకపోవచ్చు. కానీ ప్రపంచం, దాని గురించి అవగాహన కలిగించే సైన్సు క్రమంగా మారుతున్నాయని అర్థం కావడం మాత్రం అసలైన నిజం!

వ్యాసకర్త సైన్స్ రచయిత

మన ఆలోచనే...

అరణ్యవాసంలో ఉన్న పంచపాండవుల యోగ క్షేమాలు తెలుసుకోవడానికి వెళ్లాడు కృష్ణుడు. వారితో ఒక రాత్రి గడిపాడు. పాండవులు వంతుల వారీగా గంటకొకరు చొప్పున తామున్న కుటీరాన్ని ఆ రాత్రి కాపలా కాయసాగారు. ఒకరు కాపలా కాసేటప్పుడు మిగిలినవారు నిద్రిస్తున్నారు. అయితే వీరిలో ప్రతి ఒక్కరికీ ఒక భూతం కనిపించింది. అది క్రమంగా తన ఆకారాన్ని పెంచుకోవడం చూశారు. ఒక్కొక్కరూ దానిని హతమార్చడానికి ప్రయత్నించారు. కానీ ఎవరూ దాన్ని కనీసం అక్కడి నుంచి తరమలేకపోయారు. కాపలా కాస్తున్న ధర్మరాజుతో 'నన్నూ కాపలా కాయనివ్వరా బావా' అన్నాడు కృష్ణుడు. అంతట ధర్మరాజు, 'ఈ ప్రపంచాన్నంతా కాపాడేది మీరే కదా! మమ్మల్ని కాపాడేదీ మీరేగా! అటువంటి మీరు కాపలా ఉంటానంటే వద్దని చెప్పడానికి మేమెవరం?' అన్నాడు.



జ్యోతిర్మయం

పాండవుల వంతు ముగిసిన తర్వాత కృష్ణుడు తన వంతుగా కాపలా కాశాడు. అప్పుడు ధర్మరాజు 'కృష్ణా! ఈ అడవిలో పెనుభూతం ఉంది. అది క్రమంగా పెద్దదవుతోంది. అది మీకేమన్నా తలనొప్పిగా మారుతుందేమో అని ఆందోళనగా ఉంది' అన్నాడు. అంతట కృష్ణుడు 'ధర్మా! నీకు నా మీద సందేహం రావచ్చా? అది నీ బలహీనత. నేను నా వంతుగా కాపలా కాస్తాను' అన్నాడు. అర్ధరాత్రి దాటింది. ఓ గంటపాటు కృష్ణుడు కాపలా కాసిన తర్వాత అర్జునుడు వచ్చాడు. 'బావా కృష్ణా! నువ్వు ఆ భూతాన్ని లేకుండా చేసేశావే' అన్నాడు. అందుకు కృష్ణుడు 'అర్జునా, నేను ఏ భూతాన్నీ, పిశాచాన్నీ నాశనం చేయలేదు. నా కంటికి అలా ఏదీ కనిపించలేదు. ఏదైనా మనం చూసే తీరులో ఉంటుంది. మనలో ఏ ఆలోచనలో ఉంటే ఆ దృశ్యం మదిలో మెదులుతుంది. అదే దర్శనమిస్తుంది. అది ద్వేషమైనా కావచ్చు. కోపమైనా కావచ్చు. ఆనందమైనా కావచ్చు. ద్వేషమనేది లేకుండా ప్రేమతో మనసును నింపితే, మన ముందు ప్రేమే కనిపిస్తుంది. భూతం కనిపించదు' అన్నాడు. ఇది అర్థమైతే అందరూ ఆనందంగా జీవించవచ్చు అన్నాడు. మన ఆలోచనలే మనకు కనిపించే భూతాలు!

– యామిజాల జగదీశ్

వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు (లోక్‌సభ నియోజకవర్గాల వారీగా)

1 శ్రీకాకుళం(ఎంపీ)	పేరాడ తిలక్	కళింగ(బీసీ)
ఇచ్ఛాపురం	పిరియా విజయ	సూర్యబలిజ(బీసీ)
పలాస	డాక్టర్ సీదిరి అప్పలరాజు	జాలరి(బీసీ)
టెక్కలి	దువ్వాడ శ్రీనివాస్	కాళింగ(బీసీ)
పాతపట్నం	రెడ్డి శాంతి	తూర్పుకాపు(బీసీ)
శ్రీకాకుళం	ధర్మాన ప్రసాదరావు	పొలినాటి వెలమ(బీసీ)
ఆమదాలవలస	తమ్మినేని సీతారాం	కాళింగ(బీసీ)
నరసన్నపేట	ధర్మాన కృష్ణదాస్	పొలినాటి వెలమ(బీసీ)
2. విజయనగరం(ఎంపీ)	బెల్లాన చంద్రశేఖర్	తూర్పుకాపు(బీసీ)
ఎచ్చెర్ల	గొర్లె కిరణ్‌కుమార్	తూర్పుకాపు(బీసీ)
రాజాం	డాక్టర్ తాలె రాజేష్	మాల(ఎస్సీ)
బొబ్బిలి	శంబంగి వెంకట చిన అప్పలనాయుడు	కొప్పల వెలమ(బీసీ)
చీపురుపల్లి	బొత్స సత్యనారాయణ	తూర్పుకాపు(బీసీ)
గజపతినగరం	బొత్స అప్పలనర్సయ్య	తూర్పుకాపు(బీసీ)
నెల్లిమర్ల	బడ్డుకొండ అప్పలనాయుడు	తూర్పుకాపు(బీసీ)
విజయనగరం	కోలగట్ల వీరభద్రస్వామి	ఆర్యవైశ్య(ఓసీ)
3. విశాఖపట్నం(ఎంపీ)	బొత్స ఝాన్సీలక్ష్మి	తూర్పుకాపు(బీసీ)
ఎస్.కోట	కడుబండి శ్రీనివాసరావు	కొప్పల వెలమ(బీసీ)
భీమిలి	ముత్తంశెట్టి శ్రీనివాస్	కాపు(ఓసీ)
విశాఖ తూర్పు	ఎంవీవీ సత్యనారాయణ	కమ్మ(ఓసీ)
విశాఖ దక్షిణ	వాసుపల్లి గణేష్‌కుమార్	వాడబలిజ(బీసీ)
విశాఖ ఉత్తరం	కేకే రాజు	క్షత్రియ(ఓసీ)
విశాఖ పశ్చిమ	ఆడారి ఆనంద్‌కుమార్	గవర(బీసీ)
గాజువాక	గుడివాడ అమర్‌నాథ్	కాపు(ఓసీ)
4. అనకాపల్లి(ఎంపీ)	-	- (బీసీ)
చోడవరం	కరణం ధర్మశ్రీ	తూర్పుకాపు(బీసీ)
మాడుగుల	బూడి ముత్యాలనాయుడు	కొప్పల వెలమ(బీసీ)
అనకాపల్లి	మలసాల భరత్‌కుమార్	తూర్పుకాపు(బీసీ)
పెందుర్తి	అన్నంరెడ్డి అదీప్‌రాజు	కొప్పల వెలమ(బీసీ)
యలమంచిలి	యూవీ రమణమూర్తిరాజు	క్షత్రియ(ఓసీ)
పాయకరావుపేట	కంబాల జోగులు	మాల(ఎస్సీ)
నర్సీపట్నం	పెట్ల ఉమాశంకర్‌గణేష్	కొప్పల వెలమ(బీసీ)
5. అరకు(ఎంపీ)	చెట్టి తనూజరాణి	వాల్మీకి(ఎస్టీ)
పాలకొండ	విశ్వాసరాయి కళావతి	జాతపు(ఎస్టీ)
కురుపాం	పాముల పుష్పశ్రీవాణి	కొండదొర(ఎస్టీ)
పార్వతీపురం	అలజంగి జోగారావు	మాదిగ(ఎస్సీ)
సాలూరు	పీడిక రాజన్నదొర	జాతపు(ఎస్టీ)
అరకులోయ	రేగం మత్స్యలింగం	కొండదొర(ఎస్టీ)
పాడేరు	మత్స్యరాస విశ్వేశ్వరరాజు	భగత(ఎస్టీ)
రంపచోడవరం	నాగులపల్లి ధనలక్ష్మి	కొండదొర(ఎస్టీ)
6. కాకినాడ(ఎంపీ)	చలమలశెట్టి సునీల్	కాపు(ఓసీ)
తుని	దాడిశెట్టి రాజా	కాపు(ఓసీ)
ప్రత్తిపాడు	వరుపుల సుబ్బారావు	కాపు(ఓసీ)
పిఠాపురం	వంగా గీత	కాపు(ఓసీ)
కాకినాడ రూరల్	కురసాల కన్నబాబు	కాపు(ఓసీ)
పెద్దాపురం	దవులూరి దొరబాబు	కాపు(ఓసీ)
కాకినాడ సిటీ	ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
జగ్గంపేట	తోట నరసింహం	కాపు(ఓసీ)
7. అమలాపురం(ఎంపీ)	రాపాక వరప్రసాద్‌రావు	మాల(ఎస్సీ)
రామచంద్రపురం	పిల్లి సూర్యప్రకాష్	శెట్టిబలిజ(బీసీ)
ముమ్మిడివరం	పొన్నాడ వెంకట సతీష్	అగ్నికులక్షత్రియ(బీసీ)
అమలాపురం	పినిపె విశ్వరూప్	ఎస్సీ(మాల)
రాజోలు	గొల్లపల్లి సూర్యారావు	ఎస్సీ(మాల)
పి.గన్నవరం	విప్పర్తి వేణుగోపాల్	ఎస్సీ(మాల)
కొత్తపేట	చిర్ల జగ్గిరెడ్డి	రెడ్డి(ఓసీ)
మండపేట	తోట త్రిమూర్తులు	కాపు(ఓసీ)
8. రాజమండ్రి(ఎంపీ)	డాక్టర్ గూడూరి శ్రీనివాసులు	శెట్టిబలిజ(బీసీ)
అనపర్తి	డా.సత్తి సూర్యనారాయణరెడ్డి	రెడ్డి(ఓసీ)
రాజానగరం	జక్కంపూడి రాజా	కాపు(ఓసీ)
రాజమండ్రి సిటీ	మార్గాని భరత్‌రామ్	గౌడ(బీసీ)
రాజమండ్రి రూరల్	చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ	శెట్టిబలిజ(బీసీ)
కొవ్వూరు	తలారి వెంకట్రావు	మాల(ఎస్సీ)
నిడదవోలు	గెడ్డం శ్రీనివాసనాయుడు	కాపు(ఓసీ)
గోపాలపురం	తానేటి వనిత	మాదిగ(ఎస్సీ)
9. నర్సాపురం(ఎంపీ)	గూడూరి ఉమాబాల	శెట్టిబలిజ(బీసీ)
ఆచంట	సీహెచ్ శ్రీరంగనాథ్‌రాజు	క్షత్రియ(ఓసీ)
పాలకొల్లు	గుడాల శ్రీహరిగోపాలరావు	శెట్టిబలిజ(బీసీ)
నరసాపురం	ముదునూరి ప్రసాదరాజు	క్షత్రియ(ఓసీ)
భీమవరం	గ్రంధి శ్రీనివాస్	కాపు(ఓసీ)
ఉండి	పీవీఎల్ నరసింహరాజు	క్షత్రియ(ఓసీ)
తణుకు	కారుమూరి నాగేశ్వరరావు	యాదవ(బీసీ)
తాడేపల్లిగూడెం	కొట్టు సత్యనారాయణ	కాపు(ఓసీ)
10. ఏలూరు(ఎంపీ)	కారుమూరి సునీల్ కుమార్	యాదవ(బీసీ)
ఉంగుటూరు	పుప్పాల వాసుబాబు	కాపు(ఓసీ)
దెందులూరు	కొఠారు అబ్బయ్యచౌదరి	కమ్మ(ఓసీ)
ఏలూరు	ఆళ్ల నాని	కాపు(ఓసీ)
పోలవరం	తెల్లం రాజ్యలక్ష్మి	కోయ(ఎస్టీ)
చింతలపూడి	కంభం విజయరాజు	మాల(ఎస్సీ)
నూజివీడు	మేకా వెంకట ప్రతాప అప్పారావు	వెలమ(ఓసీ)
కైకలూరు	దూలం నాగేశ్వరరావు	కాపు(ఓసీ)
11. మచిలీపట్నం(ఎంపీ)	డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు	కాపు(ఓసీ)
గన్నవరం	డా.వల్లభనేని వంశీమోహన్	కమ్మ(ఓసీ)
గుడివాడ	కొడాలి నాని	కమ్మ(ఓసీ)
పెడన	ఉప్పల రాము	గౌడ(బీసీ)
మచిలీపట్నం	పేర్ని కృష్ణమూర్తి(కిట్టు)	కాపు(ఓసీ)
అవనిగడ్డ	సింహాద్రి రమేష్‌బాబు	కాపు(ఓసీ)
పామర్రు	కైలే అనిల్‌కుమార్	మాల(ఎస్సీ)
పెనమలూరు	జోగి రమేష్	గౌడ(బీసీ)
12. విజయవాడ(ఎంపీ)	కేశినేని శ్రీనివాస్(నాని)	కమ్మ(ఓసీ)
తిరువూరు	నల్లగట్ల స్వామిదాస్	మాదిగ(ఎస్సీ)
విజయవాడ వెస్ట్	షేక్ ఆసిఫ్	ముస్లిం
విజయవాడ సెంట్రల్	వెల్లంపల్లి శ్రీనివాసరావు	ఆర్యవైశ్య(ఓసీ)
విజయవాడ తూర్పు	దేవినేని అవినాష్	కమ్మ(ఓసీ)
మైలవరం	సర్నాల తిరుపతిరావు	యాదవ(బీసీ)
నందిగామ	మొండితోక జగన్‌మోహన్‌రావు	మాదిగ(ఎస్సీ)
జగ్గయ్యపేట	సామినేని ఉదయభాను	కాపు(ఓసీ)
13. గుంటూరు(ఎంపీ)	కిలారి వెంకట రోశయ్య	కాపు(ఓసీ)
తాడికొండ	మేకపాటి సుచరిత	మాల(ఎస్సీ)
మంగళగిరి	మురుగుడు లావణ్య	పద్మశాలి(బీసీ)
పొన్నూరు	అంబటి మురళి	కాపు(ఓసీ)
తెనాలి	అన్నాబత్తుని శివకుమార్	కమ్మ(ఓసీ)
ప్రత్తిపాడు	బాలసాని కిరణ్‌కుమార్	మాదిగ(ఎస్సీ)
గుంటూరు పశ్చిమ	విడదల రజిని	ముదిరాజ్(బీసీ)
గుంటూరు తూర్పు	షేక్ నూరి ఫాతిమా	ముస్లిం
14. నర్సారావుపేట(ఎంపీ)	డాక్టర్ పొల్లుబోయిన అనిల్‌కుమార్ యాదవ్	యాదవ(బీసీ)
పెదకూరపాడు	నంబూరి శంకర్‌రావు	కమ్మ(ఓసీ)
చిలకలూరిపేట	కావటి మనోహర్‌నాయుడు	కాపు(ఓసీ)
నరసారావుపేట	డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి	రెడ్డి(ఓసీ)
సత్తెనపల్లె	అంబటి రాంబాబు	కాపు(ఓసీ)
వినుకొండ	బొల్లా బ్రహ్మనాయుడు	కమ్మ(ఓసీ)
గురజాల	కాసు మహేష్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
మాచర్ల	పిన్నెల్లి రామకృష్ణారెడ్డి	రెడ్డి(ఓసీ)
15. బాపట్ల(ఎంపీ)	నందిగం సురేష్‌బాబు	మాదిగ(ఎస్సీ)
వేమూరు	వరికూటి అశోక్‌కుమార్	మాల(ఎస్సీ)
రేపల్లె	డాక్టర్ ఈవూరు గణేష్	గౌడ(బీసీ)
బాపట్ల	కోన రఘుపతి	బ్రాహ్మణ(ఓసీ)
పర్చూరు	ఎడం బాలాజీ	బలిజ(ఓసీ)
అద్దంకి	పాణెం చిన హనిమిరెడ్డి	రెడ్డి(ఓసీ)
చీరాల	కరణం వెంకటేశ్	కమ్మ(ఓసీ)
సంతనూతలపాడు	మేరుగ నాగార్జున	మాల(ఎస్సీ)
16. ఒంగోలు(ఎంపీ)	చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి	రెడ్డి(ఓసీ)
యర్రగొండపాలెం	తాటిపర్తి చంద్రశేఖర్	మాదిగ(ఎస్సీ)
దర్శి	బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
ఒంగోలు	బాలినేని శ్రీనివాసరెడ్డి	రెడ్డి(ఓసీ)
కొండపి	ఆదిమూలపు సురేష్	మాదిగ(ఎస్సీ)
మార్కాపురం	అన్నా రాంబాబు	ఆర్యవైశ్య(ఓసీ)
గిద్దలూరు	కుందురు నాగార్జునరెడ్డి	రెడ్డి(ఓసీ)
కనిగిరి	దద్దాల నారాయణ యాదవ్	యాదవ(బీసీ)
17. నెల్లూరు(ఎంపీ)	వేణుంబాక విజయసాయిరెడ్డి	రెడ్డి(ఓసీ)
కందుకూరు	బుర్రా మధుసూదన్ యాదవ్	యాదవ(బీసీ)
కావలి	రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి	రెడ్డి(ఓసీ)
ఆత్మకూరు	మేకపాటి విక్రమ్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
కోవూరు	నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
నెల్లూరు సిటీ	ఎండీ ఖలీల్ అహ్మద్	ముస్లిం
నెల్లూరు రూరల్	ఆదాల ప్రభాకర్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
ఉదయగిరి	మేకపాటి రాజగోపాల్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
18. తిరుపతి(ఎంపీ)	మద్దిల గురుమూర్తి	మాల(ఎస్సీ)
గూడూరు	మెరిగ మురళీధర్	మాల(ఎస్సీ)
సర్వేపల్లి	కాకాణి గోవర్ధన్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
సూళ్లూరుపేట	కిలివేటి సంజీవయ్య	మాల(ఎస్సీ)
వెంకటగిరి	నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
తిరుపతి	భూమన అభినయ్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
శ్రీకాళహస్తి	బియ్యపు మధుసూదన్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
సత్యవేడు	నూకతోటి రాజేష్	మాల(ఎస్సీ)
19. చిత్తూరు(ఎంపీ)	ఎన్.రెడ్డప్ప	మాల(ఎస్సీ)
చంద్రగిరి	చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
నగరి	ఆర్‌కే రోజా	రెడ్డి(ఓసీ)
గంగాధర నెల్లూరు	కృపాలక్ష్మి	మాల(ఎస్సీ)
చిత్తూరు	ఎం.విజయానందరెడ్డి	రెడ్డి(ఓసీ)
పూతలపట్టు	డాక్టర్ సునీల్ కుమార్	మాల(ఎస్సీ)
పలమనేరు	ఎన్.వెంకటే గౌడ	గౌడ(బీసీ)
కుప్పం	కేజే భరత్	వన్నెకుల క్షత్రియ(బీసీ)
20. రాజంపేట(ఎంపీ)	పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
రాజంపేట	ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి	రెడ్డి(ఓసీ)
కోడూరు	కె.శ్రీనివాసులు	మాల(ఎస్సీ)
రాయచోటి	గడికోట శ్రీకాంత్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
తంబళ్లపల్లె	పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
పీలేరు	చింతల రాంచంద్రారెడ్డి	రెడ్డి(ఓసీ)
మదనపల్లె	నిస్సార్ అహ్మద్	ముస్లిం
పుంగనూరు	పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి	రెడ్డి(ఓసీ)
21. కడప(ఎంపీ)	వైఎస్ అవినాష్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
బద్వేల్(ఎస్సీ)	డాక్టర్ దాసరి సుధ	మాల(ఎస్సీ)
కడప	షేక్ అంజాద్ బాషా	ముస్లిం
పులివెందుల	వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
కమలాపురం	పోచింరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
జమ్మలమడుగు	డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
ప్రొద్దుటూరు	రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
మైదుకూరు	శెట్టిపల్లి రఘురామిరెడ్డి	రెడ్డి(ఓసీ)
22. కర్నూలు(ఎంపీ)	బీవై రామయ్య	బోయ(బీసీ)
కర్నూలు	ఎండీ ఇంతియాజ్	ముస్లిం
పత్తికొండ	కంగాటి శ్రీదేవి	రెడ్డి(ఓసీ)
కోడుమూరు	ఆదిమూలపు సతీష్	మాదిగ(ఎస్సీ)
ఎమ్మిగనూరు	బుట్టా రేణుక	కుర్ని(బీసీ)
మంత్రాలయం	వై.బాలనాగిరెడ్డి	రెడ్డి(ఓసీ)
ఆదోని	వై.సాయిప్రసాద్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
ఆలూరు	బి.విరూపాక్షి	బోయ(బీసీ)
23. నంద్యాల(ఎంపీ)	పోచా బ్రహ్మానందరెడ్డి	రెడ్డి(ఓసీ)
ఆళ్లగడ్డ	గంగుల బ్రిజేంద్రరెడ్డి	రెడ్డి(ఓసీ)
శ్రీశైలం	శిల్పా చక్రపాణిరెడ్డి	రెడ్డి(ఓసీ)
నందికొట్కూరు	డాక్టర్ దారా సుధీర్	మాల(ఎస్సీ)
పాణ్యం	కాటసాని రాంభూపాల్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
నంద్యాల	శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
బనగానపల్లె	కాటసాని రామిరెడ్డి	రెడ్డి(ఓసీ)
డోన్	బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
24.హిందూపురం(ఎంపీ)	జోలదరాసి శాంతి	బోయ(బీసీ)
రాప్తాడు	తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
మడకశిర	ఈర లక్కప్ప	మాదిగ(ఎస్సీ)
హిందూపురం	టీఎన్ దీపిక	కురుబ(బీసీ)
పెనుకొండ	కేవీ ఉషశ్రీ చరణ్	కురుబ(బీసీ)
పుట్టపర్తి	దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి	రెడ్డి(ఓసీ)
ధర్మవరం	కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి	రెడ్డి(ఓసీ)
కదిరి	మక్బూల్ అహ్మద్	ముస్లిం
25.అనంతపురం(ఎంపీ)	మలగుండ్ల శంకరనారాయణ	కురుబ(బీసీ)
రాయదుర్గం	మెట్టు గోవిందరెడ్డి	రెడ్డి(ఓసీ)
ఉరవకొండ	వై.విశ్వేశ్వరరెడ్డి	రెడ్డి(ఓసీ)
గుంతకల్లు	వై.వెంకటరామిరెడ్డి	రెడ్డి(ఓసీ)
తాడిపత్రి	కేతిరెడ్డి పెద్దారెడ్డి	రెడ్డి(ఓసీ)
శింగనమల	మన్నెపాకుల వీరాంజనేయులు	మాదిగ(ఎస్సీ)
అనంతపురం అర్బన్	అనంత వెంకటరామిరెడ్డి	రెడ్డి(ఓసీ)
కల్యాణదుర్గం	తలారి రంగయ్య	బోయ వాల్మీకి(బీసీ)

ఆ ఐదేళ్లూ ఏ మడుగులో దాక్కున్నావు?

ఉద్యమం కోసం ఒక్క సానుభూతి లేఖ అయినా రాశావా?

- ఏ పార్టీలోకి వెళ్లాలనేది చెప్పడానికి మీరెవరు?
- సినిమా వాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- భూస్థాపితం అయిన టీడీపీ గ్రాఫ్ పెంచావు
- పవన్ సినిమాల్లో హీరో అయితే నేను రాజకీయాల్లో హీరోని
- రెండేళ్ల సీఎం పదవి, 70–80 సీట్లయినా అడగాలి కదా..
- కేవలం 21 సీట్లతో ఏం చేద్దామని?
- 30 ఏళ్ల సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఖాయం
- జనసేన అధినేత పవన్‌పై కాపు ఉద్యమ నేత ముద్రగడ ఫైర్



మాట్లాడుతున్న ముద్రగడ పద్మనాభం

సాక్షి ప్రతినిధి, కాకినాడ: చంద్రబాబు ఐదేళ్ల పాలనలో పవన్‌కళ్యాణ్ ఏ మడుగులో దాక్కున్నారని మాజీమంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. తనకు వృద్ధాప్యం వచ్చే సిందనుకున్నప్పుడు ఉద్యమం కోసం ఆయనెందుకు రోడ్డుపైకి రాలేదన్నారు. కాపుల రిజర్వేషన్ కోసం పోరాడుతున్నప్పుడు ఒక్కసారి కూడా పవన్ సానుభూతి లేఖ రాయలేదన్నారు. ఆ ఐదేళ్లూ ఎక్కడున్నారో పవన్ చెప్పాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరి తిరిగి వచ్చిన ముద్రగడ కాకినాడ జిల్లా కిర్లంపూడిలో శనివారం మీడియాతో మాట్లాడారు. కాపు జాతిని, తన కుటుంబాన్ని లాఠీలతో కొట్టినప్పుడు, బూటు కాలితో తన్నినప్పుడు, రోడ్డు మీదకు ఈడ్చినప్పుడు కలుగులో దాక్కున్నారా అని ముద్రగడ పవన్‌ను ప్రశ్నించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

నేను ఏ పార్టీలోకి వెళ్లాలో మీరు చెప్తారా? కాపు ఉద్యమం కోసం పోరాడుతున్న నన్ను, నా కుటుంబాన్ని 14 రోజుల పాటు ఆసుపత్రి పాల్జేసి, చంద్రబాబు చిత్రహింసలకు గురిచేశారు. మా కుటుంబమంతా ఆత్మహత్యే శరణ్యం అనే స్థితిలోకి తీసుకెళ్లాడు. చంద్రబాబు పతనం చూడాలనే అప్పటి నుంచీ మా కుటుంబం ఏ పండుగలూ చేసుకోలేదు. 2019లో ఆయన్ను ప్రజలు సాగనంపడంతో చంద్ర గ్రహణం వీడింది. దేశ చరిత్రలో ఎవ్వరూ చేయనంతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేశారు. ఆయన 30 సంవత్సరాలు సీఎంగా ఉంటారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో గెలుపొందుతుంది. ఇక ముందు కూడా సంక్షేమ పథకాలు అమలుచేయడం ద్వారా నిరుపేదలకు మరింత మేలు చేయాలని కోరుకుంటున్నా.

వైఎస్సార్‌సీపీని గెలిపించడమే నా కోరిక..

సీఎం వైఎస్ జగన్ పిలుపుతో వైఎస్సార్‌సీపీలో చేరడం ఆనందంగా ఉంది. ఎంపీ, ఎమ్మెల్యే సీటు ఆశించకుండా పార్టీకి సేవ చేయడానికి చేరాను. పార్టీని గెలిపించి, మరో 30 ఏళ్లు ముఖ్యమంత్రి పీఠంపై జగన్‌మోహన్‌రెడ్డిని కూర్చోబెట్టాలనేదే నా కోరిక. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ పదవిచ్చినా తీసుకుంటా. నేను ఏ పార్టీలోకి వెళ్లాలనే దానిపై ఎవరి అభిప్రాయం తీసుకోవాల్సిన అవసరంలేదు. పవన్ సినిమాలో హీరో అయితే నేను రాజకీయాల్లో హీరోని. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా వాళ్లను ప్రజలు నమ్మే అవకాశంలేదు. గతంలో ఒక్క ఎన్టీఆర్, తమిళనాడులో ఎంజీఆర్‌లను మాత్రమే నమ్మారు.

పవన్ నన్ను తీవ్రంగా అవమానించారు..

ముఖ్యమంత్రి దగ్గరకు ఎందుకు వెళ్లారు.. మా నాయకుడి వద్దకు ఎందుకు రాలేదని సోషల్ మీడియాలో నాపై విమర్శలు చేస్తున్నారు. సీఎం జగన్ కుటుంబానికి ఒక చరిత్ర ఉంది. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, ముఖ్యమంత్రిగా చేశారు. జగన్ ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఎం జగన్ పార్టీ పెద్దలను తన ఇంటికి పంపించి ఆహ్వానించడంతో తాను సంతోషంగా అంగీకరించి, వైఎస్సార్‌సీపీలో చేరాను. అంతకుముందు.. జనసేన పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్ మా ఇంటికొచ్చి జనవరి 10 దాటిన తరువాత పవన్ వస్తారని చెప్పారు. ఆ సమయంలో వారికి 70–80 సీట్లు, రెండేళ్లు సీఎం పదవి అడగాల్సిందిగా చెప్పాను. ఆ తర్వాత పవన్ రాకుండా నన్ను తీవ్రంగా అవమానించారు. తీరా 21 సీట్లు తీసుకుంటే ఇక నేనెందుకు సాయం చేయడం?

చంద్రబాబుకి బుద్ధొచ్చింది

అందుకే తిరిగి మా వద్దకు వచ్చారు

- ఎన్డీయేలో కలుస్తానని అడిగారు.. దీంతో కలుపుకున్నాం
- ఇండియా టుడే కాంక్లేవ్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయనకు బుద్ధి రావడం వల్లే మళ్లీ బీజేపీ దగ్గరకు వచ్చారని తెలిపారు. న్యూఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో.. 'ప్రధాని మోదీని చంద్రబాబు గతంలో టెర్రరిస్ట్ అన్నారు.. అలాంటి వ్యక్తితో మీరెలా పొత్తు పెట్టుకున్నారు' అని అమిత్‌షాను యాంకర్ ప్రశ్నించారు. దానికి అమిత్‌షా జవాబిస్తూ.. 'ప్రధాని మోదీని చంద్రబాబు టెర్రరిస్ట్ అని ఎన్డీయే నుంచి వెళ్లిపోయారు. మేం ఆయనను వెళ్లమనలేదు.. ఆయనే వెళ్లిపోయారు.. ఎన్నికల్లో ఓడిపోయారు. ఆ తర్వాత బాబుకు బుద్ధొచ్చింది. మళ్లీ మా వద్దకు వచ్చారు. తిరిగి ఎన్డీయేలో కలుస్తానన్నారు. దీంతో ఆయనను కలుపుకున్నాం' అంటూ అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలతో ఇన్ని రోజులుగా బీజేపీయే తమను పిలిచిందని, ఎన్డీయేలో చేరాలని ఆహ్వానం పంపిందంటూ టీడీపీ నేతలు చెప్పిన మాటలు, బీజేపీకి చంద్రబాబు పలు షరతులు పెట్టారని పచ్చ మీడియా చేసిన ప్రచారం అంతా బూటకమని తేలిపోయింది. ఓటమి భయంతోనే చంద్రబాబు బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుని ఎన్డీయేలో చేర్చుకోవాలని ప్రాధేయపడ్డారని స్పష్టమైంది.


కొన్ని బిల్లులకే వైఎస్సార్‌సీపీ మద్దతు

అమిత్ షాకు యాంకర్ మరో ప్రశ్న వేస్తూ.. 'పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ కొన్ని బిల్లులకు మద్దతిచ్చింది కదా..మరి అలాంటప్పుడు ఆ పార్టీతో ఎందుకు పొత్తు పెట్టుకోలేదు. చంద్రబాబుతో ఎందుకు పెట్టుకున్నారు' అని అడిగారు. దీనికి అమిత్ షా సమాధానం చెబుతూ..'బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని బిల్లులకు వైఎస్సార్‌సీపీ మద్దతు ఇవ్వలేదు. కొన్నిటికి మాత్రమే మద్దతు ఇచ్చింది. అది కూడా ఆ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండటం వల్లే తప్ప బీజేపీ కోసం కాదు. పార్లమెంట్‌లో పార్టీల పరంగా నిర్ణయాలు ఉండవు. ఆయా పార్టీలకు సొంత అజెండాలు, సిద్ధాంతాలు ఉంటాయి. వాటికి తగ్గట్టుగానే అంశాన్ని బట్టి అవి నడుచుకుంటాయి' అని స్పష్టం చేశారు.

కోర్టు ఉత్తర్వులకూ తప్పుడు భాష్యం

ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను వక్రీకరించి ప్రచురించిన 'ఈనాడు'

- సర్క్యులేషన్ వివరాలు సీల్డ్ కవర్లో ఇవ్వాలంటూ ఏబీసీకి కోర్టు నోటీసులు
- ఈ నెల 27 వరకూ ఏ తెలుగు దినపత్రిక సర్క్యులేషన్‌నూ వెల్లడించవద్దని ఆదేశం
- తెలుగు దినపత్రికలన్నిటికీ ఈ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టంగా ఉత్తర్వులు
- కానీ 'సాక్షి' వివరాలను మాత్రమే వెల్లడించవద్దన్నట్టుగా 'ఈనాడు' కథనం
- 'ఈనాడు' తప్పుడు కథనంపై నివ్వెరపోతున్న న్యాయ నిపుణులు



సాక్షి– అమరావతి

రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అప్రతిష్ట పాలు చేయడమే లక్ష్యంగా ప్రతి రోజూ తప్పుడు కథనాలు వండివారుస్తున్న ఈనాడు దినపత్రిక, తాజాగా కోర్టు ఉత్తర్వుల విషయంలోనూ అదే వైఖరిని బయటపెట్టుకుంది. కోర్టు ఇవ్వని ఆదేశాలను ఇచ్చినట్లు ప్రచురించి, 'సాక్షి'పై తన అక్కసును మరోసారి వెళ్లగక్కింది. 'సాక్షి' దినపత్రిక సర్క్యులేషన్ వివరాలను వెల్లడించవద్దంటూ ఆడిట్‌బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్‌ను (ఏబీసీ) ఢిల్లీ హైకోర్టు ఆదేశించినట్లుగా తప్పుడు కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాస్తవానికి సర్క్యులేషన్ వివరాలను తనకు సీల్డ్ కవర్లో సమర్పించాలని ఏబీసీని ఆదేశించిన ఢిల్లీ హైకోర్టు... ఈ నెల 27 వరకూ ఏ తెలుగు దినపత్రిక సర్క్యులేషన్ వివరాలనూ వెల్లడి చేయవద్దని స్పష్టంగా తన మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉత్తర్వులు 'ఈనాడు'తో సహా తెలుగు దినపత్రికలన్నింటికీ వర్తిస్తాయి. కానీ 'ఈనాడు' మాత్రం... ఒక్క సాక్షి పత్రిక సర్క్యులేషన్ వివరాలను మాత్రమే వెల్లడించవద్దని ఏబీసీని ఢిల్లీ హైకోర్టు ఆదేశించినట్లుగా కథనాన్ని ప్రచురించటంపై న్యాయ నిపుణులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీని వివరాలు చూస్తే...

విస్తృత సర్క్యులేషన్ ఉన్న ఏదైనా పత్రికను కొనుగోలు చేసుకోవటానికి గ్రామ, వార్డు వలంటీర్లకు, సచివాలయాలకు నెలకు రూ.200 ఆర్థిక సాయం అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉత్తర్వులిచ్చింది. ఆ మేర బడ్జెట్ కేటాయింపులు కూడా చేసింది. ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో ఎక్కడా కూడా ఏ పత్రికను కొనాలన్నది చెప్పలేదు. విస్తృత సర్క్యులేషన్ ఉన్న ఏ పత్రికనైనా కొనుగోలు చేసుకోవచ్చునని వలంటీర్లకు చాయిస్ ఇచ్చింది. అయితే ఈ ఉత్తర్వులను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి, వాటిని రద్దు చేయాలని కోరుతూ ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈనాడు) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అలాగే వలంటీర్లు, సచివాలయాలు ఒకవేళ 'సాక్షి' దినపత్రికను కొనుగోలు చేస్తే ఆ సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా ఆడిట్ బ్యూరో సర్క్యులేషన్‌ను (ఏబీసీ) ఆదేశించడంతో పాటు నిర్దిష్ట కాలాల్లో సాక్షి పత్రికకు ఇచ్చిన సర్క్యులేషన్ సర్టిఫికేషన్‌ను పునస్సమీక్ష చేయాలని కూడా ఏబీసీని ఆదేశించాలంటూ ఉషోదయ డైరెక్టర్ ఐ.వెంకట్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. అంతేకాక ప్రభుత్వ జీవోల అమలును నిలిపేయడంతో పాటు, 2022 జూలై– డిసెంబర్, ఆ తరువాత కాలానికి సాక్షి సర్క్యులేషన్‌ను ఆడిట్ చేయకుండా ఏబీసీని నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలంటూ అనుబంధ వ్యాజ్యాలు దాఖలు చేశారు. సీజే ధర్మాసనం మొదట ఈ అనుబంధ వ్యాజ్యాలపై విచారణ జరిపింది. అటు ఈనాడు, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వాదనలు విన్నది. అనంతరం ఉషోదయ దాఖలు చేసిన అనుబంధ వ్యాజ్యాలను కొట్టేసింది. దీనిపై ఉషోదయ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉత్తర్వులపై స్పెషల్ లీవ్ పిటిషన్లు దాఖలు చేసింది. వీటిపై గత ఏడాది ఏప్రిల్ 17న సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఉషోదయ దాఖలు చేసిన వ్యాజ్యాలను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఉషోద య వ్యాజ్యంపై ఢిల్లీ హైకోర్టు గత ఏడాది జూలై నుంచి విచారణ జరుపుతూ వస్తోంది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. లిఖిత పూర్వక వాదనల సమర్పణకు సైతం ఆదేశాలిచ్చింది. అయితే సర్క్యులేషన్ వివరాలను వెల్లడి చేయకుండా ఏబీసీని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని బుధవారం (మార్చి 13) ఉషోదయ మరో పిటిషన్ వేసింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఏబీసీ తరఫు న్యాయవాది ఎవరూ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో తాజా సర్క్యులేషన్ వివరాలను సీల్డ్ కవర్‌లో త మ ముందుంచాలంటూ ఏబీసీకి నోటీసులిచ్చింది. అంతేకా క ఈ నెల 27 వరకూ తెలుగు దినపత్రికలన్నింటి సర్క్యులేషన్ వివరాలను వెల్లడి చేయవద్దని కూడా ఏబీసీని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధా న న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ మన్‌మోహన్, న్యాయమూర్తి జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఇంత స్పష్టంగా ఉంటే, ఈనాడు మాత్రం ఆ ఉత్తర్వులను దురుద్దేశాలతో తప్పుగా ప్రచురించింది. ఢిల్లీ హైకోర్టు 'సాక్షి' సర్క్యులేషన్ వివరాలను, గణాంకాలు ప్రచురించవద్దంటూ ఏబీసీని ఆదేశించినట్లు తప్పుడు కథనాన్ని ప్రచురించి తన నైజాన్ని చాటుకుంది.

1	2	3	4	5	6	7
ఏప్రిల్ 19	ఏప్రిల్ 26	మే 7	మే 13	మే 20	మే 25	జూన్ 1
లోక్‌సభ స్థానాలు: 102	లోక్‌సభ స్థానాలు: 89	లోక్‌సభ స్థానాలు: 94	లోక్‌సభ స్థానాలు: 96	లోక్‌సభ స్థానాలు: 49	లోక్‌సభ స్థానాలు: 57	లోక్‌సభ స్థానాలు: 57
21 రాష్ట్రాల పరిధిలో	13 రాష్ట్రాల పరిధిలో	12 రాష్ట్రాల పరిధిలో	10 రాష్ట్రాల పరిధిలో	8 రాష్ట్రాల పరిధిలో	7 రాష్ట్రాల పరిధిలో	8 రాష్ట్రాల పరిధిలో
అసెంబ్లీ ఎన్నికలు అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం			అసెంబ్లీ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా	అసెంబ్లీ ఎన్నికలు ఒడిశా	అసెంబ్లీ ఎన్నికలు ఒడిశా	అసెంబ్లీ ఎన్నికలు ఒడిశా

మొత్తం లోక్‌సభ స్థానాలకు, 4 రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు జూన్ 4న ఒకే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

సార్వత్రిక సమరం

2024 ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 దాకా ఏడు విడతల్లో పోలింగ్

సాక్షి, న్యూఢిల్లీ

సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. 18వ లోక్‌సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వ తేదీ వరకు మొత్తం ఏడు విడతల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతాయని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్‌కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధుతో కలిసి శనివారం ఢిల్లీలో ఆయన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా లోక్‌సభతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలోని 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలతో పాటు తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు కూడా మే 13 న నాలుగో విడతలో పోలింగ్ జరగనుంది. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలన్నింటికీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జూన్ 4న జరుగుతుంది. అదే రోజు ఫలితాలు వెల్లడవుతాయి. షెడ్యూల్ విడుదలవడంతోనే దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చినట్టు సీఈసీ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయని సీఈసీ ప్రకటించారు. షెడ్యూల్ నుంచి ఫలితాల వెల్లడి దాకా చూసుకుంటే ఈసారి ఎన్నికల ప్రక్రియ ఏకంగా 82 రోజుల సాగనుండటం విశేషం! 1952లో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికలు 119 రోజుల పాటు జరిగాయి. తర్వాత అత్యంత సుదీర్ఘమైన ఎన్నికల ప్రక్రియ ఇదే కానుంది. తమిళనాడుతో పాటు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో తొలి విడతలోనే పోలింగ్ పూర్తవుతోంది. మొత్తమ్మీద 23 రాష్ట్రాలు, యూటీల్లో ఒకే విడతలో; యూపీ, పశ్చిమబెంగాల్, బిహార్లలో మొత్తం ఏడు దశల్లోనూ పోలింగ్ జరగనుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ''సుపరిపాలన, అన్ని రంగాలకూ అందించిన అభివృద్ధి ఫలాల ప్రాతిపదికన అధికార పక్షం ఎన్నికల బరిలో దిగుతుండటం గత పదేళ్ల బీజేపీ పాలనలో భారత్ సాధించిన అద్భుత మార్పు'' అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని నియంతృత్వం బారినుంచి కాపాడేందుకు ఈ ఎన్నికలు బహుశా చివరి అవకాశమని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు.

విడత	నోటిఫికేషన్	నామినేషన్లకు చివరి తేదీ	పరిశీలన	ఉపసంహరణ
1	మార్చి 20	మార్చి 27	మార్చి 28	మార్చి 30
2	మార్చి 28	ఏప్రిల్ 4	ఏప్రిల్ 5	ఏప్రిల్ 8
3	ఏప్రిల్ 12	ఏప్రిల్ 19	ఏప్రిల్ 20	ఏప్రిల్ 22
4	ఏప్రిల్ 18	ఏప్రిల్ 25	ఏప్రిల్ 26	ఏప్రిల్ 29
5	ఏప్రిల్ 26	మే 3	మే 4	మే 6
6	ఏప్రిల్ 29	మే 6	మే 7	మే 9
7	మే 7	మే 14	మే 15	మే 17

ప్రపంచానికే తలమానికంగా...

ప్రపంచానికే ప్రామాణికంగా నిలిచిపోయేలా ఈసారి ఎన్నికలను నిర్వహిస్తామని సీఈసీ రాజీవ్‌కుమార్ ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో 91.2 కోట్ల మంది ఓటర్లుండగా 61.5 కోట్ల మంది, అంటే 67.4 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈసారి ఓటింగ్ శాతాన్ని ఇతోధికంగా పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఈసీ వివరించారు. అందుకోసం వయోవృద్ధ, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు సదుపాయం వంటి పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఓటు హక్కున్న ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలని కోరారు. రీ పోలింగ్ తదితరాలకు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తామన్నారు. 2022–23లో 11 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారీగా నగదు జప్తు చేసినట్లు వెల్లడించారు. అత్యధికంగా గుజరాత్‌లో రూ.802 కోట్లు, తెలంగాణలో రూ.778 కోట్లు, రాజస్తాన్‌లో రూ.704 కోట్లు జప్తు చేశారు. ఈసీ ఇంకేం చెప్పారంటే...

- జాతుల హింస బారిన పడ్డ మణిపూర్‌లో శిబిరాల్లో తలదాచుకుంటున్నవారు అక్కడే ఓటేసేలా చర్యలు తీసుకున్నాం.
- సూర్యాస్తమయం తర్వాత బ్యాంకు వాహనాల రాకపోకలు నిషిద్ధం.
- నాన్ షెడ్యూల్డ్ చార్టర్డ్ విమానాలపై పూర్తిస్థాయి నిఘా, తనిఖీ ఉంటాయి.
- అక్రమ ఆన్‌లైన్ నగదు బదిలీలపై ఆద్యంతం డేగ కన్నుంటుంది.
- అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వీవీప్యాట్ యంత్రాలు వినియోగిస్తారు.
- ప్రచారంలో చిన్నారులను ఎట్టి పరిస్థితుల్లోనూ నియోగించరాదు.



శనివారం ఢిల్లీలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్న సీఈసీ రాజీవ్‌కుమార్. చిత్రంలో కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్‌కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధు. ఓటుహక్కు ఉన్నవారంతా విధిగా ఓటేయాలని ఈ సందర్భంగా వారు ఇలా విజ్ఞప్తి చేశారు.

ఒకే విడతలో పోలింగ్ జరిగేవి

ఏప్రిల్ 19: అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, తమిళనాడు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్
ఏప్రిల్ 26: కేరళ
మే 7: గోవా, గుజరాత్, దాద్రానగర్ హవేలీ, డామన్ డయ్యూ
మే 13: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
మే 20: లద్దాఖ్
మే 25: హరియాణా, ఢిల్లీ
జూన్ 1: పంజాబ్, చండీగఢ్, హిమాచల్‌ప్రదేశ్

రెండు విడతల్లో పోలింగ్ జరిగేవి
మణిపూర్, రాజస్తాన్, త్రిపుర, కర్ణాటక

మూడు విడతల్లో పోలింగ్ జరిగేవి
అసోం, ఛత్తీస్‌గఢ్

నాలుగు విడతల్లో పోలింగ్ జరిగేవి
జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా

ఐదు విడతల్లో పోలింగ్ జరిగేవి
మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్

ఏడు విడతల్లో పోలింగ్ జరిగేవి
బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్

ఆ లోక్‌సభ స్థానంలో రెండు విడతల్లో పోలింగ్!

ఈసీ విడుదల చేసిన లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్లో ఒక విశేషం చోటుచేసుకుంది. మొత్తం లోక్‌సభ స్థానాలు 543 కాగా 544 స్థానాలకు పోలింగ్ జరగనున్నట్టు షెడ్యూల్లో పేర్కొన్నారు. దీనిపై విలేకరుల ప్రశ్నకు సీఈసీ వివరణ ఇచ్చారు. ''మణిపూర్‌లో జాతుల హింసతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న ఔటర్ మణిపూర్ లోక్‌సభ స్థానంలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. అందుకే మొత్తం స్థానాలు 543 అయినా 544గా కనిపిస్తున్నాయి'' అని వివరించారు. ఔటర్ మణిపూర్‌లోని 15 అసెంబ్లీ స్థానాల పరిధిలో ఏప్రిల్ 19న తొలి దశలో, మిగతా 13 అసెంబ్లీ స్థానాల పరిధిలో 26న పోలింగ్ జరగనుంది.

దేశంలో మొత్తం ఓటర్లు	97.8 కోట్లు
పురుషులు	49.72 కోట్లు
మహిళలు	47.1 కోట్లు
తొలిసారి ఓటర్లు	1.89 కోట్లు
18-19 ఏళ్ల మధ్య వయస్కులు	85.3 లక్షలు
యువ ఓటర్లు (20-29 ఏళ్ల మధ్య వయస్కులు)	19.74 కోట్లు
85 ఏళ్లు పైబడ్డ ఓటర్లు	82 లక్షలు
100 ఏళ్లు దాటిన ఓటర్లు	2.18 లక్షలు
సర్వీస్ ఓటర్లు	19.1 లక్షలు
దివ్యాంగ ఓటర్లు	88.4 లక్షలు
ట్రాన్స్‌జెండర్లు	48 వేల పైచిలుకు
దేశవ్యాప్తంగా పోలింగ్ స్టేషన్లు	10.48 లక్షలు
పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది	1.5 కోట్లు
ఈవీఎంల సంఖ్య	55 లక్షలు
మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు	12

విరాళాలపై నిఘా

పార్టీలకు అందే విరాళాలపై నిఘాకు యంత్రాంగం ఉండాలని సీఈసీ అన్నారు. ''అదేసమయంలో దాతల గోప్యతను కాపాడాలి. వారిని వేధించకూడదు. పార్టీలకు అనధికార మార్గాల గుండా అందే లెక్కలోకి రాని నిధులకు అడ్డుకట్ట వేసే ఉత్తమ వ్యవస్థ రావాలి. చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అన్ని విషయాలూ తెలియాలి'' అన్నారు.

'4ఎం' సవాలుకు సిద్ధం

''స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణలో ఈసీ ముందు ప్రధానంగా నాలుగు రకాల **సవా**ళ్లున్నాయి. అవే మజిల్ (కండ బలం), మనీ (ధన బలం), మిస్ ఇన్ఫర్మేషన్ (తప్పు**డు** సమాచారం), మోడల్ కోడ్ వయొలేషన్స్ (కోడ్ ఉల్లంఘన). వీటిని దీటుగా ఎ**దు**ర్కొనేందుకు ఈసీ సర్వసన్నద్ధంగా ఉంది'' అని సీఈసీ ప్రకటించారు. గత ఎన్నికల అనుభవాల ఆధారంగా ఈ దిశగా పలు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ''1.5 కోట్ల మంది భద్రతా సిబ్బందిని ఎన్నికల విధుల్లో నియోగిస్తున్నాం. జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దుల వద్ద డ్రోన్ ఆధారిత తనిఖీలు, నాన్ చార్టర్డ్ విమానాలపై పూర్తిస్థాయి నిఘా ఉంటాయి. తప్పుదోవ పట్టించే ప్రకటనలు, తప్పుడు వార్తలు, ఎన్నికల హింసపై ఉక్కుపాదం మోపుతాం. కండబలానికి చెక్ పెట్టి, అభ్యర్థులందరికీ సమ న్యాయం చేసేందుకు వీలుగా కలెక్టర్లు, ఎస్పీలు అనుసరించాల్సిన ప**లు** నియమ నిబంధనలను ఇప్పటికే జారీ చేశాం. ప్రతి జిల్లాలోనూ సమీకృత కంట్రోల్ రూములు ఎప్పటికప్పు**డు** పరిస్థితిని పర్యవేక్షిస్తుంటాయి'' అని పేర్కొన్నారు. కోడ్ ఉల్లంఘనను, ఎన్నికల హింసను సహించబోమ**న్నారు.** వాటికి పాల్పడితే ఎంత పెద్ద నేతనైనా ఉపేక్షించేది లేదని ఒక ప్రశ్నకు బదులుగా చెప్పారు. ''గతంలో గట్టిగా **మంద**లించడంతో సరిపెట్టేవాళ్లం. ఇప్పుడు మాత్రం కఠిన చర్యలు తప్పవు'' అని హెచ్చరించారు.

26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

అరుణాచల్‌ప్రదేశ్‌లోని 60 అసెంబ్లీ స్థానాలకు, సిక్కింలోని 32 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 19 న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఒడిశాలోని 147 అసెంబ్లీ నియోజకవర్గాలకు మే 13, మే 20, 25న, జూన్ 1లో నాలుగు విడతల్లో పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా జరగనున్నాయి. ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో తెలంగాణలో ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో మే 13న ఉప ఎన్నిక జరగనుంది.

హోరాహోరీ తలపడండి, కానీ...

ఎన్నికల బరిలో పార్టీలు హోరాహోరీగా తలపడవచ్చని, అయితే **ఆ** క్రమంలో గీత దాటకుండా చూసుకోవాలని సీఈసీ సూచించారు. **వి**ద్వేష ప్రసంగాలకు, కుల, మతపరమైన విమర్శలు, ప్రకటన**ల**కు, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. నేతలు కూడా వ్యక్తిగత దాడికి, దిగజారుడు భాషకు నేతలు ఉండాలన్నారు. ఈ డిజిటల్ యుగంలో మాట్లాడే ప్రతి మాటా కనీసం వందేళ్ల పాటు రికార్డై ఉండిపోతుందని గుర్తుంచుకోవాలన్నారు. ''కావాల్సినంత ద్వేషించుకుందాం. కానీ తర్వాతెప్పుడైనా **మి**త్రులం కావాల్సొస్తే సిగ్గుపడే పరిస్థితి రాకుండా చూసుకుందాం'' అన్న ప్రసిద్ధ ఉర్దూ **కవి**తా పంక్తిని ఈ సందర్భంగా సీఈసీ చదివి విన్పించారు! ''ప్రకటనలను వార్తలుగా చిత్రించడం, **సోష**ల్ మీడియా పోస్టుల ద్వారా ప్రత్యర్థులను అవమానించడం, వేధించడం వంటివి కూడదు. స్టార్ **ప్రచారక**ులు ఎన్నికల ప్రచారంలో హుందాతనాన్ని కాపాడాలి'' అన్నారు. తప్పుడు వార్తల సృష్టికర్తలపై **కఠిన చర్యలు** తప్పవన్నారు.

హెడ్‌లైన్లు కాదు.. డెడ్‌లైన్ల కోసం పని చేస్తున్నా

- 2047 ఎన్నికల కోసం సిద్ధమవుతున్నా..
- 'ఇండియా టుడే' సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: మీడియాలో ప్రచారం కోసం, పత్రికల్లో హెడ్‌లైన్ల కోసం తాను ఆరాటపడే వ్యక్తిని కాదని ప్రధాని నరేంద్రమోదీ చెప్పారు. హెడ్‌లైన్ల కోసం కాకుండా, డెడ్‌లైన్ల కోసం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం 'ఇండియా టుడే' సదస్సులో ఆయన పాల్గొన్నారు. తొలుత ఇండియా టుడే ఎడిటర్-ఇన్-చీఫ్ అరుణ్ పురీ ప్రారంభోపన్యాసం చేశారు. 2029 జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం మోదీ సిద్ధమవుతున్నారని చెప్పారు. అనంతరం మోదీ ప్రసంగించారు. 2029 ఎన్నికల కోసం కాదు, 2047 ఎన్నికల కోసం సిద్ధమవుతున్నానని పేర్కొన్నారు. మీరు 2029లోనే ఆగిపోయారు, నేను మాత్రం 2047 కోసం ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించానని అరుణ్ పురీని ఉద్దేశించి చెప్పారు. మోదీ ఏం చేయబోతున్నారో తెలుసుకోవడానికి మీ మొత్తం బృందాన్ని రంగంలోకి దించండి అని సూచించారు. తాము వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గి, అధికారం నిలబెట్టుకుంటామని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో దేశ ప్రజలు నిర్ణయాత్మక విధానాలను చూడబోతున్నారని చెప్పారు. కీలకమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేయబోతున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ మాత్రం వృద్ధిబాటలో మరింత వేగంగా పరుగులు తీయబోతోందని స్పష్టం చేశారు. 'దేశమే ప్రథమం' అనే విధానంతో తాను ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. కొందరికి మాత్రం 'కుటుంబమే ప్రథమం' అంటూ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. 'స్థిరమైన, సమర్థవంతమైన, బలమైన ఇండియా' అనేది వచ్చే ఐదేళ్ల కాలం ప్రపంచానికి ఇవ్వబోతున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. దేశంలో అభివృద్ధి కొత్త శిఖరాలకు చేరబోతోందన్నారు.

అవినీతిని సహించం

అవినీతిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఈ విషయంలో దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ప్రధాని మోదీ అన్నారు. అవినీతిని సహించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. తాము అవినీతిపై ఉక్కుపాదం మోపుతుండడంతో కొందరు కడుపు మంటతో రగిలిపోతున్నారని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తనను ఇష్టానుసారంగా దూషిస్తున్నారని, వారిని ప్రజలు ఏమాత్రం విశ్వసించడం లేదని చెప్పారు. తమ పదేళ్ల పదవీ కాలంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని, వాటికి మీడియాలో గుర్తింపు రానప్పటికీ లబ్ధిదారులపై ఎంతో ప్రభావం చూపాయని వివరించారు. కాలం చెల్లిన వందలాది చట్టాలను, నియంత్రణలను తొలగించామని మోదీ గుర్తుచేశారు.

ఎన్నికలకు ఎన్డీయే సర్వసన్నద్ధం

- ఈసారి కూడా గెలుపు మా కూటమిదే: మోదీ
- మూడో టర్మ్‌లో చేయాల్సిన పని చాలా ఉందన్న ప్రధాని

న్యూఢిల్లీ: బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్డీయే) లోక్‌సభ ఎన్నికలకు సర్వసన్నద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈసారి కూడా తమ కూటమి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను శనివారం ఎన్నికల సంఘం ప్రకటించిన అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్'లో పలు పోస్టులు చేశారు. 'మరోసారి మోదీ సర్కారు' అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. గత పదేళ్ల తమ పాలనలో భారత్ ఎంతగానో అభివృద్ధి చెందిందని, వైభవోజ్వల మార్పును చూసిందని ఉద్ఘాటించారు. 140 కోట్ల మంది భారతీయుల శక్తియుక్తులతో అభివృద్ధిలో దేశం కొత్త రికార్డులు సృష్టించిందని హర్షం వ్యక్తంచేశారు. ప్రజలకు సుపరిపాలన అందించామని పేర్కొన్నారు. ఈ ట్రాక్ రికార్డును ఆధారంగా చేసుకొని ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలను అతిపెద్ద ప్రజాస్వామ్య వేడుకగా అభివర్ణించారు. ప్రధానమంత్రిగా వరుసగా మూడో పర్యాయం బాధ్యతలు చేపడతానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి పేదరికం, అవినీతిపై యుద్ధం వేగవంతం చేస్తానని తేల్చిచెప్పారు. సామాజిక న్యాయాన్ని మరింత బలోపేతం చేయడం తన ధ్యేయమని పేర్కొన్నారు. మూడో టర్మ్‌లో చేయాల్సిన పని చాలా ఉందని వెల్లడించారు. దేశ ప్రగతి కోసం రాబోయే వెయ్యి సంవత్సరాలకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను వచ్చే ఐదేళ్లలో తయారు చేసుకోవాలని చెప్పారు.

ప్రజల ఆశీస్సుల నుంచే నాకు కొత్త శక్తి

దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత 70 ఏళ్లు పాలించిన ప్రభుత్వాలు సృష్టించిన ఖాళీలను గత పదేళ్ల భర్తీ చేశామని ప్రధాని మోదీ తెలియజేశారు. దేశం సౌభాగ్యవంతంగా మారుతుందని, స్వావలంబన సాధిస్తుందన్న ఆత్మవిశ్వాసాన్ని ప్రజల్లో పెంచామని వివరించారు. 'వికసిత్ భారత్' అనే లక్ష్య సాధనకు మనమంతా కలిసికట్టుగా పని చేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. మన దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుకోవడానికి, మన యువత కలలను సాకారం చేయడానికి మరింత పట్టుదలతో కృషి చేద్దామని సూచించారు. ప్రతిపక్షాల పరిస్థితి చుక్కాని లేని నావలా మారిందని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. ఎన్నికలకు వెళ్లడానికి విపక్షాలకు ఒక బలమైన అంశమే లేదన్నారు. ప్రజల కోసం కష్టపడుతున్న తమను దూషించడం, ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం తప్ప విపక్షాలకు ఇంకేమీ తెలియదని విమర్శించారు.

పాక్ సైన్యంతో ప్రమాదమే: సీడీఎస్

న్యూఢిల్లీ: పొరుగుదేశం పాకిస్తాన్ ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నప్పటికీ, ఆ దేశ ఆర్మీతో మనకు ప్రమాదంఎప్పటిలాగానే ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. పాక్ సైనిక సామర్థ్యం చెక్కు చెదరలేదని చెప్పారు. అయితే సరిహద్దులను, ముఖ్యంగా వివాదాస్పద ఉత్తర సరిహద్దులను కాపాడుకోగల సత్తా మన సైన్యానికి ఉందని శనివారం ఇండియా టుడే కాంక్లేవ్‌లో చెప్పారు. 'చైనా బలపడుతుండటం, ఆ దేశంతో తెగని సరిహద్దు వివాదం మనకు తక్షణ సవాలుగా మారింది. చైనా, పాక్ మనకు బద్ధ శత్రువులు. పైగా వీరివద్ద అణ్వాయుధాలున్నాయి. యుద్ధ రీతుల్లో ఎప్పటికప్పుడు అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. మన ఆర్మీకి ఇదే అతి పెద్ద సవాల్‌గా మారింది. కొత్త ఆయుధ వ్యవస్థలను సమకూర్చుకోవడం, సాంకేతికతను అందిపుచ్చుకోవడం, వ్యూహాలు, ప్రతివ్యూహాలను రచించుకోవడం వంటివి కొనసాగుతున్నాయి'' అని జనరల్ చౌహాన్ చెప్పారు.

బీజేపీలో చేరిన అనురాధా పౌడ్వాల్

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ బాలీవుడ్ గాయని అనురాధా పౌడ్వాల్ బీజేపీలో చేరారు. శనివారం ఆమె ఢిల్లీలో బీజేపీ సీనియర్ నేతలు అరుణ్ సింగ్, అనిల్ బలూనీ తదితరుల సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. సనాతన ధర్మం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, బీజేపీ విధానాలు ఎంతగానో నచ్చాయని అన్నారు. అందుకే బీజేపీలో చేరుతున్నట్లు ఆమె మీడియాతో పేర్కొన్నారు. మొదట్లో సినిమా పాటలు పాడిన అనురాధా పౌడ్వాల్ తర్వాత ఆధ్యాత్మిక గీతాల ద్వారా ఎక్కువ పేరు సంపాదించుకున్నారు. 2017లో కేంద్రం ఆమెను 'పద్మశ్రీ'తో గౌరవించింది.

కశ్మీర్ వేర్పాటువాద గ్రూపులపై నిషేధం

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్ పీపుల్స్ ఫ్రీడం లీగ్(జేకేపీఎఫ్ఎల్)తోపాటు వేర్పాటువాద హురియత్ కాన్ఫరెన్స్‌తో సంబంధమున్న జమ్మూకశ్మీర్ పీపుల్స్ లీగ్(జేకేపీఎల్)లోని అన్ని గ్రూపులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం(ఉపా) కింద కేంద్ర ప్రభుత్వం శనివారం నిషేధం విధించింది. దీంతోపాటు, ఉగ్రవాద ఆరోపణలపై జైలులో ఉన్న యాసిన్ మాలిక్ సారథ్యంలోని జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్(జేకేఎల్ఎఫ్)పై నిషేధాన్ని మరో అయిదేళ్లు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడటానికి కొద్ది గంటల ముందు ఈ నిర్ణయాన్ని వెలువరించింది. ఉగ్ర సంస్థలపై మోదీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని హోం మంత్రి అమిత్ షా తెలిపారు.

కేజ్రీవాల్‌కు ఊరట

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు ఊరట లభించింది. మద్యం విధానం కుంభకోణం కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలపై విచారణకు రావాలంటూ పంపిన సమన్లకు కేజ్రీవాల్ స్పందించనందున ఆయన్ను అదుపులోకి తీసుకునేందుకు అనుమతివ్వాలంటూ ఈడీ కోర్టులో రెండుసార్లు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, మొదటి ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కేజ్రీవాల్ శనివారం మేజిస్ట్రేట్ ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈడీ రెండో ఫిర్యాదుపై మేజిస్ట్రేట్ కోర్టు విచారణ జరిపింది. ఫిర్యాదు పత్రాలను కేజ్రీవాల్‌కు అందజేయాలని ఈడీని ఆదేశించింది.

ఎలక్టోరల్ బాండ్లు అంతర్జాతీయ రాకెట్: రాహుల్



థానే: బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్టోరల్ బాండ్ల పథకం ముమ్మాటికీ అంతర్జాతీయ స్థాయి బలవంతపు వసూళ్ల రాకెట్ అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయ పార్టీలను చీల్చడానికి, రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను పడగొట్టడానికి ఈ పథకాన్ని వాడుకున్నారని మండిపడ్డారు. మహారాష్ట్రలోని జాంభాలీ నాకాలో శనివారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ ప్రసంగించారు. మన దేశంలో ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, నిరసన తెలిపినా ఈడీ, సీబీఐ, ఐటీ శాఖ వంటివి వెంటనే దాడులకు దిగుతున్నాయని విమర్శించారు. మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేన పార్టీలు రెండుగా చీలడానికి కారణం ఏమిటో చెప్పాలని బీజేపీని ప్రశ్నించారు. దేశ జనాభాలో 80 శాతం ఉన్న బీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం లేదని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట వేడుకకు కేవలం సంపన్న పారిశ్రామికవేత్తలను, సినిమా నటులను మాత్రమే ఆహ్వానించారని, పేదలను పక్కనపెట్టారని మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆదివాసీ మహిళ అయినందుకే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ఆహ్వానించలేదని ఆరోపించారు.

కాంగ్రెస్‌పై బీజేపీ సర్జికల్ స్ట్రైక్: జైరాం

లోక్‌సభ ఎన్నికల ముందు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ద్వారా తమపై బీజేపీ ప్రభుత్వం సర్జికల్ స్ట్రైక్‌కు దిగిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ పేర్కొన్నారు. దాంతో పార్టీ ఆర్థికంగా శక్తిహీనంగా మారిందని చెప్పారు. ఎన్నికల ప్రచారానికి కూడా ఇప్పుడు తమ వద్ద డబ్బు లేదని అన్నారు. బాండ్ల ముసుగులో బీజేపీ చట్టవిరుద్ధంగా నిధులు కొల్లగొట్టిందని ఆరోపించారు.

'పీఎం సూర్య ఘర్'కు కోటి రిజిస్ట్రేషన్లు

న్యూఢిల్లీ: సుమారు నెల క్రితం ప్రారంభించిన రూఫ్ టాప్ సోలార్ స్కీం 'పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన'కు అనూహ్య స్పందన వచ్చిందని ప్రధాని మోదీ తెలిపారు. ఈ పథకం కోసం ఇప్పటికే కోటి మందికిపైగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం అద్భుతమంటూ శనివారం 'ఎక్స్'లో హర్షం వ్యక్తం చేశారు. అస్సాం, బిహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఎక్కువ రిజిస్ట్రేషన్లు అయ్యాయన్నారు. ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు సాధ్యమైనంత త్వరగా ఆ పని చేయాలని సూచించారు.

లక్షద్వీప్‌లో రూ.15 మేర తగ్గిన పెట్రో ధరలు

న్యూఢిల్లీ: లక్ష ద్వీప్‌లో శనివారం నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.15 మేర తగ్గాయి. దూరంగా ఉన్న దీవులకు ఇంధనం రవాణా మౌలిక సదుపాయాల కల్పనకు గాను వసూలు చేస్తున్న ప్రత్యేక సెస్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తొలగించడంతో ఈ మేరకు ద్వీప వాసులకు ఊరట లభించింది. లక్షద్వీప్ సముదాయంలోని అండ్రోట్, కల్పెనీ దీవుల్లో పెట్రోల్, డీజిల్ లీటరుపై రూ.15.3 మేర తగ్గాయి. కవరట్టి, మినికాయ్ దీవుల్లో రూ.5.2 మేర తగ్గాయి. కవరట్టి, మినికాయ్ దీవుల్లో గతంలో లీటరు పెట్రోల్ ధర రూ.105.94 కాగా రూ.100.75కి తగ్గింది. అండ్రోట్, కల్పెనీ దీవుల్లో రూ.116.13గా ఉన్న పెట్రోల్ ధర రూ.100.75కి చేరింది. కవరట్టి, మినికాయ్ దీవుల్లో డీజిల్ ధర 110.91 నుంచి రూ.95.71కి, అండ్రోట్, కల్పెనీల్లో రూ.111.04 నుంచి రూ.95.71కి తగ్గింది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: ఆదివారం సాయంత్రం 6:32

సహర్: సోమవారం ఉదయం 5:00

బీఆర్ఎస్ నిరసన గళం



ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపిస్తూ నగర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఈమేరకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, పార్టీ నాయకులు.

నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

- మరోసారి సిటీకి ప్రధాని మోదీ



సనత్‌నగర్: ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి సిటీకి వస్తున్నారు. ఆదివారం రాత్రి ఆయన రాజ్‌భవన్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం మోదీ రాజ్‌భవన్ నుంచి బయలుదేరి బేగంపేట ఎయిర్‌పోర్టుకు..అక్కడి నుంచి జగిత్యాలకు వెళ్లి బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో (నేడు, రేపు) ఆయన వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 7.40 నుంచి 8.10 గంటల మధ్య ప్రధానమంత్రి బేగంపేట విమానాశ్రయం నుంచి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు. ఈ సమయంలో ఎయిర్‌పోర్ట్ వై జంక్షన్, పీఎన్‌టీ ఫ్లైఓవర్ కింద కుడి మలుపు, షాపర్స్ స్టాప్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట ఫ్లైఓవర్, గ్రీన్‌ల్యాండ్స్ వద్ద ఎడమ మలుపు, రాజీవ్ గాంధీ విగ్రహం, మోనప్ప ఐలాండ్ జంక్షన్, యశోద హాస్పిటల్, ఎంఎంటీఎస్, రాజ్‌భవన్ రూట్‌లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని వివరించారు. అలాగే సోమవారం ఉదయం 9.50 నుంచి 10.15 గంటల మధ్య ప్రధానమంత్రి రాజ్‌భవన్ నుంచి బేగంపేట విమానాశ్రయానికి వెళ్తారని తెలిపారు. వాహనదారులు ఆయా సమయాలను గమనించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.

విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వద్దు: సీఎండీ

లక్డీకాపూల్: విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఎండీ ముషారఫ్ ఫరూకీ అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. ఎల్‌సీల పేరిట గంటల కొద్దీ సరఫరా నిలిపివేసే సంఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించే టెలికాన్ఫరెన్స్‌లో శనివారం సీఎండీ మాట్లాడారు. అన్ని సర్కిళ్లు, జోన్ల, చీఫ్ జనరల్ మేనేజర్, డైరెక్టర్ ఆపరేషన్లతో సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పాల్గొనే ఈ సమావేశంలో ఆయన పెట్రోలింగ్ అనేది నిరంతర ప్రక్రియ..ఈ ప్రక్రియను విధిగా పాటించాలన్నారు. ఈ క్రమంలో అంతరాయాలపై డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ స్థాయి వరకు పర్యవేక్షించాలన్నారు. గత కొన్ని వారాలుగా 33 కేవీ ఫీడర్లలో జీరో బ్రేక్ డౌన్స్ ఉన్నాయని, 11 కేవీ బ్రేక్ డౌన్స్ కూడా జీరోకు దిగాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీలో ఆపరేషన్ సీబీడీ బృందాల ఏకీకరణ..విద్యుత్ అంతరాయాలపై ఏఈ ఆపరేషన్ జవాబుదారీ అని స్పష్టం చేశారు.

అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ: కలెక్టర్



సాక్షి, సిటీబ్యూరో: ఆయిల్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. టోలిచౌకిలోని ఓల్డ్ బాంబే హైవే రోడ్డు యూసుఫ్ టేక్రి పెట్రోల్ బంక్ వెనుక ఉన్న రోటెక్స్ బైక్ ఇంజన్ ఆయిల్ గోదాంను కలెక్టర్ శనివారం ఉదయం సందర్శించారు. రాత్రి ఆయిల్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని ఆయన పరిశీలించారు. ఆయిల్ గోదాంలో అగ్ని ప్రమాదం ఎలా జరిగింది? ప్రమాదంలో ఆస్తి, ప్రాణ నష్టం ఏమైనా జరిగిందా? తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో మంటలు ఆర్పినందుకు వాటర్ వర్క్స్, అగ్నిమాపక సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆర్డీఓ, తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ దశరథ్ సింగ్, జీహెచ్ఎంసీ ఈఈ వెంకట శేషయ్య, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్, షేక్ పేట్ తహసీల్దార్ అనితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న రోనాల్డ్ రాస్, చిత్రంలో సీపీ శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ అనుదీప్



టీం రెడీ

హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

- ఓటరు జాబితాలో పేరు లేకుంటే నమోదు చేసుకోవచ్చు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన వారు మళ్లీ చెక్ చేసుకోవాలి
- ఎన్నికలకు సరిపడా సిబ్బంది..అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ టీవీ కెమెరాలు
- అమల్లోకి వచ్చిన కోడ్..నగదు, ఇతరత్రా తరలింపులపై నిఘా
- 85 ఏళ్లు పైబడినవారికి, వికలాంగులకు హోమ్ ఓటింగ్ సదుపాయం

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన వారు సైతం తాజా ఓటరు జాబితాలో మరోమారు తమ పేరు చెక్ చేసుకోవాలని, పేర్లు లేని వారు, ఇప్పటి వరకు నమోదు చేసుకోని అర్హులైన ఓటర్లు జాబితాలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. నమోదు నిరంతర ప్రక్రియ కాగా, ఏప్రిల్ 14వ తేదీ వరకు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే వారికి ఈ ఎన్నికల్లో ఓటువేసే హక్కు ఉంటుందన్నారు. ఆ తేదీలోగా చిరునామా మార్పులు వంటివి సైతం చేసుకోవచ్చునన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన 49 శాతం కంటే పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు పెంచుతామన్నారు. హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతకు ముందు వీరు జిల్లా స్థాయి నోడల్ అధికారులు, నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులు, తదితరులతో ఏర్పాట్లపై సమీక్షించారు.

- జిల్లాలో డూప్లికేట్ ఓట్లను తొలగించామని, అభ్యర్థులందరూ ఖరారయ్యాక క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మాదిరే అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ మానిటరింగ్ ఉంటుందన్నారు.
- ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
- అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్ల పైబడిన వారికి హోమ్ ఓటింగ్ సదుపాయం ఉండగా, లోక్‌సభ ఎన్నికల్లో 85 ఏళ్ల పైబడినవారికి, వికలాంగులకు ఆ సదుపాయం ఉందన్నారు. ఏప్రిల్18వ తేదీన నోటిఫికేషన్ నాటినుంచే నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైనందున ప్రవర్తన నియమావళి ఇప్పటికే అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఉప ఎన్నికకు ఈవీఎంలను వేరుగా ఉంచినట్లు తెలిపారు.
- ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది సైతం అందరూ ఓటుహక్కు వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త, యువ ఓటర్లు 65 వేల మందికి పైగా ఉన్నట్లు తెలిపారు.

ఉల్లంఘిస్తే చర్యలు

కోడ్ అమల్లోకి వచ్చినందున దాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు రెండేసి ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్వైలెన్స్ టీమ్స్ పనిచేస్తాయన్నారు. లైసెన్సు ఆయుధాలు కలిగిన వారు వాటిని డిపాజిట్ చేయాలన్నారు. ఆయుధాలు వ్యక్తుల వద్ద ఉంటే ప్రమాదం లేదని స్క్రీనింగ్ కమిటీ భావిస్తే మాత్రం వారివద్దే ఉంచుకోవచ్చునన్నారు. మనీ, మద్యం ప్రభావం లేకుండా, ప్రవర్తననియమావళికి లోబడి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

మరికొన్ని అంశాలిలా...

- ఫిబ్రవరి 8వ తేదీన ఓటరు తుది జాబితా మేరకు జిల్లాలో ఓటర్లు : 45,0,130.
- జనవరి 23 నుంచి మార్చి 15 వరకు ఓటర్ల నమోదు, మార్పుచేర్పులు, తొలగింపులకు సంబంధించి అందిన క్లెయిమ్స్, అబ్జెక్షన్స్: 2,49,514.
- హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి అందుబాటులో ఉన్న బ్యాలెట్ యూనిట్లు: 8713, కౌంటింగ్ యూనిట్లు: 5383, వీవీప్యాట్లు:6217.
- కంటోన్మెంట్ ఉప ఎన్నికకు బ్యాలెట్ యూనిట్లు: 493,కౌంటింగ్‌యూనిట్లు: 497, వీవీప్యాట్లు: 495.
- వీటి మొదటి స్థాయి చెకింగ్ పూర్తిచేసి విక్టరీ ప్లేగ్రౌండ్‌లో భద్రపరిచారు.
- 1675 లొకేషన్లలో 3986 పోలింగ్ కేంద్రాలు. పోలీస్ కమిషనరేట్ల లెక్కల మేరకు వీటిల్లో స్వల్ప వ్యత్యాసముంది.

సిబ్బంది సిద్ధం

ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఉన్నట్లు రోనాల్డ్ రాస్ తెలిపారు. వారిలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు: 5566, ఇతర పోలింగ్ ఆఫీసర్లు: 16,698, సెక్టార్ ఆఫీసర్లు: 376, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్: 540, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్:540, మైక్రో అబ్జర్వర్లు:868, బూత్‌లెవెల్ అధికారులు:3986. వీరితోపాటు ఇతరత్రా సిబ్బంది ఉన్నారు.

- అన్ని మద్యం షాపుల వద్ద సీసీటీవీ కెమెరాలు, 18 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు (వివిధ విభాగాల అధికారులతో). నగదు తరలింపు తనిఖీలకు ప్రత్యేక బృందాలు.
- ఎన్నికలకు సంబంధించిన అన్ని అనుమతులకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సువిధ సెంటర్ ఏర్పాటు.
- ప్రవర్తన నియమావళి కంట్రోల్‌రూమ్స్ జీహెచ్ఎంసీలో ఒకటి. ఇద్దరు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఒక్కొక్కటి ఏర్పాటుచేస్తారు.
- హైదరాబాద్ జిల్లా పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలు పూర్తిగా ఉండగా, మల్కాజిగిరి నియోజకవర్గంలో కంటోన్మెంట్‌లోని కొంత భాగం ఉంది.

- హైదరాబాద్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారిగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారిగా అదనపు కలెక్టర్ హేమంత్‌పాటిల్ వ్యవహరిస్తారు.

సునీత ఔట్.. రంజిత్ ఇన్!





బీఆర్ఎస్‌కు షాక్..కాంగ్రెస్ గూటికి రంజిత్?

- చేవెళ్ల తెరపైకి ఆయన పేరు..మల్కాజిగిరి రేసులో సునీత
- రోజుకో మలుపు తిరుగుతున్న కాంగ్రెస్ రాజకీయం

సాక్షి, సిటీబ్యూరో: చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థిత్వంపై కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడింది. వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని పక్కన పెట్టిన అధిష్టానం..తాజాగా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పేరును పరిశీలిస్తోంది. ఈ మేరకు సంకేతాలిచ్చిన పీసీసీ నాయకత్వం మల్కాజిగిరి స్థానం నుంచి పోటీ చేయాలని సునీతకు సూచించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో చేవెళ్ల రాజకీయం రోజుకో మలుపు తిరుగుతోంది. చేవెళ్ల ఎంపీ టికెట్ హామీ లభించడంతో మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత చేవెళ్లలో జరిగిన బహిరంగ సభలోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కనే నిలబడ్డ సునీత కార్యకర్తలకు అభివాదం చేశారు. దీంతో పరోక్షంగా అభ్యర్థి ఎవరనేది కార్యకర్తలకు సంకేతాలిచ్చారు. ఇప్పటికే ఎన్నికల ప్రచారాన్ని కూడా ప్రారంభించిన సునీత నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. మరోవైపు మహేందర్‌రెడ్డి కూడా బీఆర్ఎస్‌లోని తన సన్నిహితుల మద్దతు కూడగట్టేదిశగా మంతనాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఈ నెలాఖరులోపు పార్టీలోకి రప్పించేలా తెరవెనుక పావులు కదుపుతున్నారు. అయితే, అనూహ్యంగా రంజిత్‌రెడ్డి తెరమీదకు రావడంతో 'పట్నం' సీటుకు ఎసరొచ్చింది.

తాజాగా మల్కాజిగిరి రేసులో..

చేవెళ్ల స్థానానికి రంజిత్‌రెడ్డి పేరును దాదాపు ఖరారు చేసిన కాంగ్రెస్ హైకమాండ్..సునీతను మల్కాజిగిరి నుంచి పోటీ చేయమని కోరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా రెండు సార్లు ప్రాతినిథ్యం వహించినందున మేడ్చల్ జిల్లాపై మంచి పట్టుందని, ఇది కలిసివస్తుందని కాంగ్రెస్ నాయకత్వం అభిప్రాయపడుతోంది. దీనికితోడు బలమైన సామాజికవర్గం, మహిళ కూడా కావడంతో నగర ఓటర్ల మద్దతు లభిస్తుందనే అంచనా వేస్తోంది. అయితే, సునీత మాత్రం మల్కాజిగిరి నుంచి పోటీ చేసే విషయంలో సందిగ్ధంలో పడ్డట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి నియోజకవర్గం పూర్తిగా పట్టణ ఓటర్లతో మిళితం కావడం..దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు స్థానాల్లో ఇదొక్కటి కావడం..కొత్త సెగ్మెంట్ కావడంతో ప్రచారం కూడా అంత ఈజీ కాదనే భావనలో ఉన్నట్లు తెలిసింది.

రూటు మార్చిన రంజిత్

సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చారు. గులాబీ అధిష్టానం ఆయన అభ్యర్థిత్వానికి ఓకే చెప్పినప్పటికీ ఆయన పోటీకి విముఖత చూపారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం అనంతరం రంజిత్ మనసు కాంగ్రెస్ వైపు మళ్లింది. ఈ పరిణామాలను గమనించిన గులాబీ బాస్..చేవెళ్ల టికెట్‌ను రంజిత్‌కు ఇస్తున్నట్లు ముందే ప్రకటించారు. మాజీ మంత్రి పట్నం దంపతులు, మాజీ ఎమ్మెల్యే తీగల, ఆయన కోడలు రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పడం ..కొందరు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌తో టచ్‌లోకి వెళ్లడంతో పోటీకి సంశయించారు. బీఆర్ఎస్ అధిష్టానానికి కూడా దూరం పాటించారు. ఈ నేపథ్యంలో గులాబీ దళపతి కేసీఆర్.. ఇటీవల రంగారెడ్డి జిల్లా నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్‌ను అభ్యర్థిగా ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థిత్వంపై సస్పెన్స్ వీడింది. అయితే, ఇన్నాళ్లూ మౌనంగా ఉన్న రంజిత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదిపి కాంగ్రెస్ తరుపున పోటీకి రెడీ కావడం..పీసీసీ కూడా పచ్చజెండా ఊపడం చర్చనీయాంశంగా మారింది.

'చెర'వులు ఏల?

చెరువుల రక్షణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయండి

- న్యాయ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- గ్రేటర్ చెరువుల సమస్యలపై హైకోర్టుకు కమిటీ నివేదిక

సాక్షి, హైదరాబాద్: ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని చెరువుల రక్షణకు పలు చర్యలు చేపట్టాలని హైకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ సూచించింది. ఆక్రమణలు సహా ఇతర వివాదాల పరిష్కారానికి ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని, ఎఫ్‌టీఎల్/బఫర్ నిర్ధారణ శాస్త్రీయంగా నిర్ణయించాలని, శిథిలాలు, చెత్తవేస్తే జరిమానా విధించే వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడింది. 3 రోజుల పాటు నగరంలోని 13 చెరువులను పరిశీలించిన డిప్యూటీ సొలిసిటర్ జనరల్(డీఎస్‌జీ) గాడి ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డి, కమిటీ/అడ్వొకేట్ కమిషనర్లు నివేదికను హైకోర్టుకు అందజేసింది. ఒక్కో చెరువు వారీగా సమస్యలను ఫొటోలతో సహా నివేదికలో పొందుపర్చింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణ గురవుతున్నాయని, శిఖంను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్నారని..అయినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ గమన సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ సి.దయాకర్ 2007లో హైకోర్టుకు లేఖ రాశారు. ముఖ్యంగా దుర్గం చెరువు, సున్నం చెరువు, పెద్ద చెరువు, పీర్జాదిగూడ, దామర చెరువు, దుండిగల్, చిన రాయుని చెరువు, గంగారం పెద్ద చెరువు, మేడికుంట చెరువు, హస్మత్‌పేట, బావురుడ చెరువు ఆక్రమణలకు గురై పూర్తిగా కుంచించుకుపోయాయని పేర్కొన్నారు. ఈ లేఖను న్యాయస్థానం రిట్ పిటిషన్‌గా విచారణ స్వీకరించింది. గత విచారణ సందర్భంగా కమిటీని ఏర్పాటు చేసి..13 చెరువుల పరిస్థితిపై నివేదికను అందజేయాలని డీఎస్‌జీ, జీపీ కమిటీని ఆదేశించింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కమిటీ నివేదికను హైకోర్టుకు అందజేసింది. నివేదికలోని అంశాలివి..

తనిఖీ చేసిన చెరువులు ఇవి..

దుర్గంచెరువు(మాదాపూర్), సున్నంచెరువు(అల్లాపూర్), మేడికుంట(నానక్‌రాంగూడ), గోసాయి కుంట(గౌలిదొడ్డి), పెద్దచెరువు(నల్లగండ్ల), పెద్ద చెరువు(గంగారామ్), మద్దెలకుంట(బైరామల్‌గూడ), నల్లచెరువు(ఉప్పల్), పెద్దచెరువు(ఫిర్జాదిగూడ), అంబీర్‌చెరువు(కూకట్‌పల్లి), చిన్నదామర చెరువు(దుండిగల్), చిన్న నారాయణయుని చెరువు(అల్వాల్), బోయిన్‌చెరువు (హస్మత్‌పేట్)

ముఖ్యంగా పరిశీలనకు వచ్చిన అంశాలివి...

- శిథిలాలు, చెత్తాచెదారాన్ని తొలగించకపోవడం కారణంగా చెరువులు పూడుకుపోయాయి.
- చుట్టూ ఈ పూడిక కారణంగా చెరువుల వైశాల్యం క్షీణిస్తూ వచ్చింది.
- నాలాలు, కనెక్టింగ్ చానెళ్లలో ఆక్రమణలు, డంపింగ్ సమస్య తీవ్రంగా ఉంది.
- పర్యవేక్షణా యంత్రాంగం పట్టించుకోలేదు.
- కొన్నిచోట్ల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించినా చట్టపరమైన వివాదాలు వారికి అడ్డంకిగా మారాయి.

ఆక్రమణలు, కాలుష్యం తగ్గించడానికి సూచనలు..



- చెరువులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి హైకోర్టులో గ్రీన్ ట్రిబ్యునల్/ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలి.
- పట్టా భూములపై ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్)/బఫర్ కోసం ప్రాథమిక నోటిఫికేషన్లు శాస్త్రీయ పద్ధతిలో ఉండాలి. భవిష్యత్‌లో వివాదాలను నివారించడానికి పట్టాదార్లకు తగిన నోటీసు అందించిన తర్వాత మాత్రమే నోటిఫికేషన్లు ఉండాలి. ఎఫ్‌టీఎల్/బఫర్ కోసం ప్రతిపాదించిన పట్టా భూములకు భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించడం లేదా సదరు భూ యజమానులకు ప్రత్యామ్నాయంగా మరోచోట భూములను అందించాలి.
- ఒకవేళ ఇప్పటికే ప్రాథమిక నోటిఫికేషన్లను ప్రచురిస్తే.. దానిపై శాస్త్రీయ, సరైన సమీక్షను నిర్వహించవచ్చు. ఇది ఎఫ్‌టీఎల్‌కు భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సక్రమంగా నిర్వహణ ఉండేందుకు దోహదం చేస్తుంది.
- శాస్త్రీయత కోసం అధికారులు గ్రామ పటాలు, చెరువుల ఆకృతులు, ఆన్ సైట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి.
- ఆక్రమణకు పాల్పడినా, చెరువుల్లో కాలుష్య కారకాలను వదిలినా జరిమానా విధించాలి. దీని కోసం నీటి పారుదల శాఖలో ఓ నిర్దిష్ట విభాగాన్ని నెలకొల్పి అధికారాలు ఇవ్వాలి.

'పది' పరీక్షలకు సిద్ధం

రేపటి నుంచి ఎగ్జామ్స్

- 829 పరీక్ష కేంద్రాలు.. 1.74 లక్షల మంది విద్యార్థులు
- పకడ్బందీగా ఏర్పాట్లు
- ఐదు నిమిషాలు దాటితే అనుమతి నిరాకరణ



సాక్షి, సిటీబ్యూరో: పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సర్వ సిద్ధమైంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టింది. సీసీ కెమెరాల నిఘా నడుమ పరీక్షల నిర్వహణ కొనసాగే విధంగా చర్యలు చేపట్టారు. ఒక పరీక్ష కేంద్రంలో సుమారు 200 నుంచి 240 మంది విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30 నుంచి 12:30 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

1.74 లక్షల మంది విద్యార్థులు

గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లాల పరిధిలో 1,74,365 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకోసం సుమారు 829 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రానికి ఒకరి చొప్పున చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులను కేటాయించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.

ఐదు నిమిషాల వరకు ఓకే..

నిర్దేశించిన సమయం కంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. ఇంతకు మించి లేటుగా వస్తే మాత్రం పరీక్ష కేంద్రంలోకి పంపించబోమని స్పష్టం చేశారు. చివరి నిమిషంలో ఇబ్బంది తలెత్తకుండా విద్యార్థులు పరీక్షా సమయాని కంటే ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖాధికారులు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుతో పాటు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు కానుంది. పరీక్ష కేంద్రాలకు సమీపంలోగల అన్ని జిరాక్స్ సెంటర్లను పరీక్ష సమయంలో మూసివేసే విధంగా చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, తాగునీటితో పాటు వేసవి కావడంతో ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేశారు.

గ్రేటర్ పరిధిలో టెన్త్ విద్యార్థులు ఇలా...

జిల్లా	పరీక్ష కేంద్రాలు	విద్యార్థుల సంఖ్య
హైదరాబాద్	361	76,575
రంగారెడ్డి జిల్లా	237	50,956
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా	231	46,834

భార'మే'!

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌పై రాజకీయ పార్టీల గాబరా

- పోలింగ్‌కు ఇంకా దాదాపు 57 రోజులు
- మే 13 వరకు ప్రచారాన్ని హోరెత్తించవలసిందే...
- ఓటర్లను ఆకట్టుకోవాలంటే తిప్పలే..
- ఖర్చు తడిసి మోపెడవుతుందని భయం

సాక్షి, సిటీబ్యూరో: ఎదురుచూస్తున్న పార్లమెంట్ ఎన్నికలు రానే వచ్చాయి. తెలంగాణలో మే 13వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఏప్రిల్ 19 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు ఏడు దశల్లో జరుగనున్న ఎన్నికలు తెలంగాణలో నాలుగో దశలో మే 13వ తేదీన జరుగనున్నాయి. దీంతో ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి సుమారు 2 నెలల పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం చేయవలసి ఉంటుంది. అలాగే వివిధ పార్టీల నుంచి పోటీ చేసే ఎంపీ అభ్యర్థులు కూడా ఓటరు మహాశయులను ఆకట్టుకొనేందుకు ఈ 2 నెలల పాటు ఎంతో కష్టపడాలి. ఖర్చులు భరించాలి. అన్ని వర్గాలను ఆకట్టుకొనేవిధంగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు బహిరంగ సభలు, రోడ్ షోలతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టాయి. మే నెల రెండో వారం వరకు ఈ ప్రచారాన్ని మరింత వేగంగా, ఉధృతంగా కొనసాగించాలి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికలు ఆర్థికంగా భారంగా మారనున్నట్లు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభిప్రాయపడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు వ్యవధి తక్కువగా ఉండడం వల్ల అన్ని పార్టీలు తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాల్లో ప్రచారం చేసేందుకు సుడిగాలి పర్యటనలు చేపట్టాయి. కానీ ప్రస్తుతం 2 నెలల పాటు ఈ ప్రచారాన్ని కొనసాగించేందుకు పార్టీలు ఒకే ప్రాంతంలో ఒకటికి నాలుగు సార్లు పర్యటించవలసిన పరిస్థితి నెలకొంది.

ఓటర్లను ఆకట్టుకోవడం కష్టమే..

మరోవైపు వివిధ రకాలుగా ఓటర్లను ఆకట్టుకొవడం కూడా ఆర్థికంగా భారంగా మారనుంది. పార్టీ కార్యకర్తలు, నాయకులకు, ప్రచారానికి తరలివచ్చే శ్రేణులకు విందులు, రవాణా సదుపాయాలు వంటివి భరించవలసి ఉంటుంది. అలాగే ప్రచార సామాగ్రిని సమకూర్చుకోవడం కూడా ఆర్థికంగా భారం కానుంది. 'ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ఎన్నికలు జరిగే నాటికి నెల రోజుల వ్యవధి ఉంటే ఆర్థికంగా కొంత తక్కువ భారం పడేది. అందుకు ఏప్రిల్ ఎంతో అనుకూలం. కానీ మే 13న ఎన్నికలు నిర్వహించడం వల్ల అప్పటి వరకు ఎన్నికల ఖర్చుతో పాటు ప్రచారం చేయడం కూడా భారంగానే ఉంటుంది.' అని ప్రధాన పార్టీలకు చెందిన పలువురు నాయకులు విస్మయం వ్యక్తం చేశారు.





రాందాస్ అంతిమయాత్ర

కన్నీటి వీడ్కోలు

అశ్రునయనాలతో అడ్మిరల్ రాందాస్ అంత్యక్రియలు

రసూల్‌పురా: భారత నావిక దళ మాజీ చీఫ్ అడ్మిరల్ రాందాస్ అంత్యక్రియలు సైనిక లాంచనాలతో శనివారం మధ్యాహ్నం తిరుమలగిరి ఆర్టీసీ కాలనీలోని స్వర్గవాటికలో కుటుంబ సభ్యులు, అధికారుల అశ్రునయనాల మధ్య జరిగాయి. త్రివిధ దళాలు మూడు రౌండ్లు గాలిలో తుపాకులు పేల్చి గౌరవ వందనం చేశారు. త్రివిధ దళాలకు చెందిన ఉన్నతాధికారులు, అధికారులు రాందాస్ పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. తిరుమలగిరి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సామాజిక వేత్త రమా మెల్కోటే, మీరా సంఘమిత్ర, రచయిత దివికుమార్, మానవ హక్కుల వేదిక జీవన్‌కుమార్, తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



'గాంధీ'లో 96 అధ్యాపక వైద్య పోస్టులు భర్తీ

గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో 96 అధ్యాపక వైద్య పోస్టులను భర్తీ చేశారు. సెలక్షన్ కమిటీ నేతృత్వంలో శనివారం సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు. రాష్ట్రంలోని 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 4,356 అధ్యాపక పోస్టులను గౌరవ వేతనం, కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో గాంధీ మెడికల్ కాలేజీలోని 22 విభాగాల్లో 121 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సెలక్షన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కన్వీనర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి, డివిజనల్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటాచారి, సభ్యులు గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, వైస్ ప్రిన్సిపాల్స్ కృష్ణమోహన్, రవీందర్ నేతృత్వంలో శనివారం ఉదయం ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన పూర్తయిన తర్వాత అభ్యర్థులకు వేర్వేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు. 3 ప్రొఫెసర్, 73 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 37 సీనియర్ రెసిడెంట్లు, 8 ట్యూటర్ మొత్తం 121 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా, 2 ప్రొఫెసర్, 71 అసిస్టెంట్ ప్రొఫెసర్, 15 సీనియర్ రెసిడెంట్, 8 ట్యూటర్, మొత్తం 96 పోస్టులను భర్తీ చేసినట్లు సెలక్షన్ కమిటీ కన్వీనర్, గాంధీ ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి తెలిపారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఎంపికైన అర్హుల జాబితాను కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు వివరించారు.



అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న సెలక్షన్ కమిటీ ప్రతినిధులు

'మస్తీ' కార్యక్రమం ప్రారంభం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి..

బంజారాహిల్స్: నిరుపేదల చిన్నారుల జీవితాల్లో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ' కార్యక్రమాన్ని బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ స్టార్టప్ ఓఎస్‌డీ ఎల్.రమాదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిరుపేదల చెంతకు చదువును తీసుకెళ్లడం అభినందనీయమని సీపీ అన్నారు. బాలికా విద్య సమాజాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చు ప్రభుత్వమే భరించాలి

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో ఎన్నికలకు సంబంధించిన పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరించాలని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 'స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు–ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ పారదర్శకత' అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎలక్టోరల్ బాండ్స్ చెల్లవని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసమే అయినా ఆ సొమ్ము ఎవరిది, ఎవరి నుంచి ఎవరికి వెళ్లిందనేది తేలే వరకు కోర్టు పర్యవేక్షణ ఉండాలన్నారు. రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలను డిజిటల్ పేమెంట్ ద్వారా చేపడితే పారదర్శకంగా ఉంటుందన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలన్నారు. నేడు దేశంలో యథేచ్ఛగా చట్ట ఉల్లంఘన జరుగుతుందని తాను ఎన్నికల్లో ఎన్నుకున్న నాయకుడు ఎవరి దగ్గర నుంచి విరాళం తీసుకున్నాడో రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు ద్వారా తెలుసుకునే హక్కు కూడా ఓటరుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, ఐలు గౌరవ అధ్యక్షులు జి.విద్యాసాగర్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

18 లోగా హజ్ యాత్ర రెండో విడత డబ్బులు జమచేయాలి

సాక్షి,సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్రం నుంచి 2024 హజ్ యాత్రకు ఎంపికైన యాత్రికులు ప్రయాణ ఖర్చుల నిమిత్తం చెల్లించే రెండో విడత డబ్బులను మార్చి 18లోగా చెల్లించాలని రాష్ట్ర హజ్ కమిటీ ఈఓ షేక్ లియాకత్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. యాత్రికుల విజ్ఞప్తి మేరకు గడువును ఈ నెల 18 వరకు పొడిగించినట్లు తెలిపారు. హజ్ యాత్రకు ఎంపికైన వారు ఇప్పటికే మొదటి విడుతగా రూ. 82,800 చెల్లించారు. రెండో విడతగా రూ. 1.70 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడవ విడత మొత్తం జమ చేయాల్సిన తేదీని అతిత్వరలో కేంద్ర హజ్ కమిటీ ప్రకటిస్తుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 7 వేల మంది హజ్ యాత్రకు ఎంపికయ్యారని, డబ్బులు చెల్లించని వారి స్థానంలో ఇతరులకు అవకాశం కల్పిస్తామన్నారు. డబ్బు చెల్లించి వారు ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు పాస్ పోర్టు రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయంలో జమచేయాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ లేదా యూనియన్ బ్యాంక్‌లో కేంద్ర హజ్ కమిటీ అకౌంట్‌లో నగదు జమ చేయాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు www.hajcommite.gov.in సందర్శించాలన్నారు.

వేడుకగా స్వామివారి చక్రస్నానం

- గోవింద నామస్మరణతో మార్మోగిన పరిసరాలు
- నేడు పుష్పయాగంతో ముగియనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు



టీటీడీ ఆలయ కోనేరులో స్వామివారి చక్రస్నాన దృశ్యాలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని టీటీడీ శ్రీవారి నాల్గవ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా 9వ రోజు ఉదయం స్వామివారి చక్రస్నాన ఘట్టాన్ని ఆలయంలోని కోనేరులో అర్చకులు, వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చక్రస్నాన ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలన్నీ మార్మోగాయి. సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు ఆలయంలో నిర్వహించే పుష్పయాగంతో ఈ సారి బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.

బీజేవైఎం జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడిగా నరేష్



నరేష్‌కు నియామక పత్రాన్నిస్తున్న శ్రీనివాస్

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా మక్కల నరేష్‌ను నియమిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ నియామకం అందజేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకట్‌స్వామి, హైదరాబాద్ సెంట్రల్ జోన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ, హైదరాబాద్ సెంట్రల్ జోన్ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వల్లపు శంకర్‌లతో పాటు డివిజన్ నాయకులు గణేష్ యాదవ్, రామాంజనేయులు, గోర్క లక్ష్మీనారాయణ, రాజకళ, ఓర్సు రమేష్, సాయిరెడ్డి, రమ్య, నాగలక్ష్మీ, మారెమ్మ, కరుణాకర్, వరికుప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల ఎన్నికల ప్రతిజ్ఞ'



బంజారాహిల్స్: సైదాబాద్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ విద్యార్థులు శనివారం ఎన్నికల ప్రతిజ్ఞ చేశారు. జీహెచ్‌ఎంసీ మెహిదీపట్నం ఎన్నికల సిబ్బంది హాజరై వారిచే ప్రతిజ్ఞ చేయించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఓటు ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్‌లపై కొరడా



వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని నందినగర్ బస్ స్టాప్‌కు దారి తీసే కాలనీలో నిత్యం రోడ్ల కిరువైపులా పెద్ద ఎత్తున అక్రమపార్కింగ్‌లు జరుగుతున్నాయి. ఈ సమస్యను స్థానిక కాలనీవాసులు ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించారు. శనివారం ఇక్కడ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్లకిరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలకు జరిమానాలు విధించారు.

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు

బంజారాహిల్స్: రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాలివీ... జూబ్లీహిల్స్ జర్నలిస్టుకాలనీ ప్లాట్‌నెంబర్ ఏ-7, ఏ-8 వెనుక 800 గజాల ప్రభుత్వ స్థలాన్ని పురుషోత్తంరెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేపట్టాడు. ఫిర్యాదు అందుకున్న షేక్‌పేట మండల అధికారులు కబ్జా స్థలాన్ని పరిశీలించేందుకు వెళ్లగా పురుషోత్తంరెడ్డితో పాటు కుటుంబసభ్యులు అడ్డుకుని దుర్భాషలాడారు. తహసీల్దార్ అనితారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు పురుషోత్తంరెడ్డిపై ఐపీసీ సెక్షన్ 447, 427, 353, రెడ్ విత్ 34 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'హోటల్ ఆర్ట్ ఫెయిర్' ప్రారంభం



పంజగుట్ట: నగరంలో మొదటిసారి హోటల్ ఆర్ట్ ఫెయిర్ కళా ప్రదర్శన శనివారం ప్రారంభమయ్యింది. సోమాజిగూడలోని పార్క్ హోటల్‌లో ఆర్టిక్స్ ఆధ్వర్యంలో దేశంలో ఢిల్లీలో మొదటి సారి హోటల్ ఆర్ట్ ఫెయిర్ నిర్వహించగా రెండవ సారి నగరంలో ఏర్పాటు చేశారు. హోటల్‌లోని గదుల్లో ఉన్న సామగ్రి మొత్తం తొలగించి అందమైన పెయింటింగ్స్, ఆభరణాలు, కళాత్మక రూపాలు, టెక్స్ టైల్ ఆర్ట్‌లను అమర్చి ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుందని ఆర్టిక్స్ సహ వ్యవస్థాపకురాలు పాయల్ కపూర్ తెలిపారు. ఈ ప్రదర్శనను ఫ్యాషన్ డిజైనర్, పారిశ్రామికవేత్త పింకీ రెడ్డి ప్రారంభించి కళాకారులు రూపొందించిన కళాకృతులను వీక్షించారు. దేశ, విదేశాల నుంచి 42 మంది కళాకారులు వారి స్టాల్స్ ఏర్పాటు చేసుకున్నారు.

NOTICE
IN THE COURT OF THE IV SENIOR CIVIL JUDGE: CCC AT HYDERABAD
EP NO.743 of 2022

BETWEEN:
1 .Vijay Kumar Badal S/o. Late Omprakash Badal A/a.55 yrs, Occ:business Being rep by GPA Shyam Sunder Badal S/o.Late Omprakash Badal
2 . Sitarani Badal W/o.Late Omprakash Badal A/a.82 yrs, Occ:house wife Both are R/o.1-1-427/1, Bakaram, Hyderabad-500380
...Decree Holders
And
1.M/s.Commercial Flats Building Corporation (a regd Partnership firm being rep by its Managing Partner) Mr.K.R.Talwar, Regd off: A-102, Sathya Apartments, MCH.No.10-1-19, Masab Tank, Hyderabad-500028
2.K.R.Talwar, S/o not known Age:Major, Occ: Managing Partner Regd off: A-102,Sathya Apartments, MCH.No.10-1-19, Masab Tank Hyderabad-500 028, Debtors
...Judgement

Please take notice that my clients Vijay Kumar Badal and another filed EP No.743 of 2022 on the file of IV Senior Civil Judge, CCC,Hyderabad against you two (defendant No.1 & 2).Take notice that the matter stands posted for appearance on 1-04-2024 at 10.30 a.m.before the above referred Court.

(BY ORDER OF THE COURT)
Sd/- A.L.RAJU, M.B.LEELA MADHURI, Advocates
H.NO.15,Street No.1,Himayath Nagar, Hyderabad

38 కేంద్రాలు..
8164 విద్యార్థులు

- పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- నిఘా నీడన పరీక్షలు
- ప్రతి కేంద్రంలోనూ సిట్టింగ్ స్క్వాడ్
- పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

బంజారాహిల్స్: పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేసింది. విద్యా శాఖ ఖైరతాబాద్ జోన్ కిందికి వచ్చే బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వర కాలనీ, సోమాజిగూడ, ఖైరతాబాద్, షేక్‌పేట, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ, వెంగళరావునగర్, అమీర్‌పేట, సనత్‌నగర్ డివిజన్ల పరిధిలో ఉన్న 17 ప్రభుత్వ ఉన్నత, 11 రెసిడెన్షియల్, రెండు ఎయిడెడ్, 145 ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 8,164 విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.

- ఇందులో బాలురు 4,125 కాగా, బాలికలు 4,039 మంది ఉన్నారు.
- పరీక్షల కోసం 38 కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- ఇప్పటికే ప్రశ్నా పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో 19, పంజగుట్ట పోలీస్ స్టేషన్ పరిధికి 15, గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధి కిందికి 4 పరీక్షా కేంద్రాలు రానుండడంతో ఆయా ఠాణాల్లో ఇప్పటికే సీజ్ చేసిన ప్రశ్నాపత్రాల బాక్స్‌లను భద్రపరిచారు.

8164 మంది విద్యార్థులు...

ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలకు 17 ప్రభుత్వ పాఠశాలల నుంచి 1345 మంది, 11 రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి 664 మంది, రెండు ఎయిడెడ్ స్కూళ్ల నుంచి 32 మంది, 145 ప్రైవేటు పాఠశాలల నుంచి 6123 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.



గతి ప్రభుత్వ పాఠశాల పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

38 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు...

పది పరీక్షలకు మొత్తం 38 కేంద్రాలు ఏర్పాటు చేయగా కేంద్రానికి ఒకరు చొప్పున 38 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను నియమించారు. అలాగే 38 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, నలుగురు రూట్ ఆఫీసర్లు, నలుగురు కస్టోడియన్లు, 459 మంది ఇన్విజిలేటర్లు, 17 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 38 సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు.

- బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ రూట్ ఆఫీసర్‌గా రామలింగయ్య, పంజగుట్ట పోలీస్‌స్టేషన్ రూట్ ఆఫీసర్‌గా వికారుద్దీన్‌ను నియమించారు.

పరీక్షా కేంద్రాలు ఇవే...

- గతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-7
- ఫిలింనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: ఫిలింనగర్
- ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12
- శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: శ్రీరామ్‌నగర్
- జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: జవహర్‌నగర్
- యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: యూసుఫ్‌గూడ చౌరస్తా
- రహమత్‌నగర్ హైస్కూల్: రహమత్‌నగర్
- సాయిరాం హైస్కూల్: శ్రీకృష్ణానగర్
- సరస్వతీ హైస్కూల్: శ్రీకృష్ణానగర్
- శ్రీచైతన్య స్కూల్: యూసుఫ్‌గూడ
- సెయింట్ ఆల్ఫాన్సిస్ స్కూల్: బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-8
- సెయింట్ జోసఫ్ స్కూల్: బంజారాహిల్ ఉదయ్‌నగర్
- సరస్వతీ హైస్కూల్: ఉదయ్‌నగర్, బంజారాహిల్స్
- రేడియంట్ హైస్కూల్: ఎల్లారెడ్డిగూడ
- సెయిట్ ఆల్ఫొన్సస్ స్కూల్: కళ్యాణ్‌నగర్
- ఆస్టిడ్‌రో హైస్కూల్: కార్మికనగర్
- హైదరాబాద్ సెంట్రల్ స్కూల్: ఎర్రగడ్డ
- ఎంజీఎం హైస్కూల్: శ్రీకృష్ణదేవరాయనగర్
- నారాయణ కాన్సెప్ట్ స్కూల్: జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్-5
- సెయింట్ అల్ఫొన్సెస్ స్కూల్: సిద్ధార్థనగర్
- గౌతమ్ మోడల్ స్కూల్: అమీర్‌పేట
- శ్రీచైతన్య హైస్కూల్: అమీర్‌పేట
- కృష్ణవేణి స్కూల్: రహమత్‌నగర్
- గుడ్ సమరిటన్ హైస్కూల్: వెంగళరావునగర్
- రాజ్‌భవన్ హైస్కూల్: సోమాజిగూడ
- షాదాన్ హైస్కూల్: ఖైరతాబాద్
- నిర్మల హైస్కూల్: ఖైరతాబాద్
- రేడియంట్ హైస్కూల్: ఖైరతాబాద్
- క్వీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్: శ్రీనగర్‌కాలనీ
- శ్రీసరస్వతీ విద్యామందిర్: వెంకటరమణకాలనీ
- సెయింట్ జోసఫ్ హైస్కూల్: బోరబండ
- బోరబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల: బోరబండ
- క్యాస్టిల్‌టౌన్ స్కూల్: రాజీవ్‌నగర్
- శాంతి విద్యానికేతన్: రహమత్‌నగర్
- షేక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల: షేక్‌పేట
- డైమండ్ జూబ్లీ హైస్కూల్: టోలిచౌకి
- స్టామ్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్: టోలిచౌకి
- ప్రామిసింగ్ స్కాలర్ హైస్కూల్: టోలిచౌకి



పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాను చూపిస్తున్న హెచ్‌ఎం యాదగిరి



బెంచీలపై హాల్ టికెట్ నెంబర్లు వేస్తున్న ఉపాధ్యాయులు

కుల గణనతోనే సామాజిక న్యాయం

పంజగుట్ట: కుల గణన ద్వారానే సామాజిక న్యాయం, విధాన రూపకల్పన సాధ్యం అవుతుందని ప్రజా తెలంగాణ సభ్యులు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రభుత్వం కులగణనపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో చర్చించి ఏకగ్రీవంగా తీర్మానం చేసి దాని అమలు దిశగా జీవో జారీచేసిన ముఖ్యమంత్రికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.మురళీమనోహర్, ప్రొఫెసర్ తిరుమలి, ప్రొఫెసర్ సింహాద్రి, దేవళ్ల సమ్మయ్య, పృధ్వీరాజ్ చౌహాన్‌లు మాట్లాడుతూ... కులగణన వల్ల సామాజిక, విద్యాపర, సాంస్కృతిక, ఉద్యోగ, వృత్తిపర, సంపద, రాజకీయ పర విలువైన సమాచారం అందరికీ లభిస్తుందన్నారు.

వయోపరిమితి పెంచాలి

హిమాయత్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు వయోపరిమితిని 46 ఏళ్ల నుంచి 51 ఏళ్లకు పెంచాలని తెలంగాణ నిరుద్యోగుల సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్. వెంకట్ నారాయణ, మంజుల రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ... గ్రూప్-1 పరీక్షతో పాటు ఇతర పోటీ పరీక్షల అర్హతకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితి 46 నుంచి 51 ఏళ్లకు ఈ ఒక్కసారి ఏజ్ లిమిట్ 5 ఏళ్ళు పెంచి తమకు న్యాయం చేయాలన్నారు. 50 ఏళ్లు నిండిన వారు 5 లక్షల మందికి పైగా ఉన్నారని, వయస్సు అయిపోతున్న దృష్ట్యా సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత న్యాయ సేవలు

వెంగళరావునగర్: న్యాయ రాజ్యాంగ హక్కుల జాతీయ సమితి ఆధ్వర్యంలో నగరంలోని ఓబీసీలకు ఉచిత న్యాయ అవగాహన సేవలు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సమితి నాయకుడు పి.ఉత్తమ్ కుమార్ తెలిపారు. వివరాలకు ఫోన్: 90594 49615లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

శస్త్రచికిత్సల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

లక్డీకాపూల్: వైద్య రంగంలో ముఖ్యంగా శస్త్ర చికిత్సల్లో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పలువరు వక్తలు పేర్కొన్నారు. సైద్ధాంతిక పరిజ్ఞానం, అనుభవంపై ఆచరణాత్మకమైన కలయిక అవసరమని అభిప్రాయపడ్డారు. శనివారం నిమ్స్ ట్రామా బ్లాక్ ఆడిటోరియంలో కార్డియోవాస్క్యులర్, థొరాసిక్ సర్జరీ విభాగం నియమ నిబంధనలపై రెండు రోజుల సీటీవీఎస్ బూట్ క్యాంప్‌ను నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బీరప్ప, డీన్ డాక్టర్ లిజ రాజశేఖర్, సీటీవీఎస్ హెచ్‌ఓడీ డాక్టర్ మాలెంపాటి అమరేష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రోచర్‌ను విడుదల చేశారు. శస్త్ర చికిత్సల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించడంతో పాటు నిబద్ధత, అభిరుచి చాలా అవసరమన్నారు. ఇలాంటి సదస్సులు, ప్యానెల్ డిస్కషన్లు, ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు ఆపరేషన్లు విజయవంతం కావడానికి పునాదిగా నిలుస్తాయన్నారు. కార్డియోవాస్కులర్, థొరాసిక్ సర్జరీ రంగంలో సామూహిక అవగాహన, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. సదస్సులో డాక్టర్ టి.రామకృష్ణదేవ్, డాక్టర్ పీఎస్ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని నిమ్స్ డైరెక్టర్ పేషీ ముట్టడి

లక్డీకాపూల్: నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే బకాయిలను చెల్లించాలని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వెంకటేష్, ఇ.నర్సింహులు డిమాండ్ చేశారు. కార్మికులకు ఎరియర్స్ చెల్లించడంలో ఉన్నతాధికారులు కుంటి సాకులు చెపుతూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం గత ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో పెరిగిన వీడిఏ బకాయిలను అసెంబ్లీ ఎన్నికలలో ఒక రోజు వేతనం బకాయిలను చెల్లించాలంటూ డైరెక్టర్ పేషీ ముందు బైఠాయించారు. ఈ బకాయిలకు సంబంధించిన ఫైల్ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్, డైరెక్టర్ పేషీ అధికారులు తమ దగ్గర లేదంటే తమ దగ్గర లేదంటూ దాటవేత ధోరణిని అవలంభించడాన్ని ఆక్షేపించారు. ఈ విషయంలో నిమ్స్‌లోని కార్మిక సంఘాలన్నీ ఏకమై తమ గళం విప్పడంతో దిగొచ్చిన యాజమాన్యం సోమవారం నాటికి ఎరియర్స్ అన్ని చెల్లిస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం గమనార్హమన్నారు. ఈ విషయంపై స్పందించిన డైరెక్టర్ డాక్టర్ బీరప్ప రెండు నెలల ఎరియర్స్, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు.

కవిత అరెస్టు వెనుక బీజేపీ హస్తం



బోరబండలో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



కేబీఆర్ నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

రహమత్‌నగర్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు వెనుక ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పన్నిన కుట్ర ఉందని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోరబండ బస్ స్టాప్ వద్ద శనివారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నల్ల బాడ్జీలు ధరించి, మోదీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య, బీఆర్ఎస్ నాయకులు కృష్ణ మోహన్, విజయ్‌కుమార్, నర్సింహారెడ్డి, సంతోష్‌కుమార్, బాబురావు, యూసుఫ్, అరుణ్‌కుమార్, లియాకత్‌అలీ పాల్గొన్నారు.

కవిత అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

వెంకటేశ్వరకాలనీ: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా, అప్రజాస్వామికంగా అరెస్ట్ చేశారంటూ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరసన గళమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ కేబీఆర్ పార్కు వద్ద బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్‌లతో కార్యకర్తలు పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీఎస్ఐఐసీ మాజీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు పాల్గొన్నారు.

సందడిగా 'విల్లామేరి' పూర్వ విద్యార్థుల సమ్మేళనం



విల్లామేరీ కాలేజీలో స్టెప్పులు వేస్తున్న విద్యార్థినులు

పంజగుట్ట: విల్లామేరీ మహిళా కాలేజీలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు డీజేకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా గడిపారు. 1998 నుంచి ఇక్కడ చదువుకున్న అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థినులు సుమారు వెయ్యి మంది వరకు హాజరై కాలేజీలో ఏం అభివృద్ధి జరిగింది, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఇంకా ఏం కావాలి సలహాలు సూచనలు ఇచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్సాహంగా గడిపారు. కాలేజీ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఫిల్లోమీనా, సెక్రటరీ చిన్నమ్మ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ రేవతి దేవి, పూర్వ విద్యార్థుల కన్వీనర్ డాక్టర్ కె.నవీన్‌కుమార్‌లు విద్యార్థినులకు సందేశం ఇచ్చారు.

బిల్డర్‌ను బెదిరించిన సెక్షన్ ఆఫీసర్, విలేకరి రిమాండ్

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్-10సీలోని ప్లాట్ నెంబర్ 152కు చెందిన భవన యజమానిని రూ. 1.20 కోట్లు ఇవ్వాలంటూ డిమాండ్ చేసిన జీహెచ్‌ఎంసీ జూబ్లీహిల్స్ సర్కిల్-18 సెక్షన్ ఆఫీసర్ తోట విశాల్‌కుమార్, ప్రజాప్రశ్న పత్రికా విలేకరి ఆకుల కిరణ్‌గౌడ్‌లను జూబ్లీహిల్స్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలివీ... జూబ్లీహిల్స్‌లో కృష్ణప్రసాద్ అనే వ్యాపారి ఇంటి నిర్మాణం చేపట్టాడు. మూడో అంతస్తు అక్రమంగా నిర్మిస్తున్నాడని విలేకరి కిరణ్‌గౌడ్ జీహెచ్‌ఎంసీ అధికారులకు, ప్రజావాణిలో, ఈవీడీఎం అధికారులకు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు తన పేరుతో ఫిర్యాదు చేశారు. విచారించాల్సిందిగా సెక్షన్ ఆఫీసర్ విశాల్‌కు సంబంధిత అధికారులు లేఖ రాశారు. దీంతో విశాల్ ఈ భవన యజమాని వద్దకు వెళ్లి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుపుతున్నారని సీజ్ చేస్తున్నట్లుగా బెదిరించి ఈ నిర్మాణం జరగాలంటే విలేకరి కిరణ్‌గౌడ్‌తో మాట్లాడుకోవాలని సలహా ఇచ్చాడు. కిరణ్‌గౌడ్‌ను కూడా పరిచయం చేశారు. వీరిద్దరూ కలిసి రూ. కోటి ఇరవై లక్షలు డిమాండ్ చేసి ఇవ్వకపోతే పనులు జరగవని హెచ్చరించారు. దీంతో బాధితుడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనను డబ్బుల కోసం బెదిరిస్తున్న సెక్షన్ ఆఫీసర్ విశాల్, రిపోర్టర్ కిరణ్‌గౌడ్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా ఏ1 విశాల్, ఏ2 కిరణ్‌గౌడ్‌లపై పోలీసులు ఐపీసీ సెక్షన్ 120 (బి), 384, 506ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరి ఫోన్లతో పాటు కిరణ్‌గౌడ్‌కు చెందిన స్విఫ్ట్ కారు (ఏపీ09 సీవీ 1690)ను సీజ్ చేశారు.

బస్సులో ప్రయాణికుడి ల్యాప్‌టాప్ చోరీ

వెంగళరావునగర్: బస్సులో నిద్రిస్తున్న ఓ ప్రయాణికుడి ల్యాప్‌టాప్ చోరీకి గురైంది. మధురానగర్ పోలీసుల సమాచారం మేరకు... అనంతపురం జిల్లాకు చెందిన ఎం.లక్ష్మీనాథ్ టీసీఎస్ కంపెనీలో ఐటీ ఎనలిస్ట్‌గా పనిచేస్తుంటాడు. ఈ నెల 12న రాత్రి అనంతపురం జిల్లా గుత్తి బస్టాండ్‌లో బస్సు ఎక్కి ఉదయం 7.30కు హైదరాబాద్(అమీర్‌పేట) స్టాప్‌లో దిగాడు. బస్సు దిగుతూ బ్యాగ్ చెక్ చేసుకోగా అతని ల్యాప్‌టాప్ కనిపించలేదు. బస్సులో డ్రైవర్‌తో పాటు ప్యాసింజర్లను విచారించినా ఫలితం లేదు. దాంతో శనివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరుణాగోపాల్‌కు 'అద్రాజా-నారీ శక్తి సమ్మాన్' అవార్డు



లక్డీకాపూల్: బీజేపీ నాయకురాలు, ఫౌండేషన్ ఫర్ ఫ్యూచరిస్టిక్ సిటీస్ అధ్యక్షురాలు, కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ బోర్డు డైరెక్టర్ కరుణాగోపాల్ వర్తకవికి అమిటీ గ్లోబల్ యూనివర్శిటీ ప్రతిష్టాత్మక 'అద్రాజా-నారీ శక్తి సమ్మాన్' అవార్డును అందజేసింది. ఢిల్లీలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. పట్టణ సంస్కరణలు, ఆవిష్కరణలు, పాలన, పాలసీ రంగాలలో రెండు దశాబ్దాలుగా ప్రశంసనీయమైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు. ఈ అవార్డులు కరుణాగోపాల్‌తో పాటు లక్ష్మీసింగ్ (ఐపీఎస్), రాజ్యసభ మాజీ సభ్యుడు రూపా గంగూలీ, కథక్ డ్యాన్సర్ పద్మశ్రీ శోవన నారాయణ్‌కు దక్కాయి. ఇదిలా ఉండగా కరుణాగోపాల్‌ను దుబాయ్‌లో జరిగే ఫ్లాగ్‌షిప్ ఈవెంట్-వరల్డ్ గవర్నమెంట్ సమ్మిట్‌లో ప్రసంగించడానికి యూఏఈ ప్రధాని తమ ఆహ్వానించారు.

క్లుప్తంగా...

గవర్నర్ కార్యదర్శి సురేంద్ర మోహన్ బదిలీ

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశానికి అదనపు బాధ్యతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర గవర్నర్ కార్యదర్శిగా దీర్ఘకాలంగా కొనసాగుతున్న సురేంద్ర మోహన్‌ను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశానికి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు.

థానే న్యాయ్‌యాత్రకు జగ్గారెడ్డి

- కరచాలనం చేసిన రాహుల్



సాక్షి, హైదరాబాద్: భారత్ న్యాయ్‌యాత్రలో పాల్గొనేందుకు థానే వెళ్లిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డిని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పలకరించారు. శనివారం మధ్యాహ్నం థానేకు రాహుల్‌గాంధీ చేరుకున్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి కనిపించడంతో.. రాహుల్ దగ్గరకు పిలిచి కరచాలనం చేసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాత్రలో ముందుకు సాగిపోయారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాహుల్‌ను కలిసి యాత్రలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.

ప్రణీత్‌రావుకు వారం రోజుల పోలీస్ కస్టడీ

- అనుమతించిన నాంపల్లి కోర్టు

సాక్షి, హైదరాబాద్: ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును వారం రోజుల పాటు పోలీస్ కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతించింది. ఈ నెల 17 నుంచి 23 వరకు ప్రణీత్‌రావును విచారణ చేపట్టవచ్చని ఆదేశించింది. తనకు అప్పగించిన పనినే కాకుండా ఇతరుల సమాచారాన్ని రూపొందించారని, నిఘా సమాచారాన్ని కూడా తన పెన్‌డ్రైవ్‌లో లోడ్ చేసుకున్నారని, పెద్ద ఎత్తున హార్డ్ డిస్కులను ధ్వంసం చేసినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అతడిని తమ కస్టడీకి తీసుకుని విచారణ జరపాలని పోలీసులు కోరగా, న్యాయస్థానం అంగీకరించింది. ఆదివారం(నేడు) చంచల్‌గూడ జైలు నుంచి పంజాగుట్ట పోలీసులు ఆయన్ను కస్టడీలోకి తీసుకోనున్నారు.

17 లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ పోటీ

సాక్షి, హైదరాబాద్: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ మంద ప్రభాకర్ తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీతో పొత్తులకు సిద్ధపడ్డా.. పార్టీ ఆశించిన స్థానాల్లో బీఆర్ఎస్ సీట్లను కేటాయించకపోవడం వలన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పొత్తుని కొనసాగించడానికి ఒప్పుకోలేదని తెలిపారు. త్వరలోనే ఆయా స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలను మాయావతి ప్రకటిస్తారన్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయడం బాధాకరమన్నారు. బహుజన రాజ్య స్థాపన కోసం కలిసి ముందు కెళ్తున్న సందర్భంలో ప్రవీణ్‌కుమార్ నిర్ణయం పార్టీ శ్రేణులను బాధించిందని చెప్పారు.

ఈడీ కస్టడీకి కవిత

- ఈ నెల 23న మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఆదేశాలు
- అంతకుముందు సుదీర్ఘంగా ఇరుపక్షాల వాదనలు
- సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా అరెస్టు చట్టవిరుద్ధమన్న కవిత లాయర్లు
- నిబంధనల మేరకే అదుపులోకి తీసుకున్నామన్న ఈడీ
- కుంభకోణంలో ఆమె పాత్రపై ఆధారాలు ఉన్నాయని వివరణ
- కవిత భర్త అనిల్, ముగ్గురు వ్యక్తిగత సిబ్బందికి ఈడీ నోటీసులు!
- సోమవారం ఢిల్లీలో విచారణకు రావాలని సూచన

ఏడు రోజులపాటు కస్టడీకి అప్పగించిన ఢిల్లీ అవెన్యూ కోర్టు



శనివారం రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల ఈడీ కస్టడీకి అప్పగించింది. తిరిగి ఈ నెల 23న మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి కోర్టులో హాజరుపర్చాలని ఈడీ అధికారులను ఆదేశించింది. ఈడీ కవితను శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో అరెస్టు చేసి, ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం ఇద్దరు వైద్యులను ఈడీ కార్యాలయానికి పిలిపించి వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఉదయం 11.30 సమయంలో ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు ముందు హాజరుపర్చారు. మద్యం స్కాం కేసుకు సంబంధించి కవిత నుంచి కీలక అంశాలు రాబట్టాల్సి ఉందని, ఆమెను 10 రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు.

అరెస్టు అక్రమం: కవిత తరఫు న్యాయవాది

కవిత అరెస్టు అక్రమమని ఆమె తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి కోర్టుకు చెప్పారు. శుక్రవారం కవితను అరెస్టు చేసిన ఈడీ అధికారులు.. ఆమెను కలిసేందుకు తమకు అనుమతివ్వలేదని, విచారణకు ముందు ఆమెతో మాట్లాడేందుకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వాలని కోరారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ నాగ్‌పాల్.. కవితతో మాట్లాడేందుకు అనుమతించారు. కాసేపటి తర్వాత విచారణ తిరిగి ప్రారంభించారు. సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తదుపరి విచారణ వరకూ కవితపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోబోమని ఈడీ హామీ ఇచ్చిందని న్యాయవాది విక్రమ్ చౌదరి గుర్తు చేశారు. కానీ ఆ హామీని ఉల్లంఘించి కవితను అక్రమంగా అరెస్ట్ చేసిందని చెప్పారు. ఇలా సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న సమయంలో కవితను అరెస్టు చేయడాన్ని బ్లాక్‌డేగా అభివర్ణించారు. సుప్రీంకోర్టు మహిళలను విచారించే అంశంలో నళిని చిదంబరం వేసిన పిటిషన్‌కు కవిత పిటిషన్‌ను జతచేసి, విచారణకు చేపట్టిందని న్యాయమూర్తికి వివరించారు.

నిబంధనల మేరకే అరెస్టు చేశాం: ఈడీ

కవితను నిబంధనల మేరకే అరెస్టు చేశామని ఈడీ తరఫు న్యాయవాది జోసెఫ్ హుస్సేన్ కోర్టుకు విన్నవించారు. పత్రికల్లో వచ్చిన విషయాలను పరిగణనలోకి తీసుకోవద్దని న్యాయమూర్తిని కోరారు. తర్వాతి 10 రోజుల్లో సమన్లు ఇవ్వబోమని మాత్రమే సెప్టెంబర్ 15న సుప్రీంకోర్టుకు ఈడీ చెప్పిందని.. విచారణ నుంచి మినహాయింపు ఇవ్వలేదని వివరించారు. ఒక ఆర్డర్ అనుకూలంగా ఉంటే దానిని నిరవధిక కాలానికి వర్తింపజేసుకోవద్దని, ఇతరులకు ఇచ్చిన ఉత్తర్వులను, మధ్యంతర ఉత్తర్వులను మొత్తానికి వర్తించుకోవడం సరికాదని స్పష్టం చేశారు. కవితపై తీవ్ర చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని, కవిత సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి మాత్రమే చేశారని జోసెఫ్ వివరించారు. లిక్కర్ స్కాం కేసులో కవిత పాత్రపై ఆధారాలు ఉన్నాయని, ఆమె నుంచి కీలక అంశాలు రాబట్టేందుకు పది రోజులు ఈడీ కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇరువర్గాల వాదనలను విన్న రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి.. సాయంత్రం 4.30 గంటలకు తీర్పు వెలువరించారు. కవితను ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి అనుమతించారు.

నా అరెస్టు అక్రమం: కవిత

ఈడీ అదుపులో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో కోర్టుకు హాజరయ్యే ముందు మీడియాతో మాట్లాడారు. తనను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. దీనిపై పోరాటం చేస్తామని చెప్పారు. కాగా కవిత భర్త అనిల్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, కవిత పీఏలు రాజేశ్, అశోక్ కౌశిక్ తదితరులు రౌజ్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. కోర్టులో జరిగిన వాదనలు విన్నారు.

కవిత భర్త అనిల్, వ్యక్తిగత సిబ్బందికి ఈడీ నోటీసులు!

కవిత భర్త అనిల్‌కు, ఆమె వ్యక్తిగత సిబ్బంది ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వారిని సోమవారం ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొన్నట్టు సమాచారం. హైదరాబాద్‌లో సోదాల సందర్భంగా ఈడీ అధికారులు ఈ నలుగురి ఫోన్లను సీజ్ చేశారు కూడా.

కవిత ఆధారాలను నాశనం చేశారు
కోర్టులో వేసిన కస్టడీ పిటిషన్‌లో ఈడీ

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను సీఆర్‌పీసీ సెక్షన్ 167(2) రెడ్ విత్ ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ)–2002లోని సెక్షన్ 65 ప్రకారం పది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ రౌజ్ అవెన్యూ కోర్టులో పిటిషన్ వేసింది. అందులో పేర్కొన్న మేరకు.. "స్కాం ప్రధాన సూత్రధారుల్లో కవిత కూడా ఒకరు. శరత్‌చంద్రారెడ్డి, మాగుంట రాఘవ, శ్రీనివాసులరెడ్డి, ఆప్ నేతలతో కలసి ఆమె కుట్రకు పాల్పడ్డారు. ఢిల్లీ లిక్కర్ పాలసీతో లబ్ధి పొందేందుకు రూ.100 కోట్ల ముడుపులు అందించారు. కొందరు మధ్యవర్తులతో ముడుపులు చెల్లించేందుకు కేజ్రీవాల్, సిసోడియాలతో పథకం వేశారు. ఈ ముడుపులకు బదులుగానే లిక్కర్ వ్యాపారంలో కవితకు వాటా దొరికింది. ఈ ముడుపులకు సంబంధించి ఆధారాలు ఉన్నాయి. పలువురు నిందితుల ఇచ్చిన వాంగ్మూలాలలోనూ కవిత పాత్రకు ఆధారాలు దొరికాయి. వీటిపై ఆమెను ప్రశ్నిస్తే తప్పుడు సమాచారం ఇచ్చారు. దర్యాప్తును జాప్యం చేయడం కోసం కోర్టుల్లో వ్యాజ్యాలు వేశారు. స్వచ్ఛందంగానే 9 ఫోన్లను తీసుకొచ్చి ఈడీకి అప్పగించి, బలవంతంగా తీసుకున్నారని ఆరోపించారు. ఆమె వాడిన ఫోన్, అధికారులకు అప్పగించిన ఇతర ఫోన్లలోని డేటాను తొలగించి ఫార్మాట్ చేశారు. దీనిపై ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. స్కాంలో తన పాత్రకు సంబంధించిన సాక్ష్యాలను ధ్వంసం చేయడానికే ఫార్మాట్ చేసినట్టు భావిస్తున్నాం" అని ఈడీ పేర్కొంది.

కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళనలు

నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం ఆధ్వర్యంలో రాస్తారోకో.. సాయికి అంటుకున్న మంటలను ఆర్పే యత్నం

సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది. పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల ప్రధాని మోదీ దిష్టి బొమ్మల దహనం, రాస్తారోకోలు, ధర్నాలతో బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు నిరసన తెలిపాయి. ఆందోళనలకు బీఆర్ఎస్ పిలుపు నేపథ్యంలో పోలీసులు పలుచోట్ల శనివారం తెల్లవారుజాము నుంచే పార్టీ ముఖ్య నేతలను అదుపులోకి తీసుకున్నారు. ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌తో పాటు సిరిసిల్ల, సిద్దిపేట, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, వనపర్తి, నల్లగొండ తదితర చోట్ల నిరసనలు మిన్నంటాయి. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తంచేసింది. లోకసభఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను మానసికంగా దెబ్బతీయాలనే ఆలోచనతో కుట్ర పన్నుతున్నారని పార్టీ నేతలు ఆరోపించారు.

సిరిసిల్లలో బీఆర్ఎస్ నిరసనలో అపశృతి

సిరిసిల్ల: కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో శనివారం చేపట్టిన ధర్నాలో భాగంగా ప్రధాని మోదీ ఫ్లెక్సీపై పెట్రోల్ చల్లి నిప్పంటించారు. ఈ క్రమంలో కోడం సాయి (30) అనే యువకుడికి మంటలంటుకున్నాయి. వెంటనే మంటలార్పి అతడిని ఆస్పత్రికి తరలించారు. కాగా, ఇదే ఆందోళన కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి మహిళా ఎంపీపీలు పరస్పరం ఘర్షణపడి ఒకరినొకరు కొట్టుకోబోయారు. నేతలు వారిని వారించారు.

పొత్తుకు బ్రేక్..

బీఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తుపై బీఎస్పీ వెనకడుగు



సాక్షి, హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తు కుదిరిందని బీఆర్ఎస్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే బ్రేక్ పడింది. బీఆర్ఎస్‌తో పొత్తును విరమించుకుంటున్నట్లు బీఎస్పీ అధిష్టానం నుంచి ఆదేశాలు అందినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. పొత్తు కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇచ్చిన మాట తప్పడం తనకు ఇష్టం లేదని చెప్పడంతోపాటు తాను బీఎస్పీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం నందినగర్‌లో కేసీఆర్‌తో ప్రవీణ్‌కుమార్ శనివారం మధ్యాహ్నం సుమారు మూడు గంటలపాటు సమావేశమై సుదీర్ఘంగా చర్చలు జరిపారు. తన భవిష్యత్తు ప్రస్థానం బీఆర్ఎస్, కేసీఆర్‌తో కొనసాగుతుందని భేటీ అనంతరం ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. ఇదిలాఉంటే ఒకట్రెండు రోజుల్లో ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరతారని ఆయన సన్నిహితవర్గాలు చెప్పాయి. బీఎస్పీతో పొత్తు విచ్ఛిన్నమైన నేపథ్యంలో నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రవీణ్‌కుమార్ పోటీ చేయనున్నారు. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్, హైదరాబాద్ స్థానాలను కేటాయిస్తున్నట్లు ప్రకటించిన బీఆర్ఎస్ తాజా పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల్లోనూ అభ్యర్థులను బరిలోకి దించాలని నిర్ణయించింది. ఇదిలాఉంటే ప్రవీణ్‌కు బీఆర్ఎస్‌లో కీలక పదవి కూడా దక్కే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

కేసీఆర్‌కు ఇచ్చిన మాట తప్పకూడదనే..: ప్రవీణ్

కేసీఆర్‌తో భేటీ ముగిసిన తర్వాత ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌తో కాకుండా ప్రాంతీయ పార్టీలతో బీఎస్పీ పొత్తు పెట్టుకోవాలని అందరితో చర్చించి నిర్ణయించుకున్నాం. అందులోభాగంగా బీఆర్ఎస్‌తో జరిగిన చర్చల ఫలితంగా నాగర్‌కర్నూల్, హైదరాబాద్ స్థానాలు కేటాయించారు. దీనికి బీఎస్పీ జాతీయ నాయకత్వం కూడా అంగీకరించినా బీఆర్ఎస్‌తో పొత్తు కుదుర్చుకోవడం బీజేపీకి నచ్చలేదు. పొత్తును విరమించుకోవాలని బీఎస్పీ అధిష్టానంపై బీజేపీ ఒత్తిడి తెచ్చింది. బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకుంటున్నట్లు మీడియా సమావేశం పెట్టాలని బీఎస్పీ అధిష్టానం నుంచి నాకు ఆదేశాలు అందాయి. పొత్తు కోసం కేసీఆర్‌కు ఇచ్చిన మాట తప్పడం నాకు ఇష్టం లేదు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కేసీఆర్‌తో చర్చించాను. రాబోయే రోజుల్లో కేసీఆర్, బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తా. తెలంగాణ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నా. బహుజన వాదాన్ని ఎన్నటికీ వీడను. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఎస్పీ నుంచి బయటకు రావాలని నిర్ణయం తీసుకున్నా. శ్రేయోభిలాషులతో చర్చించి రాజకీయ నిర్ణయం తీసుకుంటా' అని ప్రవీణ్‌కుమార్ చెప్పారు.

ఆది నుంచీ ఊగిసలాటే...

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఎస్పీ, బీఆర్ఎస్ నడుమ పొత్తు చర్చల్లో మొదటి నుంచీ ఊగిసలాట ధోరణి కనిపించింది. ఓ వైపు పొత్తులకు సంబంధించి కేసీఆర్‌తో చర్చలు జరుగుతున్న నేపథ్యంలోనే తాము దేశంలో ఏ పార్టీతోనూ కలిసి పోటీ చేయడం లేదని బీఎస్పీ అధినేత్రి మాయావతి సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో ప్రకటించారు. అయితే మాయావతి ప్రకటన తెలంగాణకు వర్తించదని ప్రవీణ్ పేర్కొన్నారు. మరోవైపు మాయావతితో కేసీఆర్ మాట్లాడారని కూడా పేర్కొన్నారు. రెండు దఫాలుగా జరిగిన చర్చల్లో బీఎస్పీ మూడు సీట్లు కోరినట్లు ప్రచారం జరగ్గా.. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ స్థానాలను కేటాయిస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. అది జరిగి 24 గంటలు కాకముందే బీఎస్పీని వీడుతున్నట్లు ప్రవీణ్ ప్రకటించి కేసీఆర్‌తో భేటీ అయ్యారు.

ఐపీఎస్ అధికారి నుంచి...

సీనియర్ ఐపీఎస్ అధికారిగా ఉమ్మడి రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేసి తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ప్రవీణ్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత గురుకులాల కార్యదర్శిగా వ్యవహరించారు. గురుకుల విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నతస్థాయికి తెచ్చేందుకు కృషి చేశారు. 'స్వేరోస్' సంస్థ ద్వారా గురుకులాల విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. 2021లో తన పదవికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ప్రవీణ్‌కుమార్ అదే సంవత్సరం ఆగస్టులో మాయావతి సమక్షంలో బీఎస్పీలో చేరారు. రాష్ట్రంలో కాన్షీరాం అధ్యక్షుడిగా ఉన్న 1994 నుంచి రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తూ విఫలమైన బీఎస్పీలో ప్రవీణ్‌కుమార్ చేరడమే అప్పట్లో చర్చనీయాంశమైంది. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎత్తిచూపుతూ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర, పర్యటనలు చేశారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పత్రాల లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ యువతను ఏకం చేయడంలో ఆయన సఫలీకృతమయ్యారు. ఈ నేపథ్యంలో వచ్చిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 107 మంది బీఎస్పీ అభ్యర్థులను బరిలో నిలిపారు. ఆయన స్వయంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని సిర్పూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ మనుగడ కోసం తాను పోరాడిన బీఆర్ఎస్‌తోనే కలిసి నడవాలని నిర్ణయించుకున్నారు.

లిక్కర్ కేసుకు, ప్రజలకు ఏం సంబంధం?

ఢిల్లీ పోలీసులు అరెస్టు చేస్తే ఇక్కడ ధర్నాలెందుకు?: కోమటిరెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసుకు, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధముందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసింది ఢిల్లీ పోలీసులైతే తెలంగాణలో ధర్నాలు చేసి ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని శనివారం ఒక ప్రకటనలో నిలదీశారు. అప్పట్లో చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ధర్నాలు, ర్యాలీలు జరగకుండా అడ్డుకున్న వ్యక్తులే ఇప్పుడు ధర్నాలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీలో జరిగిన విషయాలపై హైదరాబాద్‌లో ధర్నాలెందుకని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలు.. కవితను ఢిల్లీ నుంచి ఈడీ అధికారులు వచ్చి అరెస్టు చేసి తీసుకెళ్తే ఇక్కడ ధర్నాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని కోమటిరెడ్డి అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అక్రమంగా సంపాదించిన డబ్బుతో ప్రత్యేక విమానాలు బుక్ చేసి కార్యకర్తలను ఢిల్లీకి తీసుకెళ్లి అక్కడ ధర్నాలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎవరొస్తారో రండని తొడలు కొట్టి ఇప్పుడు అమాయక కార్యకర్తలను రోడ్ల మీదకు ఎందుకు తెస్తున్నారని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడిప్పుడే వెలుగులు నిండుతున్న తెలంగాణ ప్రజల జీవితాలను కుట్ర రాజకీయాలతో ఇబ్బంది పెట్టొద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

లిక్కర్‌స్కాంతో సంబంధం లేకుంటే కోర్టులను ఆశ్రయించండి

బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్



సాక్షి, హైదరాబాద్: లిక్కర్‌స్కాంతో సంబంధం లేకుంటే న్యాయస్థానాలను ఆశ్రయించాలని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ సూచించారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు సంస్థలు చేస్తున్న పనిని రాజకీయాలతో ముడిపెట్టడం భావ్యం కాదన్నారు. 'మద్యం కుంభకోణంలో కవితను అరెస్ట్ చేశారు. ఏడాది కాలంగా దర్యాప్తు సంస్థలు అనేక ఆధారాలు సేకరించి అరెస్ట్ చేశాయి. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో కూడా సగం మంది మంత్రులు ఈ విషయంలో జైలుకు వెళ్లారు. కేసీఆర్ అభిమానులు, అనుచరులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన అపర భగీరథుడని, నదులకు నడక నేర్పాడని గొప్పలు చెప్తారు. నదులకు నడక సంగతి దేవుడెరుగు కానీ.. మద్యాన్ని మాత్రం ఢిల్లీకి తరలించారు. మద్యం ఇతర రాష్ట్రాలకు తరలించిన చరిత్ర, ఖ్యాతి బీఆర్ఎస్‌కే దక్కింది. దర్యాప్తు సంస్థలు ఆధారాలతో కవితని అరెస్ట్ చేస్తే.. దాన్ని రాజకీయానికి ముడిపెడుతున్నారు. ఇందులో బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. మాకు సంబంధం లేని విషయాన్ని హరీశ్‌రావు బీజేపీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. తప్పు చేసిన వారిని చట్టం వదిలే ప్రసక్తే లేదు. తప్పు చేసిన వారు ముఖ్యమంత్రి బంధువులైనా, కుటుంబ సభ్యులైనా శిక్షార్హులే' అని లక్ష్మణ్ వ్యాఖ్యానించారు.

సాయన్న కుటుంబానికి మళ్లీ చాన్స్?

- కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పోటీకి రెండో కుమార్తె నివేదిత ఆసక్తి
- బీఆర్ఎస్ అభ్యర్థిపై పార్టీలో చర్చ



లాస్యనందిత చిత్రపటం వద్ద రోదిస్తున్న నివేదిత

సాక్షి, హైదరాబాద్/రసూల్‌పురా: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతోపాటే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి కూడా ఉపఎన్నిక నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థిపై పార్టీలో చర్చ మొదలైంది. బీఆర్ఎస్ నుంచి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. లాస్యనందిత తండ్రి సాయన్న కూడా గత అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ అనారోగ్యంతో మరణించారు. సాయన్న కుటుంబానికి భరోసాను ఇచ్చేందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కూతురుకు టికెట్ ఇచ్చారు. ప్రస్తుతం జరిగే ఉప ఎన్నికలోనూ సాయన్న కుటుంబ సభ్యులకే బీఆర్ఎస్ టికెట్ దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాను ఉప ఎన్నికల్లో పోటీలో ఉంటానని సాయన్న రెండో కూతురు నివేదిత శనివారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో చెప్పారు. మిగిలిన పార్టీల నాయకులు ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా సహకరించాలని కోరారు. దీంతో సాయన్న కుటుంబానికి మళ్లీ టికెట్ దక్కుతుందని బీఆర్ఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇదిలాఉంటే డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కంటోన్మెంట్ టికెట్ ఆశించిన మన్నె క్రిశాంక్, ఎర్రోళ్ల శ్రీనివాస్, గజ్జెల నగేశ్ కూడా ఉప ఎన్నికలో టికెట్ ఇవ్వాలని కేసీఆర్‌ను కోరుతున్నారు. ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక కసరత్తులో నిమగ్నమైన కేసీఆర్ త్వరలో కంటోన్మెంట్ ఉప ఎన్నికపైనా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

కాంగ్రెస్‌లోకి వరంగల్ ఎంపీ దయాకర్

- కొండా సురేఖ, మహేశ్‌గౌడ్ సమక్షంలో గాంధీభవన్‌లో చేరిక
- బీఆర్ఎస్‌లో నాపై వివక్ష చూపించారు: ఎంపీ దయాకర్ ఆరోపణ



దయాకర్‌కు కండువా కప్పుతున్న మహేశ్‌కుమార్ గౌడ్. చిత్రంలో మంత్రి కొండా సురేఖ తదితరులు

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ (వరంగల్) కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీభవన్‌లో రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ సమక్షంలో తన అనుచరులతో కలిసి ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దయాకర్ పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే చాలా మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సిద్ధపడినా కేసీఆర్ వాళ్లను బెదిరించి ఆపేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఈ 100 రోజుల్లో కృషి చేశామని, తెలంగాణ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆమె స్పష్టం చేశారు.

ఆరు గ్యారంటీలకు ఆకర్షితుడనై..

పార్టీలో చేరిన అనంతరం ఎంపీ దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అమలు చేస్తోన్న ఆరుగ్యారంటీలకు ఆకర్షితుడనై పార్టీలో చేరానని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి తనకు 30 ఏళ్ల నుంచి మిత్రుడని, ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తానని చెప్పారు. బీఆర్ఎస్‌లో 13 ఏళ్ల పాటు ఉన్నానని, తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని కడియం శ్రీహరి కూతురికి ఎంపీ టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్‌లో దయాకర్‌రావు, కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించారని విమర్శించారు. బీఆర్ఎస్‌లోని అందరు ఎంపీలకూ ప్రొటోకాల్ ఇచ్చినా తనకు ఇవ్వలేదని, కనీసం మీటింగ్‌లకు కూడా సమాచారం ఇచ్చేవారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై బీఆర్ఎస్ వివక్ష చూపిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛగా పనిచేస్తానని దయాకర్ చెప్పారు.

బీసీ కులాలకు నూతన కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి: జాజుల





పార్లమెంట్ ఎన్నికల తర్వాత కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం : మంత్రి పొన్నం

సాక్షి, హైదరాబాద్: ఫెడరేషన్లు, కార్పొరేషన్లు లేని బీసీ కులాలకు నూతనంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జాజుల నేతృత్వంలో బీసీ కులసంఘాల నేతలు కలిశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ సమగ్ర కులగణన కోసం జీవో 26 తీసుకురావడం అభినందనీయమన్నారు. బీసీ కులాలకు నూతనంగా 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రూ.150 కోట్లతో ఇంటింటి సర్వే నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో కులాలవారీగా జనాభా లెక్కలు సేకరిస్తామన్నారు. దీంతో బీసీలకు అన్ని రంగాల్లో దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడానికి కులాల లెక్కలు ఉపయోగపడతాయని తెలిపారు. బీసీ కులాల్లో కార్పొరేషన్ లేని వారికి పార్లమెంట్ ఎన్నికల తర్వాత కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు జాజుల తెలిపారు. కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి, కో చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, పలు కులసంఘాల రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, శేఖర్ సగర, వేముల వెంకటేశ్, కోల శ్రీనివాస్, బాలకృష్ణ నాయి, గోష్క యాదిగిరి, జాజుల లింగం గౌడ్, సిద్ధాంతం శ్యామల, గుంటి మహేశ్ మేరు పాల్గొన్నారు.

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 17-3-2024

వైరల్



డెబ్బై మూడేళ్ల బామ్మ... మాధురితో పోటీపడి డ్యాన్స్ చేసింది!

'డ్యాన్స్ వయసు ఎరగదు' అనే సామెత ఉందో లేదో గాని ఈ వీడియో చూస్తే 'నిజమే సుమీ' అనిపిస్తుంది. ప్రముఖ డ్యాన్స్ రియాలిటీ షో 'డ్యాన్స్ దివానే'లో 73 సంవత్సరాల బామ్మ డ్యాన్స్ వైరల్ అయింది. ఛోబీ అనే బామ్మ 'దేవదాస్' సినిమాలోని మాధురి దీక్షిత్ పాపులర్ పాట 'మార్ డాలా'కు అద్భుతంగా డ్యాన్స్ చేసింది.

రియాల్టీ షో జడ్జీలు మాధురి దీక్షిత్, సునీల్‌షెట్టీలకు ఛోబీ డ్యాన్స్ బాగా నచ్చింది. 'మనసులో ఏది అనిపిస్తే అది చేయాలి. భయం అవసరం లేదు... అని మీరు మాకు చెబుతున్నట్లుగా ఉంది' అని బామ్మను ప్రశంసించింది మాధురి. ఆ తరువాత బామ్మతో కలిసి మాధురి దీక్షిత్ డ్యాన్స్ చేసింది.

'మాధురి అంటే డ్యాన్స్‌కు మరో పేరు. ఆమె పాపులర్ పాటకు డ్యాన్స్ చేయాలంటే సాహసం మాత్రమే కాదు. ప్రతిభ కూడా ఉండాలి. ప్రతిభ, సాహసం మూర్తీభవించిన ఛోబీజీకి అభినందనలు'.

'మాధురితో పోటీపడి డ్యాన్స్ చేయడం మామూలు విషయం కాదు'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో సోషల్ మీడియాలో కనిపించాయి.

సోదర సోదరీమణులారా ఒక లుక్ ఇటు వేయరా



ఒక వీడియా 35 మిలియన్‌ల వ్యూస్‌తో వైరల్ కావడానికి ఎన్ని విన్యాసాలు చేయాలి?

'అబ్బే! అంతక్కర్లేదండి' అని చెప్పడానికి ఇన్‌స్టాగ్రామ్‌లో 35 మిలియన్‌ల వ్యూస్‌తో వైరల్ అయిన ఈ చిన్న వీడియోనే సాక్ష్యం.

కీస్ అనే మహిళ కెమెరా లెన్స్ ముందు పసిబిడ్డను పడుకోబెట్టి 'కెన్ యూ ప్లీజ్ వాచ్ మై బేబీ ఫర్ మీ' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. పసిబిడ్డ అసాధారణ విన్యాసాలేమీ చేయలేదు. కెమెరాను అలా చూస్తూ ఉన్నాడంతే. పసిబిడ్డ తేనెకళ్లు, చివర్లో నవ్విన నిష్కల్మషమైన నవ్వు లక్షలాది మంది ప్రేక్షకులను కదిలించింది. ప్రపంచంలో ఎన్ని భాషలు అయినా ఉండొచ్చు. అయితే శిశువుది మాత్రం విశ్వభాష. అది అందరికీ అర్థమవుతుంది. అందరికీ తెగ నచ్చుతుంది అని చెప్పడానికి, పవర్ ఆఫ్ సింప్లిసిటీకి అద్దం పట్టే ఈ వీడియోనే నిదర్శనం.

సివంగివే సివంగివే... నీ త్యాగమే గుర్తించగా సాహో అంటూ మోకరిల్లదా లోకమే





పాటలు అంటే సరదాగా పాడుకునేవే కావు శక్తి మాత్రలు కూడా. తాజా విషయానికి వస్తే ఇండియన్ ఉమెన్ కబడ్డీ కోచ్ కవితా సెల్వరాజ్ 'రెయిన్ డ్రాప్ ఫౌండేషన్' నిర్వహించిన సమావేశంలో విజయ్ 'బిగిల్' (తెలుగులో విజిల్) సినిమాలో ఏఆర్ రెహమాన్ పాడిన 'సివంగివే' పాట ఎంత ఇన్‌స్పైర్ చేసిందో చెప్పింది. స్వయంగా ఆ పాట పాడింది. డెబ్బై వేలకు పైగా వ్యూస్‌తో ఈ వీడియో దూసుకుపోతోంది.

అట్లీ డైరెక్షన్‌లో వచ్చిన 'బిగిల్' సినిమాలో విజయ్ మహిళా ఫుట్‌బాల్ జట్టుకు కోచ్‌గా నటించాడు. మహిళా క్రీడాకారులలో స్ఫూర్తి, ధైర్యం నింపి విజయం వైపు తీసుకువెళ్లే క్రమంలో వినిపించే పాట సివంగివే. ఈ పాట (తెలుగు)లో నుంచి కొన్ని లైన్లు...

'అడుగులే జలిపించు/ పిడుగులై ఒళ్లు విరుచుకో/ విను వీధి దారిన మెరుపులా/ భూమిని బంతాడు సివంగివే సివంగివే/ తలవంచె మగజాతి నీకే/ నీ త్యాగమే గుర్తించగా/సాహో అంటూ మోకరిల్లదా లోకమే



● కవితా సెల్వరాజ్

ఆటో ప్రయాణంలో అడుగడుగునా ఆనందమే



ఇంగ్లాండ్‌కు చెందిన లియామ్, జావిన్ దంపతులకు మన దేశం అంటే చాలా ఇష్టం. 'దోజ్ హ్యాపీ డేస్' పేరుతో యూట్యూబ్ చానల్ నడుపుతున్న ఈ దంపతులు మన దేశానికి వచ్చారు. వారి స్థాయికి ఏ ఫైవ్ స్టార్ హోటల్‌లోనో ఉండవచ్చు. ఖరీదైన కారులో ప్రయాణించవచ్చు. అలా కాకుండా ఈ డైనమిక్ ద్వయం ఒక ఆటోరిక్షాలో అమృత్‌సర్ నుంచి తమిళనాడు వరకు ఎన్నో ప్రాంతాలు పర్యటించింది.

ఆటోకు 'పీట్' అని పేరు పెట్టి అందంగా అలంకరించారు. ఆటోడ్రైవింగ్ నేర్చుకున్నారు. చెన్నైలోని ట్రాఫిక్ ప్రాంతాల్లో డ్రైవింగ్ ప్రాక్టీస్ చేశారు. 'ఫరవాలేదు. ఇక మనం ముందుకు వెళ్లవచ్చు' అని నమ్మకం వచ్చిన తరువాతే ప్రయాణం ప్రారంభించారు.

తమ ఆటో ప్రయాణంలో చెప్పలేనంత సందడి ఉన్న సంతలను, ధ్యానముద్రతో ఉన్న ప్రశాంత దేవాలయాలను, విభిన్న విశ్వాసాలు, ఆచారాల సామరస్య దృశ్యాలను, బాటసారులను, చెట్టుచేమను చూస్తూ ఎంజాయ్ చేశారు. నోరూరించే వంటకాలను ఆస్వాదించారు.

బ్యూటిఫుల్ లవ్లీ ఫ్యామిలీ



పెళ్లి వేడుకలో వధూవరుల తల్లిదండ్రులు క్షణం తీరిక లేకుండా ఉంటారు. పెళ్లికి వచ్చిన అతిథులను పలకరించడం, పెళ్ళి పనులు చూసుకోవడంతోనే సరిపోతుంది. 'టైమే బంగారమాయెనే' అనుకునే సమయం లోనూ ఒక పెళ్లిలో వధువు తల్లిదండ్రులు చేసిన డ్యాన్స్ వీడియో వీర లెవెల్లో వైరల్ అయింది. స్టైలిష్ బ్లాక్ అండ్ గోల్డెన్ చీరలో వధువు తల్లి, స్మార్ట్ త్రీ పీస్ సూట్‌లో తండ్రి వేదికపై వివిధ హావభావాలతో చేసిన డ్యాన్స్ 'వావ్' అనిపించింది. స్టేజీ బ్యాక్‌గ్రౌండ్‌లో బాల్యం నుంచి కాలేజీ స్టూడెంట్ వరకు వధువుకు సంబంధించిన రకరకాల విజువల్స్ కనిపిస్తూ కనువిందు చేస్తుంటాయి. 'బ్యూటీఫుల్... లవ్లీ ఫ్యామిలీ' లాంటి కామెంట్స్ ఎన్నో యూజర్‌ల నుంచి వెల్లువెత్తాయి.

రెండు బస్సు కథలు



బస్సు లోపల

ఒక ఆర్టిస్ట్ బస్ ఎక్కాడు.
కండక్టర్ దగ్గర టికెట్ తీసుకున్నాడు.
దాని వెనుక కండక్టర్ బొమ్మ గీశాడు.
కండక్టర్ రియాక్షన్?
ఓహో.. వైరల్



బస్సు బయట

ప్రతి ఉదయం ఆ పెద్దమనిషి ముంబై రోడ్డు డివైడర్ దగ్గర నిలబడతాడు. తెల్లవారు షిఫ్ట్‌కి డ్యూటీ ఎక్కిన డ్రైవర్లకు బిస్కెట్ ప్యాకెట్లు పంచుతాడు. ఆ పెద్దాయన కారుణ్యం? వైరలే కదా.





మనుషులు సాటి మనుషుల పట్ల చూపించే చిన్న చిన్న వాత్సల్యాలే మానవాళిని ముందుకు నడిపిస్తున్నాయి.

సాటిమనిషి ముఖంలో చిరునవ్వు కనిపించేలా చేస్తే ఎంత బాగుంటుంది. బొమ్మలు గీసే ఆషిక్‌ను అడగాలి. కేరళలోని మళప్పురంలో నివసించే ఆషిక్ ఫైన్ ఆర్ట్స్ చదివాడు. చూసిన మనిషి ముఖాన్ని క్షణాల్లో అచ్చుగుద్దినట్టు పెన్సిల్‌తో గీయడంలో దిట్ట. తన ఆర్ట్‌ను కష్టజీవులను సంతోషపెట్టడానికి అతడు వాడుతుంటాడు. నిత్యజీవితంలో తారసపడే పండ్లమ్ముకునేవాళ్లను, పంక్చర్లు వేసేవాళ్లను, కూలీలను, సేల్స్ బోయ్స్‌ను దూరం నుంచి చూసి వారికి తెలియకుండా వారి బొమ్మ గీస్తాడు. ఆ తర్వాత వారికి తీసుకెళ్లి ఇస్తాడు. తమ పనుల్లో మునిగివున్న ఆ కష్టజీవులు హటాత్తుగా తమ బొమ్మను చూసుకుని తెలియని ఆనందంతో నవ్వుతారు. ఆ నవ్వును కెమెరాలో బంధించి ఇన్‌స్టాలో పెడుతుంటాడు ఆషిక్. ఇటీవల ఒక బస్ కండక్టర్ బొమ్మను అతనిచ్చిన టికెట్ వెనుకే గీసిస్తే అతడు సంతోషంతో తబ్బిబ్బు అయ్యాడు. డబ్బున్నవాళ్ల బొమ్మలు అందరూ గీస్తారు... కాని తమ బొమ్మ కూడా గీసే వారుంటారా... అని ఆనందంతో మురిసిపోవడం ఆషిక్ వీడియోల్లో చూస్తాం. అందుకే అవి వైరల్ అవుతుంటాయి.

ఇక రెండో వైరల్ ఏమిటంటే ముంబైలో ఒక చౌరస్తా దగ్గర నిలుచున్న ఒక పెద్దమనిషి ఉదయాన్నే ఆరు నుంచి ఎనిమిదిన్నర మధ్య సిటీ సర్వీస్‌లను నడిపే బస్‌డ్రైవర్లకు బిస్కెట్ ప్యాకెట్లు పంచుతుంటాడు. తెల్లవారి షిఫ్ట్ ఎక్కేవారు ఏం తింటారో తినరో. ఈ బిస్కెట్స్ వారికి ఉపయోగపడతాయి. తాను చేసేది గొప్పలు చెప్పుకోని ఆ పెద్దమనిషి నిశ్శబ్దంగా బిస్కెట్లు పంచి ఇంటిముఖం పడతాడు. అతని వీడియోను ఒకామె ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తే ఈ మాత్రం కరుణ ప్రతి ఒక్కరిలో ఉంటే ఎంత బాగుండు అని అందరూ సంతోషించారు.

మనుషులు మంచివాళ్లు. కాకపోతే తాము మంచివాళ్లమని అరుదుగా వారికి గుర్తొస్తుంటుంది. ఈ మాత్రం మంచిని అందరం చేయగలం. చేస్తే ఎంత బాగుండు.

హెల్త్



దేహ నిర్మాణంలోనూ, దారుఢ్యంలోనూ ఎముకలది కీలక పాత్ర. ఎముకలు బలంగా ఉంటేనే మనిషి బలంగా ఉంటాడు. ఆరోగ్యంగానూ ఉంటాడు. చిన్న వయసులో ఎముకలు చాలా ఫ్లెక్సిబుల్‌గా ఉంటాయి. వయసు పెరుగుతున్నకొద్దీ ఎముకల్లోకి క్యాల్షియమ్, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు నిండుతూ పోతుంటాయి. ఫలితంగా ముప్పయిల వయసు నాటికి ఎముకల సాంద్రత గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. అయితే ఆ గరిష్ఠ స్థాయికి చేరాక మళ్లీ ఎముక సాంద్రత క్రమంగా తగ్గుతూ పోతుంది. ఇలా తగ్గడాన్ని 'ప్రోగ్రెసివ్ బోన్ లాస్' అంటారు. మెల్లగా తగ్గుతూపోతుంటే చాలాకాలం బలంగా ఉంటుంది. లేదంటే బలహీనపడుతుంది. ఈ 'ప్రోగ్రెసివ్ బోన్ లాస్' కథా కమామిషు చూద్దాం.

'ప్రోగ్రెసివ్ బోన్ లాస్' ఎందుకు నివారించాలంటే...?

మనం తీసుకునే ఆహారంలోని క్యాల్షియమ్, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు సిమెంటు అనుకుంటే... సూర్యరశ్మి నుంచి దొరికే విటమిన్ 'డి' ఈ కాంక్రీటును కలిపే నీరుగా భావిస్తే... ఇదంతా ఎముకలో బలంగా కూరేలా చేసేది మనం చేసే వ్యాయామం. ఈ మూడు గరిష్ఠంగా కలగలిసి ఎంత బలంగా కూరినట్లు అయితే ఎముక అంత బలంగా మారుతుంది. అలా రూపొందే ఎముక సాంద్రత మీద ఎముక బలం ఆధారపడి ఉండటంతో... ఎముక ఆరోగ్యానికి 'బోన్ మినరల్ డెన్సిటీ' అన్నది ఓ సూచికగా ఉంటుంది. 18 ఏళ్ల వయసు నుంచి ఈ బోన్ మినరల్ డెన్సిటీ పెరుగుతూ పెరుగుతూ 30వ ఏటికి వచ్చేసరికి దాదాపుగా గరిష్ఠంగా కొంత కాలం పాటు ఉండి, మళ్లీ అప్పటి నుంచి క్రమంగా తగ్గుతుంటుంది.

ప్రోగ్రెసివ్ బోన్ లాస్ మహిళల్లో మరింత ఎక్కువ. ఎముకలు తమ సాంద్రత కోల్పోయే కండిషన్ పురుషుల కంటే మహిళల్లో చాలా వేగంగా జరుగుతుంది. సాధారణంగా వాళ్లలో వ్యాయామం చేసే పరిస్థితి చాలా తక్కువగా ఉండటం, అదీగాక 45 ఏళ్లు దాటాక రుతుస్రావం ఆగిపోవడం, దాంతో మెనోపాజ్ తర్వాత ఎముక సాంద్రత కోల్పోయే వేగం బాగా పెరుగుతుంది. ఈ కారణంగానే మెనోపాజ్ తర్వాత మహిళల్లో ఆస్టియోపోరోసిస్ రిస్క్ ఎక్కువ.

ఎముక సాంద్రత తగ్గడానికి కారణాలు...

మన ప్రమేయం లేనివి...

● కొందరికి జన్యుపరంగానే ఎముక సాంద్రత ఎక్కువగా ఉంటుంది. వారిలో వంశపారంపర్యంగానే చాలా పెద్దవయసు వచ్చేవరకు ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది పుట్టుకతో వచ్చే మార్చలేని అంశం.

● కొందరిలో కుషింగ్ సిండ్రోమ్, హైపోగొనాడిజమ్, థైరోటాక్సికోసిస్, అనొరెక్సియా నర్వోజా (తిండిపై ఆసక్తిలేకపోవడంతో ఆహారానికి దూరంగా ఉండటం), మాల్ అబ్జార్‌ప్షన్ సిండ్రోమ్, దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేటరీ వ్యాధుల వల్ల కూడా ఎముక సాంద్రత తగ్గి, ఆ తర్వాత ఇది సెకండరీ ఆస్టియోపోరోసిస్‌కు దారితీస్తుంది. ● కొందరు తరచూ కొన్ని ఆరోగ్య సమస్యల బారిన పడుతుండటం, అవి తగ్గడం కోసం గ్లూకోకార్టికాయిడ్స్, యాంటీ ఎపిలెప్టిక్ వంటి మందులు వాడుతుండటం... ఎముక సాంద్రతను తగ్గిస్తాయి.

జెండర్ కారణాలు.. మహిళల విషయంలో... అందునా వాళ్లలో మెనోపాజ్ తర్వాత ఎముకల సాంద్రత కోల్పోవడం ఎక్కువ. ఎత్తు తక్కువగా ఉన్న మహిళల్లో రిస్క్ ప్రోగ్రెసివ్ బోన్‌లాస్ ముప్పు మరింత ఎక్కువ. (అంటే... బరువు అరవై కిలోల లోపు ఉండి, 155 సెం.మీ. కంటే తక్కువ ఎత్తున్న మహిళల్లో ఎముక సాంద్రత తగ్గడం చాలా త్వరగా, వేగంగా జరుగుతుంటుంది).

మన చేతుల్లో/ నియంత్రణలో ఉండే అంశాల విషయానికి వస్తే...

మన నియంత్రణలో ఉండే కొన్ని అంశాలు పాటించడం ద్వారా ప్రోగ్రెసివ్ బోన్ లాస్‌ను నివారించవచ్చు. అదెలాగంటే... ● క్యాల్షియమ్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు, పాలు, నట్స్ వంటి ఆహారాలు తీసుకుంటూ ఉండటం. ● దేహానికి విటమిన్-డి సమకూరేలా లేత ఎండలో వ్యాహ్యాళిగా తగినంత వ్యవధి పాటు తిరగడం. (నేరుగా పడే, తీవ్రమైన ఎండలో తిరగకూడదు). ● రోజుకు 30 - 45 నిమిషాల పాటు వారంలో కనీసం ఐదు రోజులు వ్యాయామం చేయడం. ● మన జీవనశైలి మార్చుకోవడం అంటే కాఫీ వంటివి పరిమితంగా తీసుకోవడం. ● పొగతాగడం, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండటం. ● కంటినిండా తగినంతగా నిద్రపోవడం. ఒకవేళ కౌమార, యౌవన దశల్లో వ్యాయామానికి దూరంగా ఉండటం, మద్యం, పొగతాగడం వంటి అలవాట్లకు లోనైతే ఎముక సాంద్రత తగ్గిపోవడంలో వేగం పెరుగుతుంది. ఎముకలు త్వరగా గుల్లబారిపోయి, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు త్వరగా వచ్చేందుకు అవకాశం పెరుగుతుంది.

ఎముక సాంద్రత తెలిసేదెలా..?

'డ్యుయల్ ఎనర్జీ ఎక్స్-రే అబ్జార్షియోమెట్రీ' అనే ఆస్టియోపోరోసిస్ నిర్ధారణ పరీక్షే ఎముక సాంద్రత తెలుసుకోవడానికీ ఉపయోగపడుతుంది. బాధితుల వయసు ఆధారంగా ఎముక సాంద్రతను లెక్కగడతారు. దీన్ని 'టీ' స్కోర్‌గా చెబుతారు. దాంతో పాటు సీరమ్ లెవల్స్ ఆఫ్ క్యాల్షియమ్, ఫాస్ఫరస్, ఆల్కలైన్ ఫాస్ఫేట్స్, ఇన్‌టాక్ట్ పారాథైరాయిడ్ హార్మోన్ (పీటీహెచ్) వంటి పరీక్షలూ అవసరం పడవచ్చు.

ఎముక సాంద్రత పెంచుకోవడం కోసం...

ప్రోగ్రెసివ్ బోన్‌లాస్ నివారణకు మన చేతిలో ఉన్న అంశాల విషయంలో జాగ్రత్తే... ఎముక సాంద్రత పెంచుకోడానికి దోహదపడుతుంది. ● యుక్తవయసు పిల్లల్ని ఆరుబయట ఎండలో ఆడేలా ప్రోత్సహించడం. ● పెరిగే వయసు నుంచే క్యాల్షియమ్ ఎక్కువగా ఉండే ఆహారాలైన పాలు, పెరుగు, ముదురు ఆకుపచ్చరంగులో ఉండే ఆకుకూరలతోపాటు బ్రాకలీ వంటివి ఎక్కువగా తీసుకునేలా చూడటం. ● చిన్న వయసు నుంచి లేత ఎండలో ఎక్కువసేపు ఆడేలా ప్రోత్సహించాలి. దీనివల్ల దేహంలో విటమిన్ 'డి' ఎక్కువగా తయారవుతుంది. అది ఆహారాన్ని ఎముకల్లోకి ఇంకిపోయేలా చేయడంతో సాంద్రత పెరుగుతుంది. ఫలితంగా ఎంత చిన్న వయసు నుంచి ఈ అలవాట్లు నేర్పితే... అంత సుదీర్ఘకాలం సాంద్రత నిలిచి ఉండి, ప్రోగ్రెసివ్ బోన్ లాస్ తగ్గుతుంది. దాంతో వృద్ధాప్యంలో పడిపోవడం (ఫాల్), ఇతర ఎముకలతో పాటు ప్రధానంగా తుంటి ఎముకల వంటివి విరగడాన్ని నివారించవచ్చు.



డాక్టర్ సుధీర్‌రెడ్డి, సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్



● డిస్‌ఫేజియా

గుటక వేయడం కష్టమవుతోందా?

నోట్లో ఉన్న ఆహారాన్ని నమిలాక మింగివేసే ప్రక్రియ చాలా సులువుగా జరుగుతున్నట్లు అనిపిస్తుందిగానీ, నిజానికి ఇదొక సంక్లిష్ట ప్రక్రియ. ఇందులో నోరు, జీర్ణవ్యవస్థ తాలూకు కండరాలూ, నరాలు ఇవన్నీ పాలు పంచుకుంటాయి. కొన్నిసార్లు కొన్ని అంతరాయాలూ, అవాంతరాలతో గుటక వేసే ఈ ప్రక్రియ కష్టమవుతుంది. ఇలా మింగడం కష్టమయ్యే కండిషన్‌ను 'డిస్‌ఫేజియా' అంటారు. ఇలా ఎందుకు జరుగుతుంది, దానికి పరిష్కారాలేమిటి అనే అంశాలపై అవగాహన కోసం ఈ కథనం.



గుటక వేసే ప్రక్రియ ప్రధానంగా మూడు దశల్లో జరుగుతుంది. అవి...

1) ఓరల్ ఫేజ్, 2) ఫ్యారింజియల్ ఫేజ్ 3) ఈసోఫేజియల్ ఫేజ్

● ఓరల్ ఫేజ్‌లో నోట్లో ఆహారాన్ని నమలడం లేదా చప్పరించడం జరుగుతుంది. అలా ఆహారాన్ని గొంతులోకి పంపడానికి సిద్ధం చేసే దశ వరకు ఓరల్ ఫేజ్ అంటారు. ఇందులో నోరు, నాలుక, పెదవులు, దంతాలు పాలుపంచుకుంటాయి. ● ఇక ఫ్యారింజియల్ ఫేజ్ అంటే... తిన్నది కాస్తా గొంతు దగ్గర్నుంచి ఆహార నాళంలోకి చేరే దశగా చెప్పవచ్చు. ఈ సమయంలో ఎపిగ్లాటిస్ పొర విండ్ పైప్‌ను మూసుకుపోవడం వల్ల ఆహారం శ్వాసనాళంలోకి వెళ్లకుండా ఆహారనాళంలోకే వెళ్తుంది. ● ఈసోఫేజియల్ ఫేజ్ దశలో ఆహారం ఈసోఫేగస్ అనే పైప్ ద్వారా ఆహారనాళంలోకి చేరుతుంది. అక్కడి నుంచి కడుపులోకి వెళ్తుంది.

ఈ మొత్తం ప్రక్రియలో మింగడం అనేది చాలా సులువుగా మన ప్రమేయం లేనట్టుగా జరిగినట్లు అనిపించినా, నిజానికి మింగడం అన్నది మన సంకల్పంతోనే జరుగుతుంది.

గుటక వేయడంలో సమస్యలూ... కారణాలు

● గుటక వేసే దశలైన ఓరల్, ఫ్యారింజియల్, ఈసోఫేజియల్ దశల్లో ఎక్కడ ఏ అవాంతరం వచ్చినా మింగడంలో సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్యను వైద్యపరిభాషలో 'డిస్‌ఫేజియా' అంటారు. ● ఒక్కోసారి జీర్ణ వ్యవస్థను నియంత్రించే నరాల సమస్య వల్ల కూడా గుటక వేయడం సాధ్యం కాకపోవచ్చు.

గుటక వేయలేకపోడానికి మరికొన్ని కారణాలు...

● మరీ చిన్న పిల్లల్లో... తల్లిపాలు తాగడంలో ఇబ్బందులు, మరికాస్త పెద్ద పిల్లలు ఆహారం తీసుకునే సమయంలో శరీరాన్ని బిగబట్టడం; నమలలేకపోవడం, తినడానికి ఎక్కువ సమయం తీసుకోవడం.● తినే సమయంలో దగ్గు రావడం లేదా పొలమారడం ● తరచూ వాంతులు చేసుకోవడం ● నోటి నుంచి ముక్కు నుంచి చొల్లు కారడం ● గాలి తీసుకోవడానికీ, తినడానికి మధ్య సరైన సమన్వయం లేకపోవడం ● తరచూ నెమ్ము లేదా శ్వాస సంబంధింత సమస్యలతో బాధపడటం ● గొంతు గరుకుగా మారడం లేదా గొంతులోంచి గాలి రావడం

ఇక పెద్దవయసువారిలో...

తల, మెడ, ఆహార వ్యవస్థ, శ్వాసకోశవ్యవస్థలో కండరాలూ, వాటిని నియంత్రించే నరాల సమస్యతో మింగడం కష్టం కావచ్చు. ఇందుకు దారితీసే పరిస్థితుల్లో కొన్ని...

● గొంతు లేదా తల భాగంలో దెబ్బ తగలడం ● మెదడువాపు, పక్షవాతం వంటి జబ్బులు ● వెన్నుపూసకు గాయం కావడం. ● అల్జైమర్స్ మతిమరపుతో గుటకవేయలేకపోవడం. ● మల్టిపుల్ స్క్లిరోసిస్, పార్కిన్సన్స్ డిసీజ్, వయసు పైబడటంతో వచ్చే సమస్యలు ● గొంతు లేదా తలకు సంబంధించిన క్యాన్సర్‌తో మింగలేకపోవడం ● కొన్ని రకాల అనారోగ్యాలకు శస్త్రచికిత్స చేయడం వల్ల మింగలేకపోవడం


కారణమేదైనప్పటికీ గుటక వేయలేని పరిస్థితితో పాటు నోటి నుంచి అదేపనిగా చొల్లు కారడం, తినేటప్పుడు విపరీతంగా దగ్గు రావడం, గొంతు మారడం వంటి లక్షణాలు కనిపిస్తే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.

అవసరమైన పరీక్షలు...

● బాధితుల లక్షణాలను బట్టి... చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన పరీక్షలు; నోటి పరీక్షలు, స్వరపేటికకు సంబంధించిన పరీక్షలు; నరాలకు సంబంధించిన లోపాలను తెలుసుకోడానికి సీటీ స్కాన్, ఎమ్మారై బ్రెయిన్, ఎమ్మారై హెడ్ అండ్ నెక్ వంటి పరీక్షలు అవసరం. వీటితో పాటు మాడిఫైడ్ బేరియమ్ స్వాలో టెస్ట్; వీడియో ఫ్లోరోస్కోపీ, ఫైబర్ ఆప్టిక్ ఎండోస్కోపిక్ ఎవాల్యుయేషన్ ఆఫ్ స్వాలోయింగ్ (ఫీస్) / ట్యూబ్ ఇవాల్యుయేషన్ వంటివి అవసరాన్ని బట్టి చేయించాల్సి రావచ్చు.

చికిత్స...

సమస్య ఏ కారణంతో వచ్చిందనే అంశంపై చికిత్స ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు పక్షవాతం లేదా యాక్సిడెంట్ వంటి కేసుల్లో సర్జరీతో పరిస్థితిని చక్కదిద్దాల్సి రావచ్చు. (ఇలాంటి పరిస్థితుల్లో బాధితులు ఆహారం గుటకవేయలేని పరిస్థితి ఉంటే రైల్స్ ట్యూబ్ ద్వారా బాధితులకు ఆహారాన్ని అందిస్తారు). ● ఈసోఫేజియల్ దశలో వచ్చే సమస్యలకు ఈసోఫేజియల్ డయలేషన్, స్టెంట్ ప్లేస్‌మెంట్ చికిత్సలు చేయాల్సి రావచ్చు. ● ఓరల్, ఫ్యారింజియల్ దశల్లో వచ్చే సమస్యలను స్వాలోయింగ్ థెరపీ వంటి చికిత్స అవసరం పడవచ్చు. ● క్యాన్సర్, గ్యాస్ట్రిక్ సమస్యల్లో దాని తీవ్రతను బట్టి శస్త్రచికిత్స, మందులతో చికిత్స వంటి రకరకాల చికిత్స ప్రక్రియలు అవసరం కావచ్చు.



డాక్టర్ ఈ.సీ. వినయకుమార్, సీనియర్ ఈఎన్‌టీ సర్జన్

మెడి టిప్

డిస్‌బయోసిస్‌ను నివారించేందుకు...



మన జీర్ణవ్యవస్థలోని ఆహారనాళంలో ప్రతి చదరపు మిల్లీమీటరులోనూ కోటానుకోట్ల మంచి బ్యాక్టీరియా ఉంటుంది. జీవక్రియలకు తోడ్పడటంతో పాటు వ్యాధి నిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి అవసరం. దీనిలో ఏదైనా తేడాలు రావడాన్ని 'డిస్‌బయోసిస్' అంటారు. ఇది మూడు విధాలుగా రావచ్చు. మొదటిది మేలు చేసే బ్యాక్టీరియా బాగా తగ్గిపోవడం, రెండోది హాని చేసే బ్యాక్టీరియా సంఖ్య ప్రమాదకరంగా పెరగడం, జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియా వైవిధ్యం దెబ్బతినడం. ఇలా జరిగినప్పుడు డాక్టర్లు ప్రో-బయాటిక్స్ సూచిస్తారు. ఇవి కొంత ఖర్చుతో కూడిన వ్యవహారం. కానీ తాజా పెరుగు, మజ్జిగ, పులవడానికి వీలుగా ఉండే పిండితో చేసే ఇడ్లీలు, దోసెల వంటి ఆహారంతోనే 'డిస్ బయోసిస్' తేలిగ్గా పరిష్కారమవుతుంది. అప్పటికీ తగ్గకపోతేనే 'ప్రో-బయాటిక్స్' వాడాల్సి వస్తుంది. కాబట్టి 'డిస్ బయోసిస్' నివారణ కోసం ముందునుంచే పెరుగు, మజ్జిగ వంటివి వాడటం ఆరోగ్యానికే కాదు... వ్యాధి నిరోధక వ్యవస్థను పటిష్ఠం చేసుకునేందుకు ఎంతగానో ఉపకరిస్తుంది.



తెలంగాణ, ఆంధ్ర జట్లు చిత్తు

జాతీయ సీనియర్ మహిళల హాకీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టుకు భారీ పరాజయం ఎదురైంది. పూల్ 'ఎ'లో జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ 11–0 గోల్స్ తేడాతో తెలంగాణపై ఘన విజయం సాధించింది. బెంగాల్ ప్లేయర్ సంజన 'హ్యాట్రిక్' సహా ఐదు గోల్స్ సాధించడం విశేషం. ఈ మ్యాచ్‌లో సుష్మిత పన్నా కూడా 'హ్యాట్రిక్' సాధించగా... మోనికా నాగ్ 2, అంజన డుంగ్‌డుంగ్ ఒక గోల్ చేశారు. ఈ గెలుపుతో బెంగాల్ జాతీయ చాంపియన్‌షిప్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మరో వైపు పూల్ 'సి'లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ 11–2 గోల్స్‌తో ఆంధ్రప్రదేశ్‌పై గెలుపొందింది. భారత సీనియర్ జట్టు ప్లేయర్ వందనా కటారియా 'హ్యాట్రిక్' సాధించగా... ముంతాజ్ ఖాన్, ఉపాసన సింగ్ చెరో 2 గోల్స్ కొట్టారు. యూపీ తరఫున శశికళ, రీతూ సింగ్, స్వర్ణిక రావత్, సిమ్రన్ సింగ్ ఒక్కో గోల్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్లేయర్లలో కళ్యాణి స్వర్ణపూడి, గార్లంక వరహాలమ్మ ఒక్కో గోల్ కొట్టారు. అయితే ఈ విజయం తర్వాత కూడా గ్రూప్‌లో రెండో స్థానంలో నిలవడంతో యూపీ నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది.

సెమీస్‌లో లక్ష్యసేన్ ఓటమి



బర్మింగ్‌హమ్: ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఈ సారీ పతకం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. పురుషుల ఈవెంట్‌లో ఏకైక ఆశాకిరణం లక్ష్యసేన్‌కు సెమీస్‌లో చుక్కెదురైంది. దీంతో ప్రతిష్టాత్మక టోర్నీలో భారత పోరాటం ముగిసింది. 2022 టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన 22 ఏళ్ల లక్ష్యసేన్‌పై ఈ సారి భారత బృందం గంపెడాశలు పెట్టుకుంది. అయితే శనివారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌తో ఆ ఆశలన్నీ ఆవిరయ్యాయి. పురుషుల సింగిల్స్‌లో జరిగిన సెమీస్‌లో భారత ఆటగాడు 12–21, 21–10, 15–21తో జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా) చేతిలో పోరాడి ఓడాడు. ఒక గంటా 8 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో ప్రత్యర్థి జోరుకు ఎదురు నిలువలేకపోయిన లక్ష్యసేన్ రెండో గేమ్‌లో పుంజుకోవడంతో ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ క్రిస్టీకి కష్టాలు తప్పలేదు. ఈ గేమ్‌ను కైవసం చేసుకున్న భారత షట్లర్ నిర్ణాయక మూడో గేమ్‌లో ఆ పట్టుదల కొనసాగించడంలో విఫలమయ్యాడు. ఫలితం నిరాశపరిచినప్పటికీ వరుసగా ఫ్రెంచ్ ఓపెన్, ఆల్ ఇంగ్లండ్ టోర్నమెంట్లలో సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించడం ద్వారా లక్ష్యసేన్ బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్ ద్వారా ఒలింపిక్స్‌కు అర్హత సాధించే అవకాశాల్ని మెరుగుపర్చుకున్నాడు.

'పారిస్' మార్క్‌ను దాటిన రాంబాబు



న్యూఢిల్లీ: భారత రేస్ వాకర్ రాంబాబు పారిస్ 20 కిలోమీటర్ల రేసులో పారిస్ ఒలింపిక్స్ అర్హత టైమింగ్‌ను అందుకున్నాడు. స్లొవేకియాలో జరుగుతున్న టూర్ గోల్డ్ లెవల్ ఈవెంట్‌లో రాంబాబు మూడో స్థానంలో నిలిచాడు. ఈ ఈవెంట్‌ను 1 గంటా 20 నిమిషాల్లో రాంబాబు పూర్తి చేశాడు. పెరూ, ఈక్వెడార్ అథ్లెట్లు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. పారిస్ క్వాలిఫయింగ్ టైమింగ్ 1 గంటా 20 నిమిషాల 10 సెకన్లుగా ఉంది. అయితే ఈ ప్రదర్శనతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాంబాబు నేరుగా ఒలింపిక్స్‌లో ఆడే అవకాశం లేదు. అతనికంటే ముందే ఆరుగురు భారత రేస్ వాకర్లు అర్హత టైమింగ్‌ను సాధించారు. ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం దేశంనుంచి గరిష్టంగా ముగ్గురికే పాల్గొనే అవకాశం ఉంది.

కొత్త విజేత ఎవరో!

నేడు డబ్ల్యూపీఎల్ ఫైనల్
- ఢిల్లీతో బెంగళూరు టైటిల్ పోరు నేడు
- జోరు మీదున్న మంధాన సేన
- సమరోత్సాహంతో క్యాపిటల్స్



విజేత ట్రోఫీతో కెప్టెన్లు మెగ్ లానింగ్, స్మృతి మంధాన

న్యూఢిల్లీ: ఇంకొన్ని రోజుల్లో ఐపీఎల్... ఈ రోజేమో డబ్ల్యూపీఎల్ ఫైనల్... ముందున్న క్రికెట్ పండగకు నేడు జరిగే టైటిల్ పోరు ఏమాత్రం తీసిపోదు. ఎందుకంటే ఈ సీజన్‌లో అతివల మ్యాచ్‌లు ఆషామాషీగా సాగలేదు. కాబట్టి ఫైనల్ కూడా హోరాహోరీ ఖాయం. పైగా గత రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సారి అలా వెళ్లడానికి సిద్ధంగా లేదు. అలాగని వరుస విజయాలతో డిఫెండింగ్ చాంపియన్‌ను చిత్తు చేసిన బెంగళూరును తక్కువ అంచనా వేయలేం. ఏదేమైనా మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) క్లైమాక్స్‌లో కొత్త విజేత కోసం గట్టి పోరు తప్పదు! ఈ సీజన్‌లో కొన్ని ఉత్కంఠభరిత మ్యాచ్‌లైతే రెగ్యులర్ ఐపీఎల్ (పురుషుల టోర్నీ)ను తలపించేలా భారత క్రికెట్ ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించాయి. ఈ నేపథ్యంలో మెరుపులు మెరిపించేందుకు ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సై అంటే సై అంటున్నాయి.

ఉత్సాహంతో బెంగళూరు

డిఫెండింగ్ చాంపియన్ ముంబైని వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడించిన బెంగళూరు ఈ ఒక్క మ్యాచ్‌లో ఫైనలిస్టును ఓడిస్తే ఎంచక్కా టైటిల్ ఎగరేసుకుపోతుంది. కానీ టాపార్డర్ వైఫల్యం జట్టును కలవరపెడుతోంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ జట్టును గట్టెక్కించింది ఎలీస్ పెరీనే! బ్యాట్‌తో, బంతితో రాణిస్తున్న ఆమెకు కెప్టెన్ స్మృతి మంధాన, సోఫీ మోలినెక్స్, సోఫీ డివైన్‌ల నుంచి సహకారం లభిస్తే బెంగళూరు భారీ స్కోరు సాధిస్తుంది. లేదంటే బౌలర్లపైనే భారం పడుతుంది. ప్రధాన బౌలర్ రేణుకా సింగ్ ఈ మ్యాచ్‌లో సత్తా చాటాల్సిన అవసరముంది. శ్రేయాంక, ఆశ శోభన, పెరీ, మోలినెక్స్‌లు ఆశించిన మేర రాణిస్తుండటం జట్టుకు కలిసొచ్చే అంశం.

ఈ సారి ట్రోఫీ లక్ష్యంగా...

గతేడాది ముంబై జోరుతో రన్నరప్‌గా సరిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సారి ట్రోఫీనే లక్ష్యంగా ఈ టోర్నీలో ఆరంభం నుంచి శ్రమించింది. పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంతో నేరుగా ఫైనల్‌కు దూసుకొచ్చిన మెగ్ లానింగ్ సేన ఈ సారి భారీ స్కోర్లతో తమ బ్యాటింగ్ ప్రతాపాన్ని చూపించింది. తాజా ఫైనల్ ప్రత్యర్థి బెంగళూరుతో తలపడిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారీ స్కోర్లు చేసే గెలిచింది. లానింగ్, షఫాలీ, జెమీమా, క్యాప్సీ అంతా సూపర్‌ఫామ్‌లో ఉండటం వారి బ్యాటింగ్ లైనప్‌ను దుర్భేద్యంగా మార్చింది. బౌలింగ్‌లో మరిజాన్, శిఖా పాండే, జెస్ జొనాసెన్‌లు ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తున్నారు.

పిచ్–వాతావరణం

అరుణ్ జైట్లీ స్టేడియంలో గత మూడు మ్యాచ్‌లనూ బౌలర్లే శాసించారు. బౌలర్లకు కలిసొచ్చే వికెట్‌పై మెరుపుల కోసం బ్యాటర్లు శక్తికి మించి శ్రమించాలి. వేసవి మొదలవుతున్న వేళ వర్ష సూచనైతే లేదు.

తుది జట్లు (అంచనా)

ఢిల్లీ క్యాపిటల్స్: మెగ్ లానింగ్ (కెప్టెన్), షఫాలీ వర్మ, అలైస్ క్యాప్సీ, జెమీమా రోడ్రిగ్స్, మరిజన్ కప్, జెస్ జొనాసెన్, అరుంధతి, రాధా యాదవ్, మిన్నుమణి, తానియా, శిఖాపాండే.

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు: స్మృతి మంధాన (కెప్టెన్), సోఫీ డివైన్, ఎలీస్ పెరీ, దిశా కాసత్, రిచా ఘోష్, సోఫీ మోలినెక్స్, వేర్‌హమ్, శ్రేయాంక, ఆశ శోభన, శ్రద్ధ, రేణుకా సింగ్.

రా.గం.7.30 నుంచి 'స్పోర్ట్స్–18'లో ప్రత్యక్ష ప్రసారం

కృష్ణప్రసాద్ – ప్రతీక్ జోడి పరాజయం

ఒర్లియాన్ (ఫ్రాన్స్): బీడబ్ల్యూఎఫ్ టూర్ –సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీ ఒర్లియాన్స్ మాస్టర్స్‌లో భారత్ కథ ముగిసింది. చివరగా బరిలో నిలిచిన పురుషుల డబుల్స్ జోడి గారగ కృష్ణప్రసాద్ – కె.సాయిప్రతీక్ క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. డెన్మార్క్‌కు చెందిన ఏడో సీడ్ ఆండ్రియాస్ సాండర్‌గార్డ్ – జాస్పర్ టాఫ్ట్ జంట 21–17, 21–16 స్కోరుతో కృష్ణప్రసాద్ – ప్రతీక్‌పై విజయం సాధించింది. సింగిల్స్ విభాగంలో భారత్‌కు చెందిన మాళ్విక బన్సోద్, తాన్యా హేమంత్, సామియా ఫారుఖీ, కిరణ్ జార్జ్, మిథున్ మంజునాథ్, శంకర్ ముత్తుసామి ఆరంభ రౌండ్లలోనే వెనుదిరిగారు.

'ధోనికి రుణపడి ఉంటా'

అశ్విన్ భావోద్వేగం



చెన్నై: దాదాపు 13 ఏళ్ల క్రితం తనకంటూ ఎలాంటి గుర్తింపు లేని రోజుల్లో అండగా నిలిచి అవకాశాలు కల్పించిన మహేంద్ర సింగ్ ధోనికి తాను జీవితకాలం రుణపడి ఉంటానని భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. 100 టెస్టులు పూర్తి చేసుకోవడంతో పాటు 500 వికెట్ల మైలురాయిని దాటిన అశ్విన్‌ను శనివారం తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా తన కెరీర్‌ను మలుపు తిప్పిన 2011 ఐపీఎల్ ఫైనల్‌ను అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. 'కొత్త బంతితో నన్ను క్రిస్ గేల్‌కు బౌలింగ్ చేసే అవకాశాన్ని ధోని కల్పించాడు. నాలుగో బంతికే నేను వికెట్ తీయగలిగా. ఇప్పటికీ చాలా మంది దాని గురించి మాట్లాడుకుంటున్నారంటే అందుకు ధోనినే కారణం. అతనికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటా. సాధారణంగా నేను మాట్లాడేప్పుడు పదాల కోసం ఎప్పుడూ తడబడను. కానీ ఈ రోజు నా పరిస్థితి భిన్నంగా ఉంది. టీఎన్‌సీఏ నాకు ఎంతో గౌరవం కల్పించింది కాబట్టే ఎప్పుడైనా క్లబ్ క్రికెట్ కూడా సిద్ధంగా ఉంటా. నేను రేపు చచ్చిపోయినా నా ఆత్మ ఈ స్టేడియంలోనే తిరుగుతూ ఉంటుంది' అని అశ్విన్ అన్నాడు. ఈ సన్మాన కార్యక్రమంలో అశ్విన్‌కు ప్రత్యేక జ్ఞాపికగా 'సెంగోల్' అందించడం, అతని పేరిట స్టాంప్ విడుదలతో పాటు రూ. 1 కోటి నగదు పురస్కారాన్ని కూడా అందించారు.

విజేత రష్మిక – వైదేహి జోడి



ఇండోర్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) వరల్డ్ టూర్ – డబ్ల్యూ35 టోర్నీ డబుల్స్ విభాగంలో భారత జోడి శ్రీవల్లి రష్మిక భమిడిపాటి – వైదేహి చౌదరి విజేతగా నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో రష్మిక – వైదేహి జంట 6–3, 7–5 స్కోరుతో నాలుగో సీడ్ య సువాన్ లీ (చైనీస్ తైపీ) – సొహ్యున్ పార్క్ (కొరియా)ని ఓడించింది. మరో వైపు సింగిల్స్ విభాగంలో కూడా రష్మిక ఫైనల్‌కు చేరుకుంది. సెమీ ఫైనల్లో రష్మిక 6–3, 6–4తో ఏడో సీడ్ పొలినా లాట్‌సెంకో (రష్యా)పై గెలుపొందింది. ఫైనల్లో రెండో సీడ్ దలిలా జకుపొవిక్ (స్లొవేకియా)తో రష్మిక తలపడుతుంది.

పాండ్యాను ఒప్పించే ప్రయత్నం చేయలేదు!



అహ్మదాబాద్: ఐపీఎల్‌లో ఎంతో అనుభవం ఉన్న హార్దిక్ పాండ్యా జట్టుకు దూరమైన లోటు కనిపిస్తుందని, అయితే అతను వెళ్లకుండా తాము ఒప్పించే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదని గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా అన్నాడు. గత రెండు సీజన్లలో టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ ఈ సీజన్‌నుంచి ముంబై ఇండియన్స్ సారథిగా బరిలోకి దిగనున్నాడు. ఏ క్రీడలోనైనా కొన్ని అంశాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోవాల్సిందేనని నెహ్రా అభిప్రాయ పడ్డాడు. 'మా జట్టుతో ఉండిపొమ్మని పాండ్యాను ఒప్పించే ప్రయత్నం నేను ఎప్పుడూ చేయలేదు. మరో ఇతర ఫ్రాంచైజీకి వెళితే అలా చేసేవాడినేమో కానీ గుజరాత్‌కు ముందు 5–6 సీజన్లు ఆడిన ముంబైకి అతను వెళ్లిపోయాడు. అతను అక్కడ మళ్లీ కొత్తగా ఏదైనా నేర్చుకుంటాడేమో. కెప్టెన్‌గా రాటుదేలేందుకు గిల్‌కు ఇది మంచి అవకాశం' అని నెహ్రా వ్యాఖ్యానించాడు.

సినిమా


నాని


రెడీ... యాక్షన్

యాక్షన్ మోడ్‌లోకి వెళ్లనున్నారు హీరో నాని. 'అంటే.. సుందరానికీ..' చిత్రం తర్వాత హీరో నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ చిత్రం 'సరిపోదా శనివారం'. ఈ ఏడాది ఆగస్టు 29న ఈ సినిమాను విడుదల చేయాలనుకుంటున్నారు. కాగా ఈ సినిమా తాజా షెడ్యూల్ చిత్రీకరణ ఈ నెల 18న హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించేందుకు నాని అండ్ కో రెడీ అవుతున్నారు. ఈ చిత్రంలో సూర్య పాత్రలో కనిపిస్తారు నాని. ఈ చిత్రంలో వారంలో మిగతా ఆరు రోజులు శాంతంగా ఉండి, ఆ రోజుల్లో జరిగే ఘటనలను పేపర్ మీద రాసు కుని, శనివారం మాత్రమే శత్రువులను వేటాడే సూర్య పాత్రలో నాని కనిపిస్తారు. ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో ఎస్‌జే సూర్య ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్.



హీరో వెంకటేశ్, నీరజ దంపతుల ద్వితీయ పుత్రిక హయవాహిని వివాహం ఈ నెల 15న హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఘనంగా జరిగింది. డాక్టర్ పాతూరి వెంకట రామారావు–అరుణ దంపతుల కుమారుడు డా. నిషాంత్‌తో కలిసి హయవాహిని ఏడడుగులు వేశారు. ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


ఫ్యామిలీ స్టార్ పూర్తి


విజయ్ దేవరకొండ

'ఫ్యామిలీస్టార్' సినిమాకు గుమ్మడికాయ కొట్టారు విజయ్ దేవరకొండ. 'గీతగోవిందం' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు పరశురామ్ పెట్ల కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం ఇది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ బాకూలో మొదలైంది. అక్కడి లొకేషన్స్‌లో విజయ్, మృణాల్‌లపై ఓ పాట చిత్రీకరించారు. ఈ పాటతో సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిందని మేకర్స్ వెల్లడించారు. 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది.

తక్కువ అంచనా వెయ్యొద్దు!

నెగటివ్ క్యారెక్టర్స్‌లో తనదైన విలనిజాన్ని పండించిన సోనూ సూద్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఫతే'. ఈ చిత్రానికి సోనూయే దర్శకత్వం వహించడంతో పాటు ఓ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. రచయిత కూడా సోనూనే కావడం విశేషం. పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌ని 'వచ్చేస్తున్నా' అంటూ శనివారం విడుదల చేశారు సోనూ సూద్. సైబర్ క్రైమ్ నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని టీజర్ స్పష్టం చేస్తోంది. కాగా.. టైటిల్‌కి ట్యాగ్‌లైన్‌గా 'నెవర్ అండర్‌ఎస్టిమేట్ ఎ నోబడీ' అని పెట్టారు. అంటే.. ఎవర్నీ తక్కువ అంచనా వేయొద్దు అని అర్థం. ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ హీరోయిన్. భారత దేశానికి చెందిన వారితో పాటు పలువురు హాలీవుడ్ స్టార్స్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. సైబర్ క్రైమ్‌లో ఎదురయ్యే సవాళ్ల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో యాక్షన్ సీన్స్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటాయని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుంది.


సోనూ సూద్, జాక్వెలిన్


విశ్వక్ సేన్

గోదావరి గ్యాంగ్స్ రెడీ

విశ్వక్ సేన్ హీరోగా నటించిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం కొత్త విడుదల తేదీ ఖరారైంది. ఈ సినిమాను మే 17న రిలీజ్ చేయనున్నట్లు శనివారం యూనిట్ అధికారికంగా ప్రకటించింది. నేహా శెట్టి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో హీరోయిన్ అంజలి ఓ లీడ్ రోల్‌లో కనిపిస్తారు. కృష్ణ చైతన్య దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను నిర్మించారు. 1960లలో గోదావరి ప్రాంతంలో చీకటి ప్రపంచంలో సామాన్యుడి నుంచి అసామాన్యుడిగా ఎదిగిన ఓ వ్యక్తి నేపథ్యంలో ఈ సినిమా కథనం ఉంటుందని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. ఈ సినిమాను ఈ నెల 8న విడుదల చేయాలనుకున్నారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి కాకపోవడం వల్ల మే 17కి వాయిదా వేశారు.


సమంత

నా కెరీర్‌లో క్లిష్టమైన పాత్ర అది!

'ఏ మాయ చేశావె'తో కథానాయికగా కెరీర్ ఆరంభించిన సమంత ఈ పద్నాలుగేళ్లల్లో సవాల్ అనిపించే పాత్రలు చాలానే చేశారు. హీరోయిన్‌గా యాభై చిత్రాలు చేసిన ఆమె 'మహానటి', 'బేబీ', 'యశోద' తదితర చిత్రాల్లో చాలెంజింగ్ రోల్స్ చేశారు. కానీ, ఇన్నేళ్ల కెరీర్‌లో 'సిటాడెల్'లో చేసిన క్యారెక్టర్ తనకు చాలా క్లిష్టంగా అనిపించిందని ఓ ఇంటర్వ్యూలో సమంత పేర్కొన్నారు. 'సిటాడెల్' వెబ్ సిరీస్ గురించి సమంత మాట్లాడుతూ – ''నా కెరీర్‌లోనే 'సిటాడెల్'లో చేసిన రోల్ టఫ్ అనడానికి కారణం నేను శారీరకంగా బలహీనం (మయోసైటిస్ వ్యాధిని ఉద్దేశించి) గా ఉన్నప్పుడు ఆ షూటింగ్ జరిగింది. నా పరిస్థితి బాగాలేనప్పుడు షూటింగ్‌లో పాల్గొనాల్సి రావడం అనేది చాలా కష్టంగా అనిపించింది'' అన్నారు. ప్రియాంకా చోప్రా నటించిన అమెరికన్ వెబ్ సిరీస్ 'సిటాడెల్' ఇండియన్ వెర్షన్‌లో సమంత నటించారు. సమంత ఓ లీడ్ రోల్‌లో 'ఫ్యామిలీ మేన్' సిరీస్ తెరకెక్కించిన రాజ్, డీకే ఈ సిరీస్‌కి కూడా దర్శకులు. త్వరలో 'సిటాడెల్' స్ట్రీమింగ్ కానున్న నేపథ్యంలో.. ''నా దృష్టిలో ఈ సిరీస్ ఆల్రెడీ హిట్ అయినట్లే. ఎందుకంటే క్లిష్టమైన పరిస్థితుల్లో నటించాను. నేను చేయగలనని అనుకోలేదు. కానీ చేశాను. అందుకు గర్వంగా ఉంది'' అని కూడా సమంత అన్నారు.

ఏది ఏమైనా... మిషన్ పాజిబుల్


టామ్ క్రూజ్

హాలీవుడ్‌లో 'మిషన్ ఇంపాజిబుల్' ఫ్రాంచైజీ సూపర్‌హిట్. ఈ ఫ్రాంచైజీల్లో హాలీవుడ్ స్టార్ టామ్ క్రూజ్ చేసే యాక్షన్ విన్యాసాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నుంచి ఏడు సినిమాలు వచ్చాయి. తాజాగా ఎనిమిదో భాగం చిత్రీకరణ జరుపుకుంటోంది. 'మిషన్ ఇంపాజిబుల్'లోని ఐదు, ఆరు, ఏడు విభాగాలను డైరెక్ట్ చేసిన క్రిస్టోఫర్ మెక్వారీయే ఎనిమిదో భాగాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ సౌత్ ఈస్ట్ ఇంగ్లాండ్ లొకేషన్స్‌లో ప్రారంభమైంది. కొంత చిత్రీకరణ జరిగాక ఆ ప్రాంతంలోని ఎమ్ 25 అనే ఓ ప్రముఖ రోడ్డును తాత్కాలికంగా క్లోజ్ చేశారట. ఈ రోడ్డు మరమ్మతు పనులు జరుగుతున్నాయని సమాచారం. కానీ 'మిషన్ ఇంపాజిబుల్ 8' షూటింగ్‌ను కొనసాగించాలంటే ఈ రోడ్డు ద్వారా లొకేషన్‌కు వెళ్లాలట. దీంతో ప్రత్యేకంగా హెలికాప్టర్స్‌ని ఏర్పాటు చేశారట. రోడ్డు మార్గం ద్వారా కాకుండా గగన మార్గాన టామ్ క్రూజ్ అండ్ టీమ్ లొకేషన్‌కు వెళ్తున్నారని హాలీవుడ్ టాక్. పోనీ.. ఈ రోడ్డు మరమ్మతు పూర్తయ్యేవరకూ ఆగి, ఆ తర్వాత షూటింగ్‌ను మళ్లీ ఆ లొకేషన్‌లో తిరిగి ఆరంభించాలనే ఆలోచన కూడా చేశారట. కానీ రోడ్డు రిపేర్‌కి చాలా టైమ్ పడుతుందని, హెలికాప్టర్స్‌తో లొకేషన్‌కి వెళ్లే ఖర్చుతో పోలిస్తే సినిమా ఆలస్యం కావడం వల్ల జరిగే నష్టమే ఎక్కువని క్రూజ్ అండ్ టీమ్ భావించిందని హాలీవుడ్ భోగట్టా. ఇలా 'మిషన్ ఇంపాజిబుల్' షూటింగ్‌ను ఏది ఏమైనా ఆగేదే లేదంటూ.. పాజిబుల్ చేశారు టామ్ క్రూజ్ అండ్ టీమ్. ఈ సినిమా 2025 వేసవిలో రిలీజ్ కానుంది.

లవ్ గురులా పరిష్కారాలు చెబుతాను

– విజయ్ ఆంటోని


మృణాళిని, విజయ్ ఆంటోని

''మనందరిలో దాదాపు 95 శాతం మందికి ప్రేమ సమస్యలు ఉంటాయి. అమ్మాయిలను హ్యాండిల్ చేయడం అనేది అబ్బాయిలకు పెద్ద సమస్య. మా 'లవ్‌గురు' చూస్తే ప్రేమలో అమ్మాయిలను ఎలా హ్యాండిల్ చేయాలో అబ్బాయిలకు తెలుస్తుంది. నేను 'లవ్ గురు'లా పరిష్కారాలు చెబుతాను'' అని విజయ్ ఆంటోని అన్నారు. విజయ్ ఆంటోని, మృణాళినీ రవి జంటగా నటించిన రొమాంటిక్ ఫిల్మ్ 'లవ్ గురు'. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వంలో మీరా విజయ్ ఆంటోని సమర్పణలో విజయ్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం రంజాన్ సందర్భంగా ఏప్రిల్ 11న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో విజయ్ ఆంటోని మాట్లాడుతూ– ''మా 'లవ్ గురు' సినిమా చూసిన తర్వాత పెళ్లి చేసుకున్నవారు, చేసుకోనివారు వారి జీవితాల్లోని మహిళలను మరింత అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు'' అన్నారు. ''లవ్ గురు' చిత్రం విజయ్ ఆంటోనీగారి 2.ఓ అనుకోవచ్చు'' అన్నారు వినాయక్. ''ఈ సినిమాలో లీల పాత్రలో కనిపిస్తాను'' అన్నారు మృణాళినీ రవి.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు /30 సం॥ / 5'9"/ B.Tech / IIT/ 26L P/A/SWE Job MS in US బాగా స్థిరపడిన వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. 6301621607 [HA-13620]

హిందూ మాల/ M.Tech / C.Govt. ఇన్స్పెక్టర్ in Incom Tax Dept/ 90,000/-PM/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7207233788 [H-801495]

వడ్డెర/కట్నం ప్రసక్తిలేదు/ M.Tech/ C. Govt. బ్యాంక్ మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 80,000/- pm/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14177]

యాదవ/MBA/ C. Govt. డిప్యూటీ ఆఫీసర్/BHEL/ 11.5L PA/ 5'11" ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-14177]

ముదిరాజ్/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/60,000/- pm/ 6' ఎత్తు/ 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14177]

కుల ప్రసక్తిలేదు/2వ పెళ్లి/విడోయర్/B.Sc/ Own బిజినెస్/ 1 Lakh pm/ 5'8" ఎత్తు/ 45 సం॥ల వరుడికి వధువు కావలెను. పిల్లలున్నా Ok. డైరెక్ట్ సంప్ర: 9550650024 [HA-14177]

యాదవ/M.Tech (NIT) / Govt. AEE/ ఇరిగేషన్Dept./ 18 Lakhs P.A/ 5'8" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph:9515755529 [HA-14177]

SC మాదిగ/M.Tech (NIT)/ C. Govt. AEE/ ONGC/ 18 Lakhs P.A/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph:6304407230, 7981146638 [HA-14177]

రెడ్డి/ 2వ పెళ్లి/కుల పట్టింపు లేదు/గుడ్ లుకింగ్/43/5'10"/MBA/3 Lakhs PM/ కోట్ల ఆస్తి/గుడ్ ఫ్యామిలీ గల వరుడుకి వధువు కావలెను. 8367619529 [HA-14184]

ముదిరాజ్/కుల, కట్నం ప్రసక్తి లేదు/గుడ్ లుకింగ్/32/5'10"/ B.Tech/ MS/ సాఫ్ట్‌వేర్ /1 Lakh PM/కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి వధువు కావలెను. 8367619529 [HA-14184]

రెడ్డి/41/5'.10"/B.Sc/రెండవపెళ్ళి/ Business /Own House/Car/1 Lakh/ 2 కోట్ల ప్రాపర్టీ ఉన్న వరునికి, OC 1 or 2 మ్యారేజ్ పిల్లలు లేని వధువు కావలెను. (డైరెక్ట్), 9848230725. [T-1252690]

BC/40/5'6"/ 2వ పెళ్లి/కుల పట్టింపు లేదు/ప్రైవేట్ జాబ్/ నెలకు 20,000/- వరునికి విడో, డైవర్సీ, పిల్లలు ఉన్నా OK. వధువు కావలెను. డైరెక్ట్. Ph: 9010869583 [H-804823]

★

BC/ 2nd మ్యారేజ్ / 51y/5'6"/ 10th క్లాస్ / టైలరింగ్ / బిజినెస్ గల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 8074835109 [H-800453]

డైరెక్ట్: మాదిగ/ 5'7"/ 40Years / కుల, కట్నం పట్టింపు లేదు. నెలకు 25 వేల ఆదాయం కలిగి, ఎలాంటి చెడు అలవాట్లు లేని వ్యక్తికి మంచి మనసున్న మహిళ కావలెను. డైవర్స్ లేదా పిల్లలున్నా పరవాలేదు. సెల్ 8019363503 [K-1185975]

★★

కాపు/ 51 / 5'8"/ అమెరికన్ సిటిజన్/ B.Tech (JNTU) & MS(USA) వరునకు Age: 33-43, SWE. India/USA వధువు కావలెను. నోబ్రోకర్స్. డైరెక్ట్. Ph: 8555961146 [HA-2381]

డైరెక్ట్/5'5"/55Yrs/ కాపు. కుల పట్టింపు లేదు. నెలకు రూ. యాభైవేల ఆదాయం కలిగి, సుమారు 40-50 లక్షల స్థిరాస్తి గల వ్యక్తికి మంచి మనసున్న వధువు కావలెను. పిల్లలు ఉన్నా, లేకున్నా ఓకే. Ph: 8341482731 [H-1177616]

Balija / 30Years / Doctor, M.D / 5-10" / Fair / Assistant Professor - Seeks Bride, MBBS (or) Pathology, Microbiology, Dermatology, Radiology, PG doing (or) Completion. Contact: 7396811688. [A-784588]

వరుడు కావలెను



యాదవ్/ఎర్రగొల్ల అప్పర్ మిడిల్/ 37/ 5'4" ఎత్తు /యం.ఫార్మసీ వధువుకి Hydలో జాబ్ కల్గి, లక్ష రూ. PM ఆపై ఆదాయం కల్గిన యాదవ్ వరుడు మాత్రమే కావలెను. డైరెక్ట్ ఫాదర్ ఫోన్: 9989597799 [H-801686]

కమ్మ-రెడ్డి/కుల పట్టింపు లేదు/ఏజ్: 57yrs/ 2nd మ్యాచ్ & లేట్ మ్యాచ్ అయినా ఓకే/5'4"/ఫెయిర్/Govt. జాబ్ 95K (pm)పిల్లలు లేరు/ఒంటరి/ఇల్లరికం కావలెను. # 9581120134 [H-804822]

38yr/డైవర్సీ/కుల పట్టింపు లేదు/ Govt. ఎంప్లాయ్/2.25 లక్షలు(PM)/ డైవర్సీ/వెల్ సెటిల్డ్ /అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK & Any Profession OK) సంప్ర: 9505422536 [H-804822]

SC మాల/ 27 సం॥/5'5"/ M.Tech/ SWE/20L P/A/ Well "Settled in Hyd.అందమైన వధువుకు వరుడు కావలెను. 7702195227 [HA-13620]

కాపు/CNOB/ డైవర్సీ /II Mach/42 సం॥ / 5'3"/B.Sc అగ్రికల్చర్/Govt. Job/10L P/A/One Flat (2 BHK) in Hyd కలదు అమ్మాయికి వరుడు కావలెను. 9390933661 [HA-13620]

SC మాదిగ/ లేట్ మ్యారేజ్/43 సం॥/ 5'3"/MBA/Deputy Manager/ 70000/- PM/Well Settled in Hyd వధువుకు తగిన వరుడు కావలెను. 9581616774. [HA-13620]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ Divorcee / * USA - CITIZEN/ MBA /1976 / 6'/ 180K / 10Cr *B.Tech/ 1994/ 5'11"/ 300Cr *1981 / 5'8"/ 500Cr. * Cont:K.C. Reddy -Hyd. Ph: 9347807015

Reddy/BIG Industrialist *B.Tech/ MBA/1990/6'/1000Cr *1989/ 5'11"/ 500Cr *1994/5'11"/250Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/Good Business *B.Tech/ MBA / 1995/6' /100Cr *1994/5'11"/100Cr *1988/ 5'8"/200Cr *1993/6'/50Cr * Cont: K.C. Reddy -Hyd. Ph: 9849321309

Reddy/Business/B.Sc/1995/5'9"/500 Cr *1988/5'11"/100Cr *1997/6'/400Cr *1993/5'7"/50Cr. *Cont : K.C. Reddy - Hyd. Ph: 9347807015/9849321309

Reddy/Business/ B.Tech / 1997/5'11"/ 100Cr *1994/5'10"/100Cr *1995/6'/ 150 Cr *1995 / 5'10"/250Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/Business/B.Tech/MBA/1996/6' /100Cr *1990/5'10"/30L/M income/25Cr *1994/6'/70Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ IIT / B.Tech /IIM(MBA)/ *1994/ 5'9"/1Cr/yr /30Cr *7.5L/yr/ 50Cr /1991/ 5'10" *1994/5'11"/ 70L/yr / 25Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015/ 9849321309

Reddy/MBBS/PG/DM *1995/ 5'10"/ 400Cr *1996/ 6'/ 50Cr *1994/5'10"/75Cr *1993/5'10"/50Cr *1993/5'10"/20Cr. * Cont:K.C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/MBBS / USA Doc *1995 / 5'8"/ 10Cr *1992/5'11"/10Cr *1989/5'10"/ * 1998 / 5'8". * Cont. K.C.Reddy- Mar-Bureau-Hyd-Ph: 9347807015/ 9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1991/ 5'11"/ 200Cr *1997/6'/ 400Cr *1996/ 5'11"/ 50Cr *1997/5'9"/60Cr *1994/5'9"/150Cr. *Cont: K.C. Reddy -Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/ Newzealand PR / Beautiful/ 2000 / 5'3" / BS/Working / 30Cr. * Cont: K.C.Reddy - Mar - Bur-Hyd.Ph: 9347807015/9849321309

Reddy/ B.Tech / (CBT) /1999 / 5'6"/ Working/90Cr * 1996 / 5'4" / SWE / 30 Cr * BDS/ 1999/5'2"/20Cr. * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy / B.Tech /MS/H1/USA/ 1997/ 5'5"/ 30Cr *1994/5'5"/115K/5Cr *1998/ 5'4"/10Cr *1995/5'7"/120K/2Cr * Cont. K.C.Reddy-Hyd. Ph: 9347807015/ 9849321309

Reddy/Divorcee/B.Tech/CBIT/1991/5'4" /10Cr * MBBS / MD/1994 / 5'5" / 100Cr * B.Tech /1985/5'5"/400Cr *1987/5'6"/15Cr. * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/ MBBS/PG/DM * 1998/5'6"/20Cr *1994 /5'6" / 100Cr * 1995 / 5'5"/100Cr *1998/ 5'7"/ 50Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/IIIT/B.Tech/M.Tech/ 2000 / 5'7"/ 45L/yr 10Cr *1998/5'3 1/2"/70L/yr *USA-1994 / 5'4"/150K / 10Cr *1997/5'4"/200K. *Cont: K.C. Reddy-Hyd.Ph: 9347807015

Reddy/B.Tech/ MBA/ 1994 / 5'5"/15Cr *1995 / 5'5"/ 70Cr *1997/5'4"/150Cr *1997/ 5'5"/25Cr *1995/5'8"/100Cr *Cont:K.C. Reddy -Hyd-Ph:9347807015/9849321309

Reddy/B.Tech / MS / India *1990/ 5'3"/ 50Cr *1994/5'3"/400Cr *1999/5'8"/ 15 Cr *1996/5'7"/50Cr *1996/5'4"/ 30 Cr. * Cont: K.C.Reddy-Hyd-Ph: 9347807015

Reddy/MBBS/MD/1989/5'5"/30Cr * B.Tech/ MS/USA/ 1985/ 5'6"/ 20Cr *1992/5'3 1/2"/40Cr *BA/1988/5'3"/400Cr. * Cont: K.C. Reddy-Hyd - Ph: 9347807015 / 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/1989/5'6"/170 K/30Cr *1995/5'4"/*1999/5'6"/100Cr *1997 / 5'5"/ 15Cr *1996 /5'8"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015 / 9849321309

[D-541]

పద్మశాలి/25 సం॥/5'3"/ B.Tech/ MBA/ SWE/Job/15L P/A Well Settled Family అందమైన వధువుకు వరుడు కావలెను. 8897091964 [HA-13620]

బిన్న, గంగపుత్ర, అగ్నికులక్షత్రియ/CA/ చార్టెడ్ అకౌంటెంట్/40,000/- pm/ 5'5" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14177]

కుల ప్రసక్తిలేదు/2వ పెళ్లి/B.Tech/C.Govt. టాక్స్ Asst. ఇన్‌కమ్‌టాక్స్ Dept./ 60,000/- pm/ 5'5" ఎత్తు/ 28 సం॥ల పిల్లలులేని వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-14177]

SC మాల & క్రిస్టియన్/ఏకైక కుమార్తె/ B.Tech, MBA/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 65,000/- pm/ 5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14177]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, MBA/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 75,000/- pm/ 5'4" ఎత్తు/ 26సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-14177]

రెడ్డి/విడో/58y/5'4"/ పెన్షనర్/ సొంత ఇల్లు/ కొంచెం పొలం/ 2 ఎకరాల మామిడి తోట, పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8464899057 [H-800456]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 30, 5' 10", Sr Analyst, 50 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Engineer, 200 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (IIT), MS, 26, 5' 9", 110 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS (USA), MBA (ISB), 28, 5' 7", Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 9", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 23, 5' 7", Rich Family, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 5", Quality Consultant, 11.25 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), MS, 27, 5' 8", SWE, 120 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 26, 6', Systems, Engineer, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Cloud DevOps, 170 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, MCH, 27, 5' 11", PG Doctor, 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, M.Tech, 33, 6', 16 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 7", H1, 5 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 25, 5' 5", PG Doctor, 25 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 2", PG Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 31, 5' 5", SWE, 100 K, H1, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

బలిజ నాయుడు/60y/విడో/5'4"/ Govt. Rtd/ 50,000/- pm/ 2 సొంత ఇల్లులు, రెంట్స్/ 1L pm/ పిల్లలులేని వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8019357892 [H-800456]

రెడ్డి/విడో/49y/5'2"/ Fair/ Degree/ చిన్న ప్రైవేట్ జాబ్ గల సాంప్రదాయమైన వధువుకి కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8074953735 [H-800456]

కుల పట్టింపులేదు/విడో/59y/ Guntur/ లెక్చరర్/ Own House (Rents) పిల్లలు పుట్టే అవకాశంలేని వెల్‌సెటిల్డ్ ఏకైక వధువుకు వరుడు కావలెను. (పిల్లలున్నా Ok). Ph: 7997175138 [H-800456]

బ్రాహ్మణ/విడో/48y/5'5"/ PG/ Govt.Emp (VRS)/ 80K pm/Supermarket & ఫైనాన్స్ బిజినెస్/ Own House Rents, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా Ok. Ph: 7993631419 [H-800456]

కమ్మ/చాలా అందమైన / 24 / 5'5"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/కోట్ల ఆస్తి/వెల్ సెటిల్డ్/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14184]

ముదిరాజ్/చాలా అందమైన / 26 / 5'4"/ B.Tech/ సాఫ్ట్ వేర్ జాబ్/గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-14184]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/గుడ్ లుకింగ్/36/5'4"/MBA/గుడ్ జాబ్ /వెల్ సెటిల్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. 8367619529 [HA-14184]

క్రిస్టియన్ మాల/27/5'5"/ M.Tech/ Govt.ఎంప్లాయి/అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8919759359 [HA-14184]

ఆర్యవైశ్య/21y&22y& 24y &26y&28y&30y&32y& 34y&36y&38y&40y&42y&44y&45y&47y&49y&51y& 53y55y&57y&59y&60y&62y&63y&/జి. సుప్రజా గుప్తా "మా సేవ" (Since 1998) : PH/WA: 9291503949 [HA-14184]

SCమాల/26yrs/5'4"/ B.Tech/ SWE/50K PM/Well Settled Family కలిగిన వధువుకి వరుడు కావలెను. (SWE, Doctor's Govt's) డైరెక్ట్ Ph: 7416007604. WhatsApp [HA-14184]

బ్రాహ్మణ/24/5'3"/డిగ్రీ *27/5'3"/ఇంటర్ *32/ 5'2"/ఇంటర్ *28/5'2"/డిగ్రీ *34/5'3"/డిగ్రీ అందమైన వధువులకు వరులు కావలెను. జాబ్ / బిజినెస్ /పురోహితులు కూడా సంప్ర: 7842635086 [HA-141848]

రెడ్డి/కుల పట్టింపు లేదు/రెండవ పెళ్లి/56Y/విడో/ సొంత ఇల్లులు/రెంట్స్/పిల్లలు లేరు/సొంత ప్రాపర్టీ/ఎలాంటి బాదరబందీలేని వధువుకు వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). 7799083500, 7386660643 [H-804822]

రెడ్డి/32yrs/5'4"/కుల పట్టింపు లేదు/ PG/ Govt. ఎంప్లాయ్ /65K (PM)/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-804823]

రెడ్డి/కుల పట్టింపు లేదు / 26y / B.Tech/ 5'4"/పెద్ద స్థిరాస్తి కలిగి తండ్రి లేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. 9885463158 [H-804823]

2వ పెళ్లి/Govt. Emp/40Yrs.3,00,000/- PM/బాగా స్థిరపడిన/10 కోట్ల ప్రాపర్టీ కల్గిన అమ్మాయికి వరుడు కావలెను. ఇల్లరికం అయినా పర్వాలేదు. CNB. Ph: 9381696641 [H-804823]

రెడ్డి/60Y/5'4"/V.ఫెయిర్/విడో/పెన్షనర్ /రెంట్స్/20 ఎకరాల పొలం/సొంత ఇల్లు గల వధువుకి వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 7816050204 [H-804823]

★

గౌడ్/రెండవ సంబంధం/ 29/5'0"/ B.Tech/ Technical Asst/38/5'3"/MBA/UAE *47/5'1"/ BA/ Pvt Teacher/Hyd/31/ 5'3"/B.Tech/ MS/ F1/ USA/29/5'3"/M.Tech/Employee. అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సం॥ "శుభమస్తు" DSNR, Hyd. S. రాములు గౌడ్. Ph : 8790690309 [H-800454]

★★

యాదవ/31 yrs /5'.4"/B.Tech / ప్రభుత్వ / ఉద్యోగినికి తగిన ప్రభుత్వ ఉద్యోగి / ఆర్థిక స్తోమత గల వరుడు కావలెను. డైరెక్ట్, సంప్ర 7997486067 నో బ్రోకర్స్ [T-1252704]

2nd మ్యాచ్, మాల క్రిస్టియన్స్ 37 సం॥లు 5.3H, Fair, MBA బ్యాంక్ మేనేజర్ వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ / Govt ఎంప్లాయి కావలెను. ✆ : 77949 11019 [R-1151718]

వేదికలు



వయసు, చిరునామా, ఉద్యోగం ధ్రువీకరించబడిన అన్ని వర్గాల వధూవరుల సంబంధాలకై www.trustedmatrimony.in లో Reg. చేసుకోండి. 9966464141 (తక్కువ చార్జీలు). [HA-2382]

భరోసా మ్యారేజ్ బ్యూరో : 1 & 2వ, లేట్, SME, Govt. & ప్రై. ఎంప్లాయిస్, డాక్టర్స్, MNC మ్యాచులు, దేశ, విదేశీ ఆల్ క్యాస్ట్ వెరిఫైడ్ ప్రొఫైల్స్‌తో సంబంధాలు కలవు. Ph: 8142334531, 8142445422 స్త్రీలకు ఫ్రీ సర్వీస్. [H-804822]

మాల, మాదిగ: స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్ –I, గ్రూప్ –II, PG, డాక్టర్స్, బ్యాంక్ P.O, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-14184]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14179]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14179]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14179]

Brahmin-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14179]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-14179]

ఓం నమః శివాయ! రెండు కుటుంబాలు కలిపే మంచి మధ్యవర్తి కావాలా! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, NRI అన్ని ప్రాంతాలకు పర్సనల్ సర్వీసు. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-2913]

ఫ్రీ రిజిస్ట్రేషన్. 1 & 2వ, లేట్ మ్యారేజ్, బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, రెడ్డి, వెలమ, కాపు, గౌడ్స్, వైశ్యులు, SC, ST ఆల్ క్యాస్ట్ వెరిఫైడ్ ప్రొఫైల్స్‌తో సంబంధాలు కలవు. Ph: 8125033701 [H-804822]

★

14/04/2024 బ్రాహ్మణ వధూ-వరుల స్వయంవరం (online)Free Registration bhavanimatrimony, Hyd. 9704656103/ (9533608887-Whatsapp No) [HA-785]

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt., Doctors, MNC Matches, Late & 2nd Matchesకై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp) [HA-754]

★★

Reddys - Naidus Matrimony రెడ్లు, నాయుడులకు మాత్రమే - ఫ్రీ రిజిస్ట్రేషన్ & క్విక్ రెస్పాన్స్ వాట్సప్ 7337355435 చిత్తూరు [T-4828]

ఆవాల నూనెలో కేన్సర్ నిరోధక సమ్మేళనం

సాక్షి, హైదరాబాద్: పతంజలి ఆవాల నూనెపై నిర్వహించిన పరిశోధనలో కేన్సర్ నిరోధక సమ్మేళనం ఉన్నట్లు కనుగొంది. కొల్హూ అనే భారతీయ సంప్రదాయ పద్ధతి ప్రకారం తీసిన నూనెపై ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. ఈ అధ్యయనం ప్రముఖ పరిశోధన జర్నల్ 'ఫుడ్ కెమిస్ట్రీ'లో ప్రచురితమైంది. 'చెక్క మోర్టార్, రోకలితో కొల్హూను ఉపయోగించి తీసిన ఆవాల నూనెలో కేన్సర్ నిరోధక సమ్మేళనం అయిన ఔరాంటియామైడ్ అసిటేట్ ఉనికిని కనుగొన్నారు. ఈ విధంగా తీసిన నూనె కేన్సర్‌ను నివారించడంలో అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కేన్సర్ చికిత్సలో దోహదం చేస్తుంది' అని పేర్కొంది. దీనిపై స్వామీ రామ్‌దేవ్ జీ స్పందిస్తూ మన భారతీయ సంప్రదాయ దిన చర్యల్లో సహజంగానే రుగ్మతలను ఎదుర్కొనే పద్ధతులు నిక్షిప్తమై ఉంటాయన్నారు. 'భారతీయ సంప్రదాయ వారసత్వం ఆరోగ్యకరమైన జీవనశైలికి దారితీసే ప్రకృతి స్నేహపూర్వక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది' అని పేర్కొన్నారు.

లఘు చిత్రాలతో 'నల్సా' పథకాలు ప్రజల్లోకి..

- టీఎస్ఎల్ఎస్ఏ సేవలను ప్రశంసించిన హైకోర్టు సీజే
- లఘు చిత్రాలను ఆవిష్కరించిన జస్టిస్ అలోక్ అరాధే



లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్న హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శామ్ కోషి. చిత్రంలో హైకోర్టు న్యాయమూర్తులు

సాక్షి, హైదరాబాద్: సినిమా అనేది ఒక బలమైన మాధ్యమమని, పోక్సో, సైబర్ క్రైమ్, దాంపత్య వివాదాలు తదితర అంశాలపై తెలంగాణ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీఎస్ఎల్ఎస్ఏ) రూపొందించిన లఘు చిత్రాలతో న్యాయ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతాయని హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే అభిప్రాయపడ్డారు. పేదలతోపాటు సమాజంలో నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు ఈ సంస్థ అందిస్తున్న న్యాయ, ఇతర సేవలు లబ్ధి చేకూర్చేవిగా ఉన్నాయన్నారు. జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన 10 లఘు చిత్రాలను బంజారాహిల్స్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, టీఎస్ఎల్ఎస్ఏ పాట్రన్-ఇన్-చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చదువురాని వారికి కూడా పథకాలు తెలిసేలా ఈ చిత్రాలు ఉన్నాయని దర్శకుడు సాయిప్రసాద్‌ను అభినందించారు. సినిమాలతో ఎక్కువ మంది ప్రభావితం అవుతారని, అందుకే నల్సా పథకాలపై లఘు చిత్రాలను రూపొందించామని టీఎస్ఎల్ఎస్ఏ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శామ్ కోషి తెలిపారు. ఉచిత, సమర్థ న్యాయ సేవలను అందిస్తున్న విషయాన్ని ప్రజలకు సులువుగా చేరువ చేస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ పథకాలు చేరాలన్నదే తమ లక్ష్యమని టీఎస్ఎల్ఎస్ఏ సభ్య కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ చిత్రాలను ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా వీక్షించేలా పలు భాషల్లోకి అనువదించనున్నట్లు దర్శకుడు సాయిప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీత కథ, అంకురం, సంకల్పం, ప్రేరణ, వల, ముందడుగు, నాంది, గెలుపు, జోజో పాపాయితోపాటు టీఎస్ఎల్ఎస్ఏ ఇతర సేవల లఘుచిత్రాలను ప్రదర్శించారు.

ఒకే రోజు కోటికి పైగా కేసుల పరిష్కారం

కక్షిదారులకు రూ.412.16 కోట్ల చెల్లింపులు • లోక్‌అదాలత్ రికార్డు...

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు భారీ స్థాయిలో స్పందన వచ్చింది. ఒకేరోజు రికార్డు స్థాయిలో 1,08,29,979 కేసులను పరిష్కరించారు. గత లోక్ అదాలత్ పరిష్కార కేసులు 39,24,107తో పోలిస్తే ఇవి రెట్టింపుకన్నా ఎక్కువ. ఈసారి పరిష్కారం అయిన వాటిలో ప్రి-లిటిగేషన్ కేసులు 1,02,99,730, వివిధ కేటగిరీల్లోని పెండింగ్ కేసులు 5,30,249 ఉన్నాయి. కక్షిదారులకు రూ.412.16 కోట్ల పరిహారం చెల్లింపులకు ఉత్తర్వులు ఇచ్చారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే మార్గదర్శకాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ పి.శ్యామ్ కోషి, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జస్టిస్ టి.వినోద్‌కుమార్ రాష్ట్రవ్యాప్తంగా లోక్ అదాలత్‌లను పర్యవేక్షించారు. ఈ మేరకు కేసుల పరిష్కార వివరాలను సాయంత్రం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యకార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. రెట్టింపు ఉత్సాహంతో కేసులను పరిష్కరించుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు.

హైకోర్టులో 302 కేసులు..

రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పరిధిలో హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జస్టిస్ టి.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్, న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. హైకోర్టులో 302 కేసులు పరిష్కారమయ్యాయి. రూ.34.36 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇక జిల్లా కోర్టుల్లో స్థానిక జడ్జీలు కేసులను పరిష్కరించారు.

వరంగల్‌లో ఏసీబీ ప్రత్యేక కోర్టు

ప్రారంభించిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే



వరంగల్ ఏసీబీ ప్రత్యేక కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే

వరంగల్ లీగల్: వరంగల్‌లో ఏసీబీ కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టును శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక కోర్టుల ఏర్పాటుతో సంతోషపడటమే కాకుండా సమగ్రంగా సద్వినియోగం చేసుకునే విధంగా న్యాయవాదులు తర్ఫీదు పొందాలని అన్నారు. ఏసీబీ కోర్టుతోపాటు హనుమకొండ జిల్లాకు సబ్ కోర్టు, ఉభయ జిల్లాలకు ఈ-సేవా కేంద్రం, రాష్ట్రంలోనే తొలిసారి పాత రికార్డులను భద్రపర్చడం కోసం డిజిటైజేషన్ కేంద్రాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఇక్కడ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ టి.వినోద్‌కుమార్, ఉభయ జిల్లాల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ ఎస్.రాజేశ్వర్ రావు, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కె.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి, బార్ అసోసియేషన్‌ల అధ్యక్షులు ఆనంద్‌మోహన్, శ్యాంసుందర్‌రెడ్డి, సభ్యులు జయాకర్, జనార్దన్, డాక్టర్ యాకస్వామి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంకు బీసీ రాజ్యాధికార సమితి కృతజ్ఞతలు



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన దాసు సురేశ్

సాక్షి, హైదరాబాద్: ఆదివాసీ, దళిత, బీసీ, ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణ పేదలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సీఎంను ఆయన నివాసంలో కలిశారు. బీసీలు దళితులు, గిరిజనులు అణగారిన వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రజాపాలనలో సముచిత ప్రాధాన్యాన్ని ఇస్తూనే.. ఆ వర్గాల అవకాశాలను ఇనుమడింపజేసేలా సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రజాపాలనలో పెద్ద ఎత్తున బీసీ, దళిత, మైనార్టీ, గిరిజనులకు పెద్ద ఎత్తున అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు దాసు సురేశ్ తెలిపారు.

పంట రుణ లక్ష్యాలను వంద శాతం సాధించాలి

బ్యాంకర్ల ప్రతినిధుల సమావేశంలో మంత్రి తుమ్మల




సాక్షి, హైదరాబాద్: రైతులకు పంట రుణాల పంపిణీ లక్ష్యాన్ని వందశాతం సాధించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బ్యాంకర్లకు సూచించారు. 2024-25 వార్షిక సంవత్సరం పంటరుణ పరిమితులపై శనివారం సచివాలయంలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి అమలు చేసిన పంటరుణ పరిమితులను ప్రాతిపదికగా తీసుకుని 2024-25 వార్షిక రుణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. వివిధ బ్యాంకర్లు, సంబంధిత అధికారుల సూచనలతో 96 వ్యవసాయ, ఉద్యాన పంటలకు(పామాయిల్ మల్బరీతో కలిపి), పశు సంవర్ధకశాఖకు సంబంధించి 9, మత్స్య శాఖకు సంబంధించి 10 రకాల కార్యకలాపాలకు రుణపరిమితులు ప్రతిపాదించాలని స్పష్టం చేశారు.

వానాకాలం నుంచి పంటలబీమా పథకం అమలు: రఘునందన్ రావు

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ వానాకాలం సీజన్ నుంచి రాష్ట్రంలో పంటలబీమా పథకం అమల్లోకి వస్తుందన్నారు. బ్యాంకర్లు విధిగా రైతులు సాగు చేసే పంటను మాత్రమే నమోదు చెయ్యాలని, తద్వారా పంటలబీమా పథకం నిర్వహణ సజావుగా సాగుతుందని చెప్పారు. గతేడాది రూ.73,439 కోట్లు రుణలక్ష్యం విధించుకుంటే డిసెంబర్ 2023నాటికి కేవలం రూ.49,501 కోట్లు (67.41%) మాత్రమే పంట రుణాలు మంజూరు చేశారని, ఈసారి వందశాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు.

హరిద్వార్‌లో ఘనంగా జిజ్ఞాస కార్యక్రమం



హరిద్వార్‌లోని పతంజలి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో సంప్రదాయ గిరిజన తెగలు, వనమూలికల సంరక్షణపై శనివారం జరిగిన 'జిజ్ఞాస' కార్యక్రమంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఎన్‌ఎంపీబీ మాజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుశీల్ ఉపాధ్యాయ్, డాక్టర్ ఆచార్య బాలకృష్ణ, సంప్రదాయ విజ్ఞాన, వనమూలికల విభాగం చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ అవస్థిలు పాల్గొని మాట్లాడారు.

ధరణి ప్రత్యేక డ్రైవ్ నిలిపివేత

- ఎన్నికల కోడ్‌తో ప్రభుత్వ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: ఈనెల 17వ తేదీ వరకు నిర్వహించాల్సిన ధరణి ప్రత్యేక డ్రైవ్‌ను నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిర్వహించాల్సిన ప్రత్యేక డ్రైవ్‌ను వెంటనే నిలిపివేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశా రు. అయితే, ధరణి సాధారణ కార్యకలాపాలు మా త్రం టైమ్ లైన్ ప్రకారం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో మిత్తల్ కోరారు.

మంత్రి తుమ్మలతో జర్మనీ పరిశోధక బృందం భేటీ

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఇంటరాక్టివ్, కాగ్నిటివ్ సిస్టమ్స్ గ్రూప్ హెడ్ డాక్టర్ సెబాస్టియన్ బోస్ నేతృత్వంలోని ఫ్రాన్‌హోఫర్ హెన్రిచ్ హెరట్జ్ ఇన్‌స్టిట్యూట్ (ఫ్రాన్‌హోఫర్-హెచ్‌హెచ్ఐ), జర్మనీకి చెందిన పరిశోధన బృందం, డిజిటల్ అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ రఘు చలిగంటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిజిటల్ వ్యవసాయం, ఎలాంటి పంటలు పండిస్తే రైతులకు లాభాలొస్తాయనే అంశాలపై మంత్రితో చర్చించారు.

క్లుప్తంగా...



తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంసుందర్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

తిరుమలలో సిఫార్సు లేఖలు స్వీకరించరు

టీటీడీ వీఆర్వో విభాగం

తిరుమల: ఎన్నికల కోడ్ నేపథ్యంలో తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫారసు్స లేఖలు స్వీకరించడంలేదని టీటీడీ వీఆర్వో విభాగం తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో టీటీడీ ధర్మకర్తల మండలి నిర్ణయం మేరకు శనివారం నుంచి తిరుమలలో వసతి, శ్రీవారి దర్శనానికి సిఫార్సు లేఖలను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు నిర్దేశించిన విధివిధానాల మేరకు దర్శనం, వసతి కల్పిస్తామని తెలిపింది.

పులిహోర తయారీలో ఎలుక వచ్చే అవకాశమే లేదు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి పులి హోర ప్రసాదంలో ఎలుక వచ్చిందని సోషల్ మీడియాలో వైరల్ అయిన వార్తల పై శనివారం దేవాదా యశాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి విచారణ చేపట్టారు. పులిహోర తయారీ పరికరాలు, పరిసరాలు, ప్యాకింగ్ చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. ఆలయ ఈఓ రామకృష్ణారావు, పులిహోర తయారీ కేంద్రం, అమ్మకం సెక్షన్ అధికారులను విచారించారు. ఈ సందర్భంగా అదనపు కమిషర్ మాట్లాడుతూ...పులిహోర తయారీలో ఎలుక వచ్చే అవకాశమే లేదన్నా రు. విక్రయించాక ఏమైనా జరిగి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

గ్రూప్-1 దరఖాస్తులు 4.08 లక్షలు

ఈనెల 23 నుంచి 27 వరకు ఎడిట్ ఆప్షన్

సాక్షి, హైదరాబాద్: గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. శనివారం(ఈ నెల 16వ తేదీ) సాయంత్రం 5గంటలతో దరఖాస్తు గడువు ముగియగా 4.08లక్షల మంది కమిషన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు సరిదిద్దుకునేందుకు టీఎస్‌పీఎస్సీ ఎడిట్ ఆప్షన్ ఇస్తుందని తెలిపారు. ఈనెల 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కమిషన్ వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ అందుబాటులో ఉంటుందని వివరించారు. నిర్దేశించిన గడువులోగా సవరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, తదుపరి ఎలాంటి అవకాశం ఉండదని కార్యదర్శి స్పష్టం చేశారు.

ఏఈఈ అభ్యర్థులకు 23 వరకు వెబ్ ఆప్షన్లు

వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలకు షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ వరకు కమిషన్ వెబ్‌సైట్ ద్వారా వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని కమిషన్ కార్యదర్శి శనివారం ఒక ప్రకటనలో సూచించారు.

ట్రాన్స్‌కో కొలువులకు గరిష్ట వయోపరిమితి పెంపు

సాక్షి, హైదరాబాద్: ట్రాన్స్‌కోలో ఉద్యోగాల భర్తీకి గరిష్ట వయోపరిమితిని 44 నుంచి 46 ఏళ్లకు పొడిగిస్తూ సంస్థ సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల కింద గరిష్ట వయోపరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పొడిగిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల గడువు ఈనెల 18తో ముగియనుండగా, తాజాగా మరో రెండేళ్ల పాటు 46 ఏళ్లకు వయోపరిమితిని పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 46 ఏళ్లకు పొడి గిస్తూ గత ఫిబ్రవరి 8న ప్రభుత్వం జారీ చేసిన జీవో 10కి అనుగుణంగా ట్రాన్స్‌కోలో సైతం గరిష్ట వయోపరిమితిని పెంచారు. ప్రభుత్వం జీవో జారీ చేసిన తేదీ నుంచి రెండేళ్ల పాటు ట్రాన్స్‌కోలో సైతం వయోపరిమితి పొడిగింపు అమలు కానుంది.

'కల్లు దుకాణాలపై పోలీసుల దాడులు ఆపాలి'

హిమాయత్‌నగర్ (హైదరాబాద్): జంట నగరాల్లో కల్లు దుకాణాల మీద జరుగుతున్న పోలీసుల దాడులను వెంటనే ఆపాలని తెలంగాణ గౌడ సంఘం, కల్లు దుకాణాల సొసైటీలు ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు శనివారం సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకుల బృందం బీసీ, రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.

వేడి నుంచి కాస్త ఊరట


ఆకాశం మేఘావృతం కావడంతో తగ్గిన ఉష్ణోగ్రతలు.. కానీ ఉక్కపోత

- మరఠ్వాడ నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొనసాగుతున్న ద్రోణి
- దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు అక్కడక్కడా తేలికపాటి వానలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. ఆకాశం మేఘావృతం కావడంతో ఉష్ణోగ్రతల్లో తగ్గుదల నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. వాతావరణంలో తేమశాతం ఎక్కువగా ఉండడంతో ఉక్కపోత మాత్రం అధికంగానే ఉంది. శనివారం రాష్ట్రంలో నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 38.3 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 20.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ప్రస్తుతం మరఠ్వాడ నుంచి అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఇది సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రానికి తక్కువ ఎత్తు నుంచి దక్షిణ, ఆగ్నేయ దిశల వైపుగా గాలులు వీస్తున్నాయి. వాతావరణంలో నెలకొన్న మార్పులతో రానున్న మూడు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షాలు నమోదు కావొచ్చని వాతావరణ శాఖ సూచించింది. వానలతో పాటు వడగండ్లు కూడా పడతాయని హెచ్చరించింది.

సాధారణం కంటే తక్కువగా...

శనివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ మేర గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. భద్రాచలం, హనుమకొండ, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల్లో సాధారణ ఉష్ణోగ్రత కంటే 3 డిగ్రీలు తక్కువగా నమోదైంది. ఇక రామగుండంలో 3 డిగ్రీల కంటే తక్కువగా గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. కనిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణ స్థితిలోనే నమోదయ్యాయి.



గోవర్ధనగిరిధారిగా నారసింహుడు



యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీస్వామి వారు గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చారు. ఉదయం గోవర్ధనగిరిధారి అలంకార సేవలో, సాయంత్రం సింహవాహనంపై ప్రధానాలయ తిరు, మాడ వీధుల్లో ఊరేగారు. భక్తులు అలంకార, వాహన సేవలను దర్శించుకొని తరించారు. అంతకుముందు ఆచార్యులు ఆలయంలో నిత్యారాధనలు నిర్వహించారు. వేడుకల్లో హైకోర్టు అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి దంపతులు, దేవాదాయశాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో శ్రీస్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించనున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు పెరగనున్నాయ్

వేతన సవరణకు మార్గదర్శకాలు జారీ

- గ్రేడ్ పే కొనసాగింపు.. ఆర్టీసీ ఉత్తర్వులు
- హైదరాబాద్‌లో హెచ్ఆర్ఏ 30 నుంచి 24 శాతానికి తగ్గింపు
- వారం రోజుల్లో 21 శాతం ఫిట్‌మెంట్ ఫిక్సేషన్
- మే వేతనంతో వర్తింపు



సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ కసరత్తు మొదలైంది. 2017 విడతకు సంబంధించి 21 శాతం ఫిట్‌మెంట్‌తో కొత్త వేతనాలను ఖరారు చేయనున్నారు. కొత్త వేతనాలను లెక్కగట్టే మార్గదర్శకాలతో కూడిన సర్క్యులర్‌లను ఆర్టీసీ విడుదల చేసింది. ఏయే అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫిట్‌మెంట్‌ను లెక్కించాలి, ఎవరెవరికి వర్తిస్తుంది, ఎవరికి వర్తించదు, ఆప్షన్లు, 2017కు ముందు, ఆ తర్వాత పదవీ విరమణ పొందినవారికి లెక్కించే విధానం.. ఇలా అన్ని అంశాలతో కూడిన సర్క్యులర్లు జారీ చేసింది.

ఆరు శాతం తగ్గిన ఇంటి అద్దె భత్యం

ఆర్టీసీ ఉద్యోగులకు తదుపరి నెల వేతనంలో ఇంటి అద్దె భత్యం తగ్గనుంది. ఇప్పటి వరకు హైదరాబాద్ నగరంలో 30 శాతంగా ఉన్న భత్యం ఇక నుంచి 24 శాతానికి తగ్గనుంది. జూన్ 1న అందే మే వేతనంతో ఆర్టీసీ ఉద్యోగుల వేతన సవరణ అమలులోకి రానుంది. డ్రైవర్, కండక్టర్లకు రూ.ఏడెనిమిది వేల వరకు వేతనం పెరుగుతుంది. ఇందులో హెచ్ఆర్ఏ రూపంలో దాదాపు రూ.1,400 నుంచి రూ. 2 వేల వరకు తగ్గనుంది. కేంద్రం ఆదేశం మేరకు హెచ్ఆర్ఏ తగ్గనుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవలి వేతన సవరణలో ఆ మార్పు అమలులోకి రాగా, ఆర్టీసీ ఉద్యోగులకు తాజాగా మారబోతోంది.

గ్రేడ్ పే కొనసాగింపు..

ఆర్టీసీలో అధికారులకు జీతంతోపాటు గ్రేడ్ పే చెల్లిస్తున్న విషయం తెలిసిందే. యూజీసీ లాంటి చోట తప్ప ప్రభుత్వ ఉద్యోగులకు ఈ గ్రేడ్‌పే విధానం లేదు. ఆయా అధికారుల పోస్టు ఆధారంగా ఈ మొత్తం ఉంటుంది. కార్మికులకు మాత్రం ఇది వర్తించదు. దీన్ని తొలగించాలని గతంలో కొన్ని అభ్యంతరాలు వచ్చాయి. కానీ, తాజా వేతన సవరణలోనూ గ్రేడ్‌పేను కొనసాగించనున్నట్టు ఆర్టీసీ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

కరీంనగర్‌లో రూ. 6.50 కోట్లకు పైగా నగదు పట్టివేత



కాటన్ డబ్బాల్లో పట్టుబడిన నగదు

కరీంనగర్‌క్రైం: కరీంనగర్‌లోని ప్రతిమ మల్టీప్లెక్స్ హోటల్‌లో పెద్ద మొత్తంలో కరెన్సీ ఉందనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో సుమారు రూ.ఆరున్నర కోట్లకు పైగా నగదు పట్టుబడింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సుమారు ఎనిమిది గంటల పాటు హోటల్‌లోని అన్నిచోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటల్ సెల్లార్‌లోని అకౌంట్స్ ఆఫీస్ రూమ్‌లో రూ.6,67,32,500 నగదును గుర్తించారు. హోటల్ జనరల్ మేనేజర్ పి.రాఘవేంద్రబాబును విచారించగా పట్టుబడిన నగదుకు సరైన ఆధారాలు చూపకపోవడం, సరిగ్గా సమాధానం చెప్పకపోవడంతో డబ్బు మొత్తాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదును పోలీసులు ఆదాయపన్ను శాఖ (ఐటీ) అధికారులకు అప్పగించారు. తనిఖీల్లో ముగ్గురు ఏసీపీలు, ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచి, స్పెషల్ యాక్షన్ టీం, ఇతర విభాగాలకు చెందిన 30 మంది పాల్గొన్నట్లు ఏసీపీ నరేందర్ వివరించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ భారీగా నగదు పట్టుబడటం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

టీఎస్ కాదిక... టీజీ మొదలిక



ఇన్నాళ్లు టీఎస్‌గా ఉన్న వాహనాల నంబర్ ప్లేట్లను టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో తెచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్‌కు టీజీ నంబర్ ప్లేట్లను అమర్చారు.

సాగర్ 'పవర్'కి మరమ్మతులు

- టీఎస్/ఏపీ జెన్‌కోలకు కృష్ణాబోర్డు గ్రీన్‌సిగ్నల్
- ప్రతి బుధవారం గేట్ల నిర్వహణ పనులకు అనుమతి

సాక్షి, హైదరాబాద్: సీఆర్‌పీఎఫ్ బలగాల పర్యవేక్షణలో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రాలకు సాధారణ, అత్యవసర మరమ్మతులు, నిర్వహణ పనులు నిర్వహించేందుకు కృష్ణా నదీయాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) అనుమతినిచ్చింది. ఇందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ కృష్ణాబోర్డు సభ్యులు (పవర్) ఈ నెల 13న తెలంగాణ, ఏపీ రాష్ట్రాల విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)లకు లేఖ రాసింది. జూన్ 15 వరకు ఈ ప్రాథమిక అనుమతులు మూడు నెలల పాటు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. తెలంగాణ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంతోపాటు ఏపీ పరిధిలోని కుడికాల్వ జలవిద్యుదుత్పత్తి కేంద్రాల పెన్‌స్టాక్ ఇన్‌టేక్ గేట్ల (పీఐజీ) మరమ్మతులకు సీఆర్‌పీఎఫ్ బలగాలు అనుమతించడం లేదని రెండు రాష్ట్రాల జెన్‌కోలు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

ప్రతి బుధవారం గేట్ల వద్ద అనుమతి

పెన్‌స్టాక్ ఇన్‌టేక్ గేట్లు, అనుబంధ యంత్రాలకు వారంలో ఒక రోజు, అనగా ప్రతి బుధవారం నిర్వహణ పనులకు అనుమతిస్తారు. ఒకవేళ బుధవారం సెలవు వస్తే తదుపరి రోజున ఈ పనులకు అనుమతిస్తారు. ఇందుకు గరిష్టంగా నలుగురు ఇంజనీర్లు, ఆరుగురు సిబ్బంది/వర్కర్లను రెండు వాహనాల్లో అనుమతిస్తారు. పెన్‌స్టాక్ ఇన్‌టేక్ గేట్లకు అత్యవసర పనులు చేయాల్సి వస్తే సంబంధిత రాష్ట్ర జెన్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/డివిజనల్ ఇంజనీర్, ఆపై స్థాయి అధికారి ఆ ఒక్కదానికి అనుమతి జారీ చేయొచ్చు. కృష్ణాబోర్డుకు సమాచారం ఇచ్చి గరిష్టంగా 10 మంది ఇంజనీర్లు, సిబ్బందిని అనుమతించాలి.

నెలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

నాగార్జునసాగర్ కుడికాల్వ విద్యుత్ కేంద్రం పీఐజీ-1 గేట్లకు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ఇద్దరు కాంట్రాక్టర్లకు ఏప్రిల్ 15 వరకు నెల రోజుల పాటు అనుమతి. గరిష్టంగా 10 మంది వర్కర్లు, ఒక వాహనాన్ని అనుమతిస్తారు. ఈ పనుల పర్యవేక్షణ కోసం ఏపీ జెన్‌కో నుంచి ఆరుగురు ఇంజనీర్లు, ఆరు మంది సిబ్బందిని మూడు వాహనాల్లో అనుమతిస్తారు.

విద్యార్థినిని చితకబాదిన పీఈటీ

హైస్కూల్ ఎదుట బైఠాయించిన తల్లిదండ్రులు



బాలిక వీపుపై గాయాలు

ఖిలా వరంగల్: ఓ ప్రైవేట్ హైస్కూల్‌లో నాలుగో తరగతి విద్యార్థినిని పీఈటీ విచక్షణారహితంగా కొట్టాడు. శుక్రవారం జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. బాలిక తల్లిదండ్రుల కథనం ప్రకారం.. వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తుమ్మ వినయ్‌కుమార్, అర్చన దంపతుల కుమార్తె కీర్తన స్థానిక వాణి విద్యానికేతన్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. రోజులాగే శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లింది. మధ్యాహ్న సమయంలో కీర్తనను పీఈటీ నరేశ్ కర్రతో వీపుపై తీవ్రంగా కొట్టాడు. ఎవరితోనైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. సొమ్మసిల్లి పడిపోయిన విద్యార్థినిని తోటి విద్యార్థినులు ఇంటికి తీసుకెళ్లారు. కీర్తన శరీరమంతా కమిలిపోవడం గమనించిన బాలిక తల్లిదండ్రులు ప్రశ్నించగా విషయం తెలిపింది. దీంతో వారు స్కూల్‌కు చేరుకుని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించగా 'దిక్కున్న చోట చెప్పుకోండి' అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. దీంతో బాలిక తల్లిదండ్రులు మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో పీఈటీ నరేశ్, కరస్పాండెంట్ సుధాకర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం స్కూల్ ఎదుట బాలిక తల్లిదండ్రులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు.

ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పూర్తి

ఆంధ్రప్రదేశ్‌కు 11.536 ఎకరాలు.. తెలంగాణకు 8.245 ఎకరాలు

- ఏపీకి గోదావరి బ్లాక్, తెలంగాణకు శబరీ బ్లాక్ కేటాయింపు
- కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు



సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ విభజన పూర్తయింది. ఏపీకి 11.536 ఎకరాలు, తెలంగాణకు 8.245 ఎకరాలను కేటాయిస్తూ శనివారం కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన జరగలేదు. ఇటీవల రెండు రాష్ట్రాల ప్రభుత్వ అధికారుల సమన్వయంతో విభజన పూర్తి చేశారు. ఢిల్లీలోని అశోకారోడ్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవన్ మొత్తం 19.781 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ప్రస్తుతం దీని విలువ రూ.9,913.505 కోట్లుగా ఉన్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. పంపకాల్లో భాగంగా ఏపీకి 58.32 శాతం వాటా దక్కగా, తెలంగాణకు 41.68 శాతం ఆస్తులు దక్కాయి.

ఏపీకి ఇలా..: ఏపీకి కేటాయించిన 11.536 ఎకరాల్లో.. 4.315 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గోదావరి బ్లాక్, 0.512 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఇంటర్నల్ రోడ్డు, 0.954 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శబరీ బ్లాక్‌లోని కొంత భాగం కేటాయించారు. వీటితో పాటు 3.359 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నర్సింగ్ హాస్టల్, 2.396 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పటౌడీ హౌస్ ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఏపీకి 58.32 శాతంతో 11.536 ఎకరాల ఆస్తుల కేటాయింపు జరిగింది.

తెలంగాణకు ఇలా..: తెలంగాణకు కేటాయించిన 8.245 ఎకరాల్లో.. 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న శబరీ బ్లాక్ ఉంది. దీంతో పాటు 5.245 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పటౌడీ హౌస్‌ను కేటాయించారు.

త్వరలో ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం: కోమటిరెడ్డి



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా త్వరలోనే ఢిల్లీలో తెలంగాణ భవన్‌ను నిర్మిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల నడుమ ఆస్తుల పంపకానికి సంబంధించి ఆప్షన్-జీకి ఇరు రాష్ట్రాలు అంగీకరించటంతోనే ఏపీ భవన్ విభజన జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర హోంశాఖపై ఒత్తిడి తేవటం, తాను, తమ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరపటంతో ఇది సాధ్యమైందని శనివారం ఓ ప్రకటనలో వివరించారు. పదేళ్ల కాలంలో జరగనిది, తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంతకాలం ఏపీ భవన్‌ను విభజించి తెలంగాణకు ప్రత్యేక కేటాయింపులు చేయనందున..తెలంగాణ భవన్ నిర్మాణం సాధ్యం కాలేదని పేర్కొన్నారు.

కొన ఊపిరితో ఉన్నాడు.. చచ్చాకే తలుపులు తీస్తా...

- హీటర్‌తో కొట్టి.. చున్నీతో ఉరివేసి కన్న తండ్రిని దారుణంగా కడతేర్చిన కుమారుడు
- మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో ఘటన



మృతుడు ప్రేమానందం (ఫైల్)

పాపన్నపేట (మెదక్): వేధింపులతో విరక్తి చెంది కన్న తండ్రినే కిరాతకంగా చంపాడు ఓ కుమారుడు. ఈ ఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన సంగం ప్రేమానందం (42), సుగుణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు సందీప్ సిద్దిపేటలో డిగ్రీ చదువుతుండగా, కూతురు 9వ తరగతి, చిన్న కుమారుడు ప్రవీణ్ 7వ తరగతి చదువుతున్నారు. ప్రేమానందం మద్యానికి అలవాటు పడి, భార్యను అనుమానిస్తూ తరచూ కొడుతుండేవాడు. 10 రోజుల కిందట అల్లాదుర్గం పోలీస్ స్టేషన్‌లో పోలీసులు సైతం ప్రేమానందంకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అయినా వారి కుటుంబంలో సఖ్యత కుదరలేదు. బుధవారం మళ్లీ గొడవ జరగడంతో తల్లి సుగుణమ్మ, పెద్ద కుమారుడు సందీప్ కలిసి రోకలి బండతో ప్రేమానందం మోకాళ్లు విరగ్గొట్టి నడవడానికి రాకుండా చేసి తల్లిగారింటికి వెళ్లిపోయారు. అయితే శనివారం మళ్లీ సందీప్ ఇంటికొచ్చేసరికి ప్రేమానందం తన తండ్రి ప్రసాద్, పక్కింటి వారితో మాట్లాడుతున్నాడు. వెంటనే సందీప్ తాత ప్రసాద్‌ను, పక్కింటి వారిని ఇంట్లో నుంచి బయటకు పంపి తలుపులు గడియపెట్టాడు. లేవలేని స్థితిలో ఉన్న తండ్రి ప్రేమానందంను కరెంట్ హీటర్‌తో విచక్షణా రహితంగా కొట్టడం మొదలుపెట్టాడు. చుట్టు పక్కలవారు తలుపులు తీయమని బతిమిలాడినా 'కొన ఊపిరితో ఉన్నాడు.. ప్రాణం పోయాకే తలుపులు తీస్తానంటూ' ఆగ్రహంతో ఊగిపోయాడు. కొద్దిసేపటి తర్వాత చున్నీతో ఉరివేసి తండ్రిని హత్య చేశాడు. సమాచారం అందుకున్న ఎస్సై నరేశ్, క్లూస్ టీం తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి, సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు సందీప్ ఇటీవల పోలీస్ ఉద్యోగానికి ప్రయత్నించగా,కొద్ది తేడాతో అవకాశం పోయినట్లు తెలిసింది.

సబ్సిడీ ఇచ్చాకే 'జీరో బిల్లు'

గృహజ్యోతి పథకానికి షరతులతో ఈఆర్సీ అనుమతి



- రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే డిస్కంలకు నిధులివ్వాలి
- లేనిపక్షంలో జీరో బిల్లుల జారీ ఉండరాదు
- ప్రభుత్వం సకాలంలో సబ్సిడీ చెల్లించాలి
- సబ్సిడీ చెల్లింపులపై నివేదికలివ్వాలి
- సత్వరంగా టారిఫ్ ప్రతిపాదనలు కూడా ఇవ్వాలని సూచన

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే విద్యుత్ సబ్సిడీ నిధులను విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లకు విడుదల చేయాలని.. అలా చేస్తేనే వినియోగదారులకు 'జీరో' బిల్లులు జారీ చేయాలని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) స్పష్టం చేసింది. విద్యుత్ చట్టం-2003లోని నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు సబ్సిడీ అందించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. ఈ మేరకు 'గృహజ్యోతి' పథకానికి షరతులతో ఆమోదం తెలిపింది.

ముందుగా ఇవ్వాలి.. లేదా రిఫండ్ చేయాలి..

అర్హులైన పేదలకు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేసే 'గృహజ్యోతి' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. లబ్ధిదారులకు జీరో బిల్లుల జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈఆర్సీ అనుమతి కోరింది. ఈ అంశాన్ని పరిశీలించిన ఈఆర్సీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యుత్ చట్టం ప్రకారం.. ఫ్రంట్ లోడెడ్ లేదా బ్యాక్ లోడెడ్ విధానంలో వినియోగదారులకు సబ్సిడీ చెల్లింపు జరగాలని తెలిపింది. ఫ్రంట్ లోడెడ్ విధానంలో.. డిస్కంలు బిల్లింగ్ చేపట్టడానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. అదే బ్యాక్ లోడెడ్ విధానంలో వినియోగదారులు ముందుగా బిల్లులు చెల్లిస్తే.. తర్వాత వారికి రాష్ట్ర ప్రభుత్వం రిఫండ్ చేస్తుందని వివరించింది.

సకాలంలో రాబట్టుకోవాలి..

గృహజ్యోతి పథకానికి సంబంధించి ఇంధన శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను కూడా ఈఆర్సీ ఆమోదించింది. ఒక నెలకు సంబంధించి అందాల్సిన సబ్సిడీ వివరాలను తదుపరి నెల 20వ తేదీలోగా డిస్కంలు అందజేస్తే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని మార్గదర్శకాల్లో ఇంధన శాఖ పేర్కొన్నట్టు తెలిపింది. అయితే సకాలంలో సబ్సిడీ రాబట్టుకోవడానికి చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని డిస్కంలను ఆదేశించింది. 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక టారిఫ్ సవరణ ప్రతిపాదనలను కూడా సత్వరమే సమర్పించాలని కోరింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.